f /manamnews
www.manamnews.com

# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

హైదరాబాద్ | ఆదివారం • 11-06-2023 • సంపుటి:7 • సంచిక: 131 • పేజీలు:12 • వెల:రూ.5

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA

జ్యేష్ఠ మాసం, ఆదివారం, తిథి : అష్టమి మ.12.06 వరకు, నక్షత్రం: పూర్వాభాద్ర , మ : 02.32 వరకు, వర్జ్యం: రా.11.51-01.24 వరకు, దుర్ముహూర్తం: సా.05.01-05.54 వరకు, రాహుకాలం: సా.05.08-06.46 వరకు


## ఉగ్రరూపం దాలుస్తున్న బిపర్ జోయ్ తుపాను



పలు రాష్ట్రాలకు అలర్ట్

మరో 24 గంటల్లో తీవ్ర తుపానుగా మారబోతోన్న బిపర్ జోయ్

గంటకు 145 కి.మీ వేగంతో వీస్తున్న గాలులు

బిపర్ జోయ్ అంటే విపత్తు అని అర్థం

వివరాలు.. 2లో



## జులై 1 నుంచి అమర్‌నాథ్ యాత్ర

2

# స్వపరిపాలనలో సుపరిపాలన



9 ఏళ్లలో అనేక పాలనా సంస్కరణలు

అధికార వికేంద్రీకరణతో ప్రజలకు మెరుగైన పాలన

10 జిల్లాలను కొత్తగా 33 జిల్లాలుగా ఏర్పాటు

అనేక మండలాలు, మున్సిపాలిటీలు

జీహెచ్ఎంసీ వార్డు ఆఫీసర్ల శిక్షణ కార్యక్రమంలో మంత్రి కేటీఆర్

హైదరాబాద్, జూన్ 10 (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్రం 9 వసంతాలు పూర్తి చేసుకోవడమే గాకుండా పాలనా పరంగా ఎన్నో విజయాలు సాధించిందని, ప్రజలకు సుపరిపాలన అందించేందుకు అనేక విప్లవాత్మక చర్యలకు కేసీఆర్ శ్రీకారం చుట్టారని, దశాబ్ది ఉత్సవాల్లో ఇవాళ సుపరిపాలన దినోత్సవం అని రాష్ట్ర ఐటీ, మున్సిపాలిటీ శాఖ మంత్రి కేటీఆర్ తెలిపారు. తెచ్చుకున్న రాష్ట్రంలో సుపరిపాలన అందిస్తున్నాం. గతంలో 10 జిల్లాలు ఉండేవి. స్వరాష్ట్రంలో 33 జిల్లాలు చేసుకున్నాం. కొత్త మున్సిపాలిటీలు, మండలాలు, గ్రామపంచాయతీలు ఏర్పాటు చేసుకున్నాం. అధికార వికేంద్రీకరణతో పరిపాలన ప్రజలకు చేరువ చేశామని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రభుత్వాలు పని చేయాలి. అప్పుడే ఏ ప్రభుత్వమైనా ప్రజల మన్ననలు పొందుతోంది అని మంత్రి కేటీఆర్ తెలిపారు. హైదరాబాద్ హైటెక్స్‌లో జీహెచ్ఎంసీ వార్డు ఆఫీసర్ల శిక్షణ కార్యక్రమంలో మంత్రి కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. రాష్ట్ర జనాభా సుమారు 4 కోట్లు అయితే .. కోటి 25 లక్షల మంది హైదరాబాద్‌లో ఉన్నారని

..మిగతా 2లో



## తెలంగాణ పోలీసింగ్ వ్యవస్థ దేశానికే రోల్ మోడల్

ఫ్రెండ్లీ పోలీసింగ్, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగంతో ప్రజలకు మెరుగైన సేవలు

షీ టీమ్, భరోసా సెంటర్ల ఏర్పాట్ల ద్వారా మహిళలకు భద్రత

రఘునాథపాలెం పోలీస్ స్టేషన్ భవనం ప్రారంభోత్సవంలో హోంమంత్రి మహమూద్ ఆలీ, రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

ఖమ్మం, జూన్ 10 (మనం బ్యూరో) : తెలంగాణ పోలీసింగ్ వ్యవస్థ దేశానికే రోల్ మోడల్ అని రాష్ట్ర హోం శాఖ మంత్రి మహ్మద్ మహమూద్ అలీ అన్నారు. ఖమ్మం పోలీసు కమిషనరేట్ పరిధిలోని రూరల్ డివిజన్ రఘునాథపాలెం మండలంలో 50 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన పోలీస్ స్టేషన్ భవనాన్ని, మరో 50 లక్షలతో నిర్మించిన

..మిగతా 2లో



## ప్రధాని మౌనం మణిపూర్‌కు ద్రోహం

తీవ్ర సంక్షోభం తలెత్తినప్పుడు మణిపూర్ ప్రజలకు ప్రధాని ఎంతో కొంత భరోసా కల్పించాలి

కాంగ్రెస్ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే

2



## పెట్రోల్, డీజిల్ రేట్ల తగ్గింపు..

ప్రధాని గ్రీన్ ఎనర్జీని ప్రోత్సహిస్తున్నారు

కేంద్రమంత్రి హర్దీప్ సింగ్ పూరి

2



## రాహుల్ బాబా ఇది తెలుసుకో..

దేశాన్ని విదేశాల్లో విమర్శించడం సరైన పని కాదు

ప్రజలు దీన్ని గమనిస్తున్నారు

రాహుల్‌పై అమిత్ షా ఫైర్..

2



## అక్కడ ఏ రైలు ఆగదు

యాక్సిడెంట్ తర్వాత..

బహనాగా బజార్ రైల్వేస్టేషన్‌ను సీజ్ చేశారు..

2

## కష్టపడితే అధికారం మనదే



పీపుల్స్ మార్చ్ పాదయాత్ర 1000 కిలోమీటర్ల మైలురాయి దాటిన భట్టి

ఏఐసీసీ ఇంఛార్జ్ మానిక్ రావు థాక్రే

హైదరాబాద్, జూన్ 10 (మనం న్యూస్) : పీపుల్స్ మార్చ్ పేరిట సీఎల్పీ నేత భట్టి విక్రమార్క పాదయాత్ర చేస్తున్న విషయం తెలిసిందే. అయితే.. శనివారం భట్టి విక్రమార్క పాదయాత్ర 1000 కిలోమీటర్ల మైలురాయిని దాటింది. ఈ నేపథ్యంలో గాంధీ భవన్‌లో ఏఐసీసీ ఇంఛార్జ్

..మిగతా 2లో



## తెలంగాణలో శాంతి భద్రతలు భేష్

కొల్లూరులో అధునాతన పోలీస్ స్టేషన్ ప్రారంభించిన మంత్రి హరీష్ రావు

2



## నేడు గ్రూప్-1 ప్రిలిమినరీ..

షూ వేసుకుంటే నో ఎంట్రీ!

నిబంధనలు కఠినతరం

2



## ప్రజా సంక్షేమాలలో ప్రపంచానికే భారత్ ఆదర్శం

భారతదేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తున్న నరేంద్రమోదీ

దేశ ప్రజలు నరేంద్ర మోడీ నాయకత్వాన్ని కోరుకుంటున్నారు

వ్యాక్సిన్ దేశ ప్రజలతోపాటు ఇతర దేశాలకు అందజేసిన ఘనత మోడీదే

కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి మహేంద్ర నాథ్ పాండే

2

## ముగిసిన చేపమందు పంపిణీ



2లక్షల మందికి పంపిణీ చేసినట్లు వెల్లడి

2

## మంచిమాట

నిరంతరం వెలుగునిచ్చే సూర్యుని చూసి చీకటి భయపడుతుంది. అలాగే నిరంతరం కష్టపడేవాడిని చూసి ఓటమి భయపడుతుంది.

శుభోదయం
















# ప్రజా సంక్షేమాలలో ప్రపంచానికే భారత్ ఆదర్శం

నల్లగొండ, జూన్ 10 (మనం ప్రతినిధి): భారతదేశాన్ని నరేంద్ర మోడీ నాయకత్వంలో ప్రజలకు సేవ చేయడంతో పాటు అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తున్నారని కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి మహేంద్ర నాథ్ పాండే అన్నారు. మహా జన్ సంపర్క్ నల్లగొండ పార్లమెంట్ ప్రవాస్ యోజనలో భాగంగా శనివారం ఆయన నల్గొండలో పర్యటించారు. పట్టణంలోని మనోరమ హోటల్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం తొమ్మిదేళ్ల కాలంలో ప్రజా సంక్షేమ ధ్యేయంగా పని చేస్తుందని అన్నారు. మోడీ పిలుపులో భాగంగా దేశంలో 45 కోట్ల మంది తెలంగాణలో కోటి మంది జన్ దన్ ఖాతాలు తెరిచారన్నారు. అవినీతి రహితంగా పాలన అందిస్తూ సంక్షేమ పథకాలు అమలు చేస్తూ తొమ్మిదేళ్లలో ప్రజా సంక్షేమానికి పాటుపడుతున్నారన్నారు. కోవిడ్ సమయంలో వ్యాక్సిన్ దేశ ప్రజలందరికీ ఉచితంగా అందించడంతో పాటు ఇతర దేశాలకు సైతం నామినల్ చార్జీలతో వాక్సిన్ అందజేసిన ఘనత భారతదేశానిదే అన్నారు.తొమ్మిదేళ్ల కాలంలో 3.5 కోట్ల మందికి ఇళ్ళను నిర్మించడంతోపాటు మహిళల గౌరవాన్ని కాపాడే విధంగా 11.72 కోట్ల కుటుంబాలకు టాయిలెట్లను నిర్మించడం జరిగిందన్నారు. జల్ జీవన్ మిషన్ ద్వారా దేశంలో 1200 కోట్ల ఇళ్లకు నల్లాల ద్వారా తాగునీటి అందిస్తున్నామన్నారు. కోవిడ్ విపత్కర పరిస్థితుల్లో 80 కోట్ల మంది కుటుంబాలకు ఉచితంగా రేషన్ అందజేయడం జరిగిందని ఆయుష్మాన్ భారత్ ద్వారా ఐదు లక్షల వరకు ఉచితంగా మెడికల్ సేవలు అందించడం జరిగిందన్నారు. ప్రపంచంలోనే ఎక్కడ లేని విధంగా అతిపెద్ద హెల్త్ కేర్ ప్రోగ్రామును ప్రధాని మోడీ నాయకత్వంలో అందజేయడం జరిగిందన్నారు. ఈ తొమ్మిదేళ్ల కాలంలో 9.6 కోట్ల కుటుంబాలకు ఉచితంగా గ్యాస్ కనెక్షన్లు మంజూరు చేయడం చేయడంతో పాటు రూపాయికి సానిటరీ ఫ్యాడ్స్ అందుబాటులోకి తెచ్చామన్నారు. జన్ ఔషధీ ద్వారా 9300 కు పైగా కేంద్రాల ద్వారా జనరిక్ మందులను తక్కువ ధరలకే ప్రజలకు అందజేయడం జరుగుతుందన్నారు. రైతులకు వ్యవసాయం భారంగా మారకుండా కేంద్ర ప్రభుత్వం ప్రతి ఏడాది విత్తనాలు ఎరువుల కోసం ప్రతి రైతుకు ప్రధాని సమాన్ నిధి ద్వారా 6000 నేరుగా అకౌంట్లో జమ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఆర్థిక పరిస్థితులతో సంబంధం లేకుండా హయ్యర్ ఎడ్యుకేషన్లో 10 శాతం ఈడబ్ల్యూఎస్ కోట రిజర్వేషన్ కల్పించడం జరుగుతుందన్నారు. 2014 తర్వాత ఈ తొమ్మిదేళ్ల కాలంలో దేశంలో నూతనంగా 74 ఎయిర్‌పోర్టు, 287 నేషనల్ హైవేలు నిర్మించడం జరిగిందన్నారు. హైవేల ద్వారా నూతనంగా 53,868 కిలోమీటర్లు రోడ్లను ఏర్పాటు చేశామని తెలంగాణలో నకిరేకల్ – మాచర్ల, కోదాడ– జడ్చర్ల రెండు జాతీయ రహదారులు ఈ హయాంలోనే రావడం జరిగిందన్నారు. మోడీ పాలనలో 111 వాటర్ వేస్, 20 వందే భారత్ ట్రైన్లు, 15 నగరాల్లో మెట్రో ట్రైన్లు అందుబాటులోకి తేవడం జరిగిందన్నారు. గతంలో ఏడు కళాశాలలున్న ఎయిమ్స్‌లను ఈ తొమ్మిదేళ్ల కాలంలో అదనంగా మరో 15 కేటాయించామని, 700 కొత్త మెడికల్ కళాశాలలో అందులో 69,663 సీట్లను అందుబాటులోకి తెచ్చామన్నారు. ఏడూ కొత్త ఐఐటీలు మరో 7 కొత్త ఐఐఎంలు 390 నూతన యూనివర్సిటీలను విద్యార్థుల కోసం అందుబాటులోకి తెచ్చామని పేర్కొన్నారు. ప్రపంచంలోనే మొట్టమొదటి లిక్విడ్ నానో యూరియా ప్లాంట్ ను కూడా దేశంలో నెలకొల్పడం జరిగిందన్నారు.

గుజరాత్‌లోని నర్మదా వద్ద ప్రపంచంలోనే అతి ఎత్తైన వల్లభాయ్ పటేల్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి వారి త్యాగాలను స్మరించుకోవడం జరుగుతుందన్నారు. ఆత్మ నిర్భర్ ద్వారా ప్రజలు వ్యాపారస్తులు కు అనుకూలంగా మార్చడం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో కేంద్ర ప్రభుత్వం ఈ తొమ్మిదేళ్ల కాలంలో చేసిన అభివృద్ధి సంక్షేమాన్ని ప్రజలందరికీ వివరించి ముందుకు సాగాలని సూచించారు. సమావేశంలో బిజెపి రాష్ట్ర నాయకులు ధర్మారావు, బంగారు శృతి, జిల్లా ఇన్చార్జి ప్రదీప్ రావు, జిల్లా అధ్యక్షుడు కంకణాల శ్రీధర్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి మాధగోని శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర జిల్లా నాయకులు వీరెల్లి చంద్రశేఖర్, గోలి మధుసూదన్ రెడ్డి, బండారు ప్రసాద్, నూకల నరసింహారెడ్డి, భాగ్యరెడ్డి, నర్సింగారెడ్డి, నిమ్మల రాజశేఖర్ రెడ్డి, పోతెపాక సాంబయ్య, కంకణాల నాగిరెడ్డి, నూకల వెంకట్ నారాయణ రెడ్డి, మొరిసెట్టి నాగేశ్వరరావు, బొజ్జ నాగరాజు, దాసరి సాయి, కంకణాల నివేదిత శ్రీధర్ రెడ్డి, డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి, పోతపాక లింగస్వామి, పాలకురి రవి గౌడ్ తదితరులు ఉన్నారు.

## నేడు గ్రూప్-1 ప్రిలిమినరీ..

హైదరాబాద్, జూన్ 10 (మనం న్యూస్) : గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షకు టీఎస్పీఎస్సీ పకడ్బందీ ఏర్పాట్లు చేసింది. 33 జిల్లా కేంద్రాల్లోని 994 సెంటర్లలో ఆదివారం ఈ పరీక్ష జరగనున్నది. గతంలో ఈ ప్రశ్నాపత్రాలు లీక్ అవడంతో ఈసారి పటిష్ట ప్రణాళికతో పరీక్ష నిర్వహించాలని టీఎస్పీఎస్సీ భావిస్తున్నది. దీని కోసం ఇప్పటికే పలు దఫాలుగా సమీక్షలు నిర్వహించింది. కలెక్టర్లు, ఎస్పీలు, కమిషనర్లతో సమావేశాలు జరిపింది. ఈసారి ఈ పరీక్షలకు అథారిటీ ఆఫీసర్లుగా కలెక్టర్లను, చీఫ్ కో–ఆర్డినేటర్లుగా సబ్ కలెక్టర్లను నియమించింది. పరీక్షా కేంద్రాల్లో చీఫ్ సూపరింటెండెంట్లుగా వ్యవహరించే 1,995 మందికి ప్రత్యేక శిక్షణ ఇప్పించింది. వారితో టీఎస్పీఎస్సీ చైర్మన్ బీ.జనార్దన్‌రెడ్డి, సెక్రటరీ అనితా రామచంద్రన్, పరీక్షల విభాగం ప్రత్యేకాధికారి బీఎల్ సంతోష్ శుక్రవారం జూమ్ మీటింగ్ నిర్వహించారు. పరీక్షా కేంద్రాల్లో చేపట్టాల్సిన ఏర్పాట్లు, పరీక్షల నిర్వహణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రత్యేకంగా చర్చించారు. మొత్తం 503 గ్రూప్–1 పోస్టుల భర్తీకి నిరుడు ఏప్రిల్ 26న నోటిఫికేషన్ జారీచేసిన టీఎస్పీఎస్సీ.. అక్టోబర్ 16న పరీక్ష నిర్వహించింది. ఆ పరీక్షకు దరఖాస్తు చేసుకున్న మొత్తం 3,80,032 మందిని ఆదివారం మళ్లీ పరీక్ష రాసేందుకు అనుమతించనున్నారు. కాగా, శుక్రవారం అర్ధరాత్రి వరకు 2,85,000 మంది హాల్టికెట్లను డౌన్లోడ్ చేసుకొన్నారు. ఈసారి ప్రతి పరీక్ష కేంద్రంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయ డంతోపాటు బయోమెట్రిక్ విధానాన్ని అమలు చేయనున్నారు. జంబ్లింగ్ విధానంలో ప్రశ్నలు రూపొందించారు. పరీక్షకు 15 రోజుల ముందే నమూనా పత్రాన్ని వెబ్సైట్లో ఉంచారు. అభ్యర్థులు బూట్లు వేసుకుని పరీక్షకు రాకూడదని, చెప్పులు మాత్రమే ధరించాలని కమిషన్ స్పష్టం చేసింది. హాల్టికెట్లో ఫొటో సరిగా లేకపోతే అభ్యర్థులు చివరి నిమిషంలో ఇబ్బంది పడే ప్రమాదం ఉన్నదని, దీన్ని దృష్టిలో పెట్టుకుని ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా 3 పాస్పోర్టు సైజ్ ఫొటోలను గెజిటెడ్ అధికారితో సంతకం చేయించి తీసుకురావాలని తెలిపింది.

## ఉగ్రరూపం దాలుస్తున్న బిపర్ జోయ్ తుపాను

న్యూఢిల్లీ, జూన్ 10 : బిపర్ జోయ్ తీవ్ర తుపానుగా మారబోతోందా..? కేంద్ర వాతావరణ శాఖ ఏమని హెచ్చరిస్తోంది..? దీని ప్రభావం ఏ రాష్ట్రాలపై ఎక్కువ ప్రభావం ఉంటుంది..? అసలు బిపర్ జోయ్ అంటే ఏంటి..? అరేబియా సముద్రంలో ఏర్పడిన బిపర్ జోయ్ తుపాను మరికొన్ని గంటల్లో తీవ్ర తుపానుగా మారబోతోందంటూ ఐఎండి హెచ్చరికలు జారీ చేసింది. తుపాను ఉత్తర, ఈశాన్య దిక్కుగా తుపాను కదులుతోందని తెలిపింది. తుపాను కేంద్రీకృతమైన ప్రాంతంలో గంటకు 145 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తున్నాయని వెల్లడించింది. ఈ క్రమంలో కర్ణాటక, గోవా, మహారాష్ట్ర, లక్షద్వీప్, గుజరాత్, కేరళ రాష్ట్రాలకు ఐఎండీ అలెర్ట్ ప్రకటించింది. తీవ్ర తుపాను కారణంతో ఈ కోస్టల్ ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది. మరోవైపు తుపాను నేపథ్యంలో గుజరాత్‌లోని ప్రఖ్యాత టూరిస్ట్ డెస్టినేషన్ అయిన వల్సాద్‌లోని తిథాల్ బీచ్‌ను ఈ నెల 14 వరకు మూసి వేస్తున్నట్టు అధికారులు ప్రకటించారు. చేపల వేట కోసం సముద్రంలోకి వెళ్ల వద్దని.. సముద్రంలోకి వెళ్లిన వారు వెంటనే ఒడ్డుకు చేరుకోవాలని తెలిపారు. మరోవైపు, వార్నింగ్ సిగ్నల్ ఇవ్వాలని పశ్చిమ తీరంలోని అన్ని పోర్టులకు ఆదేశాలు జారీ అయ్యాయి.

**బిపర్ జోయ్ అని బంగ్లాదేశ్ సూచించిన పేరు**

అదలా ఉంటే.. ప్రతి తుపానుకు ఒక పేరు పెట్టడం అనేది ఆనవాయితీగా వస్తోంది.. ఈ క్రమంలోనే.. ఇప్పుడు అరేబియా సముద్రంలో ఏర్పడిన తుపానుకు బిపర్ జోయ్ అనే పేరు పెట్టారు. ఇది బంగ్లాదేశ్ సూచించిన పేరు. బిపర్ జాయ్ అంటే విపత్తు అని దీని అర్థం. మరి ఈ విపత్తు నుంచి బయటపడేందుకు రాష్ట్ర ప్రభుత్వాలు అప్రమత్తమయ్యాయి.

## ప్రధాని మౌనం మణిపూర్‌కు ద్రోహం

న్యూఢిల్లీ, జూన్ 10 : మణిపూర్ రగిలిపోతూ ఉంటే ప్రధాని నరేంద్ర మోడీ మౌనం దారుణం అని కాంగ్రెస్ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే విమర్శించారు. ప్రధాని మోడీ మణిపురిలను నమ్మించి ద్రోహం చేశారని, పైగా ఉలుకుపలుకులేని తనంతో పుండుపై కారం ఉప్పు చల్లుతున్నారని తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. తీవ్ర సంక్షోభం తలెత్తినప్పుడు మణిపూర్ ప్రజలకు ప్రధాని ఎంతో కొంత భరోసా కల్పించాల్సి ఉంది. అయితే ఇదేమీ చేయకుండా ఆయన ద్రోహానికి ఒడిగట్టారని తెలిపారు. కులాలు వర్గాల మధ్య మణిపూర్‌లో రగులుకున్న చిచ్చు ప్రాణనష్టానికి, ఆస్తుల ధ్వంసానికి దారితీసింది. చివరకు ఇది ఉగ్రవాదుల ఆగడాలకు కూడా ఆస్కారం కల్పించింది. ప్రధాని మోడీ ఉపశమన చర్యలు తీసుకోలేదు సరికదా, కనీసం శాంతికోసం పిలుపు కూడా ఇవ్వలేదని విమర్శించారు. దీనిని ఏమనుకోవాలని ప్రశ్నించారు. అక్కడ హింసాకాండ చెలరేగి నెలరోజులు దాటింది. ఈ మధ్యనే హోం మంత్రిని అక్కడికి పంపించి ప్రధాని మోడీ చేతులు దులిపేసుకున్నారు. కానీ అమిత్ షా అక్కడ బసచేసి వచ్చిన కొద్ది రోజులకు తిరిగి హింసాకాండ చెలరేగిందని, పరిస్థితి ఎటు నుంచి ఎటు పోతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రధాని మోడీ తరచూ ఈస్ట్ పాలసీ అంటుంటారు. ఈశాన్యానికి ఈ విధానం మంచిదంటారు. అయితే ఇప్పటి పరిస్థితుల్లో ఈ మౌనం ఎందుకు? అని ప్రశ్నించారు. రాష్ట్రంలో ప్రస్తుత దారుణ పరిస్థితికి బిజెపి విధానాలే కారణం అని, ఈ కీలక ఈశాన్య రాష్ట్రంలో నెలకొన్న దుస్థితికి కారణం కేవలం బిజెపి విభజిత రాజకీయాలే అని మండిపడ్డారు. ఇప్పటివరకూ ఘర్షణలలో కనీసం వంద మంది అయినా మృతి చెందారు. ఇప్పటికైనా ఈ సరిహద్దు రాష్ట్రంలో పరిస్థితి సద్దుమణిగేలా చేయాల్సి ఉంది. లేకపోతే ఇది చేయిదాటి పోతుందని కాంగ్రెస్ నేత హెచ్చరించారు.

## రాహుల్ బాబా ఇది తెలుసుకో..

గుజరాత్, జూన్ 10 : స్వదేశాన్ని విదేశాల్లో విమర్శించడం ఏ పార్టీ నాయకుడికైనా తగనిపని అని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నారు. భారత్ను కించపరచడానికే రాహుల్ గాంధీ విదేశీ పర్యటనలు చేస్తున్నారని ఆరోపించారు. రాహుల్ తన పూర్వీకుల నుంచి నేర్చుకోవలసింది చాలా ఉందని సూచించారు. అమెరికా పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ నేతృత్వంలోని ప్రభుత్వంపై రాహుల్ గాంధీ విమర్శలు గుప్పించిన నేపథ్యంలో అమిత్ షా ఈ వ్యాఖ్యలు చేశారు. 'దేశంపై భక్తి ఉన్న ఏ వ్యక్తి అయినా దేశ రాజకీయాలను దేశంలోపలే మాట్లాడుతారు. విదేశాలకు వెళ్లి దేశ రాజకీయాల గురించి ఏ పార్టీ నాయకుడు మాట్లాడరు. దేశాన్ని విదేశాల్లో విమర్శించడం సరైన పని కాదు. ప్రజలు దీన్ని గమనిస్తున్నారు' అని ప్రధాని మోదీ పాలన 9 ఏళ్లు గడిచిన సందర్భంగా గుజరాత్లోని పటాన్ జిల్లాలో నిర్వహించిన సమావేశంలో ఆయన ఈ మేరకు మాట్లాడారు. దేశ వ్యతిరేక చర్యల గురించి కాంగ్రెస్ పార్టీ మాట్లాడకుండా ఉండలేదు. ఎండాకాలం వేడి నుంచి తప్పించుకోవడానికి రాహుల్ విదేశాలకు వెళ్లారని ఎద్దేవా చేశారు.

## పెట్రోల్, డిజిల్ రేట్ల తగ్గింపు..

న్యూఢిల్లీ, జూన్ 10 : ఇటీవల కాలంలో కేంద్రం పెట్రోల్, డిజిల్ రేట్లను తగ్గిస్తుందనే వార్తలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరి కీలక వ్యాఖ్యలు చేశారు. అంతర్జాతీయంగా ముడిచమురు ధర స్థిరంగా ఉండి, వచ్చే త్రైమాసికంలో కంపెనీలకు మంచి లాభాలు వస్తే పెట్రోల్, డిజిల్ రేట్లను తగ్గించే అంశాన్ని ఆయిల్ కంపెనీలు పరిశీలించే పరిస్థితి ఉంటుందని ఆయన అన్నారు. ఏప్రిల్ 2022 నుంచి పెట్రోల్, డిజిల్ ధరల్లో పెరుగుదల లేదని ఆయన అన్నారు. వినియోగదారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం చేస్తుందని ఆయన అన్నారు. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 ఏళ్లు అయిన సందర్భంలో బీజేపీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాఫెల్, ఇతర అంశాలపై రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై ఆయన విరుచుకుపడ్డారు. ఆయన విదేశాల్లో పర్యటించినప్పుడు మైనారిటీల స్థితిగతులు గుర్తుకు వస్తాయని ఎద్దేవా చేశారు. 1983 నెల్లి ముస్లింల ఊచకోత మరియు 1984 సిక్కుల హత్యలు కాంగ్రెస్ హయాంలోనే జరిగాయని పేర్కొన్నారు. మోడీ వెనక అద్దంలో చూస్తూ భారత్ దేశం అనే కారును నడుపుతున్నారని రాహుల్ గాంధీ విమర్శించిన నేపథ్యంలో.. హర్దీప్ సింగ్ పూరి మాట్లాడుతూ.. ఆయన తన కంటి చూపును పరీక్షించుకోవాలని, ఆయన తప్పుడు అద్దాలు ధరించి ఉండవచ్చని అన్నారు. యూపీఏ ప్రభుత్వ హాయంలో 10 ఆర్థిక వ్యవస్థగా ఉన్న భారత్, ఇప్పుడు 5వ స్థానానికి చేరిందని పూరి అన్నారు. చమురు ధరల తగ్గింపు ఉందా..? అనే ప్రశ్నకు ఇప్పుడు తాను ప్రకటన చేసే స్థితిలో లేనని అన్నారు. రానున్న కాలంలో ఏం చేయాలో చూద్దాం అని అన్నారు. గత త్రైమాసికంలో ప్రభుత్వ రంగ చమురు మార్కెటింగ్ కంపెనీలు మంచిగా ఫెర్ఫామ్ చేశాయని, వారు తమ నష్టాలలో కొంత భాగాన్ని పూడ్చుకున్నారని మంత్రి అన్నారు. ప్రతీ ఒక్కరు ఉచితాలను ఇష్టపడొచ్చని, కానీ ఇది దీర్ఘకాలంలో ప్రమాదంగా మారుతాయని హెచ్చరించారు. ప్రతిపక్షాలు ఉచితాలతో రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. పలు బీజేపీయేతర రాష్ట్రాలు వ్యాట్ తగ్గించకుండా, పెట్రోల్ ధరలు తగ్గించాలని మాట్లాడుతున్నారు. పొరుగుదేశాలైన పాకిస్తాన్, శ్రీలంక వంటి దేశాల పేర్లను ప్రస్తావంచుండా అక్కడ ఎదుర్కొంటున్న విద్యుత్ సంక్షోభాన్ని ప్రస్తావించారు. గ్రీన్ ఎనర్జీని ప్రోత్సహిస్తున్నారని ప్రధాని నరేంద్ర మోడీని ప్రశంసించారు. దేశంలో ఆయిల్ రిఫైనింగ్ సామర్థ్యాన్ని 252 మిలియన్ మెట్రిక్ టన్నుల నుంచి 400–450 మిలియన్ మెట్రిక్ టన్నులకు పెంచడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన అన్నారు. భారత వృద్ధి 5–5.5 శాతం ఉంటుందని అంచనా వేసిన మాజీ ఆర్బీఐ గవర్నర్ రఘురామ్ రాజన్ పై విమర్శలు గుప్పించారు. రాజన్ కోరుకునేది ఇదేనా..? అని ప్రశ్నించారు. భారత్ 7 శాతం వృద్ధిని నమోదు చేస్తుందని అంచనా వేశారు.

## తెలంగాణ పోలీసింగ్ వ్యవస్థ దేశానికే రోల్ మోడల్

(మొదటిపేజీ తరువాయి)

తహశీల్దార్ కార్యాలయాన్ని రాష్ట్ర రవాణా శాఖ మంత్రివర్యులు పువ్వాడ అజయ్ కుమార్‌తో కలసి రాష్ట్ర హోంశాఖ మంత్రి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో హోం మంత్రి మహ్మద్ మహమూద్ అలీ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ శాంతిభద్రతలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారన్నారు. గత తొమ్మిది ఏళ్లలో తెలంగాణ ప్రభుత్వం స్నేహపూర్వక పోలీసింగ్ తో సహా పోలీసు శాఖలో అనేక సంస్కరణలను ప్రవేశపెట్టిందని కొనియాడారు. తెలంగాణ పోలీసులు అద్భుతమైన పనితీరుతో దేశంలో నెంబర్ వన్ పోలీసింగ్‌గా పేరు తెచ్చుకున్నారన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని పూర్తి స్థాయిలో వినియోగించడం ద్వారా అనేక కేసులను ఛేధించగలుగుతున్నారని చెప్పారు. మహిళల భద్రత అత్యంత ప్రాముఖ్యత ఇచ్చామని, వారి సమస్యలను పరిష్కరించడానికి, వారికి భద్రత కల్పించడానికి షీ టీమ్స్, భరోసా, ఉమెన్ సేఫ్టీ వింగ్ ఏర్పాటు చేశామని అన్నారు. ప్రజలతో మెరుగైన సంబంధాలు ఏర్పరచుకుని వారి సమస్యలను పరిష్కరించడంలో విజయం సాధించారన్నారు. మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మాట్లాడుతూ రఘునాథపాలెం మండలం ఏర్పడిన తరువాత స్థానిక ప్రజలకు అందుబాటులో వుండేవిధంగా ఒకచోట మండల పరిషత్ కార్యాలయం, తాసిల్దార్ కార్యాలయం, పోలీస్ స్టేషన్ నిర్మించడం గర్వించదగ్గ ఆంశమని అన్నారు. గతంలో జిల్లా కేంద్రానికి దగ్గరలో వున్నప్పటికి రోడ్లు, మంచినీటి సౌకర్యం లేక అభివృద్ధికి ఆమడదూరంలో ఉన్న రఘునాథపాలెం మండలాన్ని గడచిన తొమ్మిది ఏళ్లలో రూపురేఖల మార్చి పరిపూర్ణమైన అభివృద్ధి సాధించామని అన్నారు. ఈ సందర్భంగా 20 ఏళ్ళుగా ఎదురుచూస్తున్న పోలీస్ అమరవీరుల కుటుంబాలకు మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ,జిల్లా కలెక్టర్ గౌతమ్ చొరవతో 21 మందికి ఇళ్ల పట్టాలు ఇవ్వడం సంతోషకరమైనదని పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్ అన్నారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ఎంఎల్‌సి తాతా మధు, జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్, పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్, ఎంఎల్ఏ హరిప్రియ, జెడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజ్, సుడా చైర్మన్ విజయ్ కుమార్, నగర మేయర్ పునుకొల్లు నీరజ, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, అడిషనల్ డీసీపీ లాఆర్డర్ సుభాష్ చంద్ర బోస్, ట్రైనీ ఏఎస్‌పి అవినాష్ కుమార్, జెడ్పీటిసి మాలోతూ ప్రియాంక, ఎంపిపి భుక్యా గౌరీ, సర్పంచ్ గుడిపూడి శారధ, ఏసీపీ భాస్వారెడ్డి, సిఐ రాజీరెడ్డి, ఎస్ఐ రవి పాల్గొన్నారు.

**షాదీఖానా నిర్మాణానికి హోంమంత్రి శంకుస్థాపన**

ఖమ్మం నగరంలోని సీక్వెల్ రోడ్‌లో రూ.4 కోట్లతో నిర్మించనున్న నూతన షాదిఖానా నిర్మాణ పనులకు హోం మంత్రి మైమూద్ అలీ, రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ శనివారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తాతా మధు, కలెక్టర్ విపి గౌతమ్, మేయర్ పునుకొల్లు నీరజ, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహరా, సుడా చైర్మన్ విజయ్ కుమార్, పలువురు కార్పొరేటర్లు పాల్గొన్నారు.

## తెలంగాణలో శాంతి భద్రతలు భేష్

సంగారెడ్డి, జూన్ 10 (మనం న్యూస్): పటాన్‌చెరు నియోజకవర్గం, మాదాపూర్ జోన్ మియాపూర్ డివిజన్ లోని కొల్లూరులో అత్యాధునిక వసతులతో నూతనంగా నిర్మించిన పోలీస్ స్టేషన్ భవనాన్ని వైద్యారోగ్య, ఆర్థికశాఖల మంత్రి తన్నీరు హరీశ్ రావు, పటాన్చెరు శాసనసభ్యులుగూడెం మహిపాల్ రెడ్డి, సైబరాబాద్ పోలీస్ కమీషనర్ శ్రీ స్టీఫెన్ రవీంద్రలు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి హరీశ్ రావు మాట్లాడుతూ.. దేశంలోనే అత్యుత్తమ పోలీసింగ్ సేవలను అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణెళి అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు నాయకత్వంలో రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం అనేక విప్లవాత్మక చర్యలు చేపట్టినట్లు తెలిపారు. శాంతి భద్రతలే ప్రధాన లక్ష్యంగా సీఎం కేసీఆర్ తెలంగాణ పోలీసులకు 2014 తరువాత అత్యాధునిక సౌకర్యాలు కల్పించినట్లు చెప్పారు. పోలీసు యంత్రాంగంపై సీఎం కేసీఆర్ ప్రత్యేక దృష్టి సారించి ఆధునీకరించారన్నారు. ఆధునిక పోలీసు భవనాలు, వాహనాలు, కొత్త టెక్నాలజీ పరికరాలు సమకూర్చడంతో రాష్ట్రంలో నేరాలు పూర్తిగా తగ్గాయని, శాంతిభద్రతలు నెలకొన్నాయని అన్నారు. ఏ రాష్ట్రంలోనైతే శాంతిభద్రతలు బాగుంటాయో.. అక్కడ అత్యధికంగా పెట్టుబడులు వస్తాయని తద్వారా యువతకు మెరుగైన ఉద్యోగ,ఉపాధి కల్పన జరుగుతుంద న్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ వ్యవస్థతో ప్రజలకు అందుబాటులో పోలిసింగ్ ఉందన్నారు. నేరాల నియంత్రణకు పోలీసింగ్ సేవలకు ఆధునికతను జోడించి ప్రపంచంలోనే అత్యుత్తమంగా తీర్చిదిద్దుతున్నామని వెల్లడించారు. ఇప్పటివరకూ కొల్లూరు ప్రాంతం ఆర్ సిపురం పోలీస్ స్టేషన్ లిమిట్స్ లో ఉందని.. కొల్లూరులో ప్రారంభానికి సిద్ధంగా ఉన్న 25వేల డబల్ బెడ్ రూమ్ ఇళ్లల్లోకి సుమారు రెండు లక్షల పైగా జనాభా వచ్చే అవకాశం ఉందన్నారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా శాంతి భద్రతల పరిరక్షణ కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముందు చూపుతో కొల్లూరు నూతన పోలీస్ స్టేషన్ ను ఏర్పాటు చేసిందన్నారు. కొల్లూర్ పోలీస్ స్టేషన్‌కి స్టేషన్ హౌజ్ ఆఫీసర్ గా టి సంజీవ్ కుమార్ నియమితుల య్యారు. ఈ కార్యక్రమంలో మాదాపూర్ డిసిపి శ్రీమతి శిల్పవల్లి, మాదాపూర్ అడిషనల్ డీసీపీ నంద్యాల నరసింహారెడ్డి, సంగారెడ్డి ఆర్డీవో రవీందర్ రెడ్డి, పటాన్చెరు ఎమ్మార్వో జయరాజ్, మియాపూర్ ఏసిపి నరసింహారావు, కొల్లూరు ఇన్ స్పెక్టర్ టి సంజీవ్ కుమార్, మియాపూర్ ఇన్ స్పెక్టర్ తిరుపతిరావు, చందానగర్ ఇన్ స్పెక్టర్ క్యాస్ట్రో రెడ్డి, ఆర్ సి పురం ఇన్ స్పెక్టర్ ప్రతాప్, చందానగర్ డిఐ పాలవెల్లి, ఆర్ సి పురం డిఐ ప్రతాప్, తెల్లాపూర్ మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్, తెల్లాపూర్ మున్సిపాలిటీ చైర్ పర్సన్ మల్లేపల్లి లలిత సోమిరెడ్డి, తెల్లాపూర్ మున్సిపాలిటీ వైస్ చైర్ పర్సన్ బి రాములు గౌడ్,తెల్లాపూర్ మున్సిపల్ కౌన్సిలర్లు చిట్టి ఉమేష్వర్, వి రామ్ సింగ్, కె మయూరి రాజు గౌడ్, కోఆప్షన్ మెంబర్ జి జయలక్ష్మి నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## కష్టపడితే అధికారం మనదే

(మొదటిపేజీ తరువాయి)

మానిక్ రావు థాక్రే కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా మానిక్ రావు థాక్రే మాట్లాడుతూ.. నాయకులు క్షేత్ర స్థాయిలో గట్టిగా పని చేయాలన్నారు. రాబోయేది మన ప్రభుత్వమే.. మనం కష్టపడితే అధికారం మనదేనని ఆయన వ్యాఖ్యానించారు. తెలంగాణలో ఎన్నికల వాతావరణం వచ్చేసిందని ఆయన అన్నారు. కేసీఆర్ రోజు ప్రజలకు అబద్ధాలు చెబుతూ ప్రచారం చేస్తున్నారని ఆయన విమర్శించారు. తనకు పేపర్, చానల్స్ ఉన్నాయి.. తను రాష్ట్రాన్ని అభివృద్ధి చేసినట్టు, సంక్షేమ పథకాలు అమలు చేసినట్టు ప్రచారం చేసుకుంటున్నారని ఆయన ఆరోపించారు. రోజు ఒక వర్గానికి ఏవో ఇస్తున్నట్టు ప్రచారం చేస్తున్నారని, ఇవన్నీ పచ్చి అబద్దాలు.. వాటిని మీరు అవగాహన చేసుకొని వాస్తవాలను జనంలోకి తీస్కొని పోవాలన్నారు. ప్రజలకు అర్థం అయ్యే విదంగా, గట్టిగా వాస్తవాలను ప్రచారం చేయాలని, జనంలోనే ఉండాలి.. వాళ్లకు కేసీఆర్ చెప్తున్న అబద్దాలు వివరించాలన్నారు. మనం అధికారంలోకి వస్తే ఏమి చేస్తామో కూడా వివరించాలని ఆయన అన్నారు.

## స్వపరిపాలనలో సుపరిపాలన

(మొదటిపేజీ తరువాయి)

కేటీఆర్ పేర్కొన్నారు. హైదరాబాద్ అభివృద్ధికి ప్రణాళిక ప్రకారం పని చేయాలని సీఎం సూచించారు. ప్రజల సమస్యలు స్థానికంగానే అధికారులు పరిష్కరించాలన్నదే సీఎం కేసీఆర్ సంకల్పం. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ముఖ్యమంత్రి వద్దకు రావడమంటే ఆ వ్యవస్థలో లోపమున్నట్లు లెక్క కేటీఆర్ తెలిపారు. కరోనా టైంలోనూ హైదరాబాద్‌లో అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా సాగాయని కేటీఆర్ గుర్తు చేశారు. జీహెచ్ఎంసీ ఇంజినీరింగ్ సిబ్బంది చేసిన పని చరిత్రలో నిలిచిపోతది. మున్సిపల్ డిపార్ట్‌మెంట్‌లో పని చేయడం థ్యాంక్‌లెస్ జాబ్. స్వచ్ఛ హైదరాబాద్‌కు ప్రజల సహకారం అవసరం. పురపాలన అనే మాటలోనే ప్రజల భాగస్వామ్యం ఇమిడి ఉంది. ప్రపంచంలో అద్భుతమైన టోక్యో నగరంలా హైదరాబాద్ మారాలి. తెలంగాణ వచ్చినప్పటికీ, ఇప్పటికీ హైదరాబాద్ ఎంతో మారిందని కేటీఆర్ వివరించారు. హైదరాబాద్‌లో ప్రతి రోజు 8 వేల మెట్రిక్ టన్నుల చెత్తను లిఫ్ట్ చేస్తున్నాం అని మంత్రి తెలిపారు. పొడి చెత్త ద్వారా కరెంట్‌ను ఉత్పత్తి చేస్తున్నాం. తడి చెత్త ద్వారా రూ.200 కోట్లు సంపాదిస్తున్నాం. హైదరాబాద్‌లో మురుగునీటిని శుద్ధి చేస్తున్నాం. నగరంలో అద్భుతమైన అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని కేటీఆర్ పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో బ్రహ్మాండమైన రైతు వేదికలు నిర్మించామని కేటీఆర్ చెప్పారు. పల్లె, పట్టణ ప్రగతితో గ్రామాలు, నగరాల రూపురేఖలు మారిపోయాయి. దేశంలో 3 శాతం కంటే తక్కువ జనాభా ఉన్న తెలంగాణ జాతీయ అవార్డుల్లో 30 శాతం సాధించింది. సీఎం కేసీఆర్ ఇచ్చిన ధైర్యంతో మిషన్ భగీరథను అధికారులు విజయవంతంగా పూర్తి చేశారని కేటీఆర్ స్పష్టం చేశారు.

## జులై 1 నుంచి అమర్‌నాథ్ యాత్ర

న్యూఢిల్లీ : అమర్నాథ్ యాత్ర జులై 1న ప్రారంభమై ఆగస్టు 31 వరకు కొనసాగనుంది. దక్షిణ కశ్మీర్‌లోని హిమాలయ పర్వతాల్లో 3880మీటర్ల ఎత్తున నెలకొన్న మంచులింగాన్ని దర్శించుకోడానికి భారీ ఎత్తున భక్తులు వస్తారని అంచనా వేస్తున్నారు. గత ఏడాది 3.45 లక్షల మంది భక్తులు రాగా, ఈసారి 5 లక్షల మంది వస్తారని అంచనా. గత ఏడాది ఆకస్మికంగా వచ్చిన వరదలకు 16 మంది భక్తులు ప్రాణాలు కోల్పోయారు. ఆ దుర్ఘటనను దృష్టిలో పెట్టుకుని ఈసారి మరిన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నారు. అమర్నాథ్కు వెళ్లే బల్టాల్, పహల్గామ్ దారుల్లో భారీగా మంచు పేరుకుని ఉండటంతో జూన్ 15 నాటికి మంచును తొలగించే పనిని బార్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ చేపట్టింది. మరోవైపు యాత్రను ఉగ్రవాదులు లక్ష్యంగా చేసుకునే ముప్పు ఉందని ఇంటెలిజెన్స్ హెచ్చరికల నేపథ్యంలో మరింత కట్టుదిట్టమైన భద్రత కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

## అక్కడ ఏ రైలు ఆగదు

బాలాసోర్, జూన్ 10 : ఒడిశాలోని బాలాసోర్ జిల్లాలో జరిగిన రైలు ప్రమాదం అనంతరం రైల్వే అధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు. బహనాగా బజార్ స్టేషన్‌ను సీల్ చేసినందున, అక్కడ ఏ రైలు ఆగదని వెల్లడించారు. లాగిన్ బుక్, రిలే ప్యానెల్, ఇతర పరికరాలను స్వాధీనం చేసుకున్న సీబీఐ.. స్టేషన్ను సీల్ చేసినట్లు సౌత్ ఈస్టర్న్ రైల్వే చీఫ్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ ఆదిత్య కుమార్ చౌదరి తెలిపారు. 'సిగ్నలింగ్ వ్యవస్థకు సిబ్బందికి ప్రవేశాన్ని నిషేధిస్తూ రిలే ఇంటర్లాకింగ్ ప్యానెల్ సీలు చేశారు. తదుపరి నోటీసు వచ్చేవరకు బహనాగ బజార్లో ఎటువంటి ప్రయాణీకులు లేదా గూడ్స్ రైలు ఆగదని చౌదరి అన్నారు. బహనాగ బజార్ రైల్వే స్టేషన్ గుండా ప్రతిరోజూ దాదాపు 170 రైళ్లు ప్రయాణిస్తున్నప్పటికీ, భద్రక్–బాలాసోర్ మేమూ, హౌరా భద్రక్ బఘజతిన్ ఫాస్ట్ ప్యాసింజర్, ఖరగ్‌పూర్ ఖుర్దా రోడ్ ఫాస్ట్ పాసింజర్ వంటి ప్యాసింజర్ రైళ్లు మాత్రమే స్టేషన్లో ఒక నిమిషం పాటు ఆగుతాయి. ఇక జూన 2న జరిగిన ఈ రైలు ప్రమాదంలో 288మంది చనిపోగా, దాదాపు 1,208 మంది గాయపడ్డారు. వీరిలో 709 మంది ప్రయాణికులకు రైల్వే శాఖ ఇప్పటికే ఎక్స్‌గ్రేషియా అందించిందని అధికారులు తెలిపారు.

## ముగిసిన చేపమందు పంపిణీ

హైదరాబాద్, జూన్ 10 (మనం న్యూస్): నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో చేప మందు పంపిణీ ముగిసింది. శుక్రవారం ఉదయం నుంచి ఇప్పటి వరకు 2 లక్షల మందికి బత్తిన సోదరులు చేప మందు పంపిణీ చేశారు. శనివారంఉదయానికి చేప మందు పంపిణీ ముగియగా.. కేవలం క్యూ లైన్‌లో ఉన్నవారికి మాత్రమే నిర్వాహకులు చేప మందును పంపిణీ చేపట్టారు. ప్రతీసారి ఎక్కువ సంఖ్యలో ప్రజలు చేప మందు కోసం వస్తుంటారు. అయితే ఈసారి ఆశించిన స్థాయిలో ఆస్తమా బాధితులు రాలేదని తెలుస్తోంది. శుక్రవారం ఉదయం మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ చేప ప్రసాద పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. చేప మందు కోసం దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన ఉబ్బస వ్యాధిగ్రస్తులు ఒక రోజు ముందే నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానానికి చేరుకున్నారు. గురువారం సాయంత్రం 6 గంటల నుంచి 10 అర్ధరాత్రి వరకు ఎగ్జిబిషన్ గ్రౌండ్, నాంపల్లి పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ రద్దీని దృష్టిలో పెట్టుకుని పోలీస్ అధికారులు ఆంక్షలు విధించారు. అలాగే చేప మందు వచ్చే ప్రయాణీకుల కోసం 9, 10వ తేదీలలో ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశారు. సికింద్రాబాద్ స్టేషన్, కాచిగూడ రైల్వే స్టేషన్, జేబీఎస్, ఎంజీబీఎస్, ఈసీఐఎల్ ఎక్స్ రోడ్, శంషాబాద్ ఎయిర్ పోర్టు వంటి ప్రాంతాల నుంచి దాదాపు 50 బస్సులను ఆర్టీసీ అధికారులు ఏర్పాటు చేశారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతల నుంచి 80 బస్సులు ఏర్పాటు చేశారు.



## దివ్యాంగుల సంక్షేమానికి పాటుపడుతున్న ఏకైక వ్యక్తి సీఎం

సిద్దిపేట రూరల్, జూన్ 10, మనం న్యూస్: సీఎం కేసీఆర్ ప్రజల సంక్షేమం కోసం పాటుపడుతున్నారని దివ్యాంగుల సంక్షేమ సంఘం నాయకులు దండు శంకర్ అన్నారు. సీఎం కేసీఆర్ దివ్యాంగుల పెన్షన్‌ను రూ.1000 పెంచి వచ్చే నెల నుండి రూ. 4016లు గా ప్రకటించడం పట్ల శనివారం సీఎం కేసీఆర్, మంత్రి హరీష్‌రావు చిత్రపటాలకు మంత్రి క్యాంప్ కార్యాలయంలో పాలాభి షేకం నిర్వహించారు. ఈ సందర్భంగా దివ్యాంగుల సంఘం నాయకులు మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటైన తర్వాత ప్రజలు సుఖశాంతులతో ఉన్నారని, అన్ని వర్గాల ప్రజలకు సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో న్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో యాదగిరి, భూపతి, బాలమణి తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యకర జీవనానికి సేంద్రియ కూరగాయలు ముఖ్యం

- టిడిఎఫ్ యుఎస్‌ఏ ప్రెసిడెంట్ డా. దినేష్‌రెడ్డి



సిద్దిపేట రూరల్, జూన్ 10, మనం న్యూస్ః ఆరోగ్యకరమైన జీవితానికి సేంద్రియ ఎరువులతో పండించిన కూరగాయలు ఎంతో మేలని టిడిఎఫ్ యుఎస్‌ఏ ప్రెసిడెంట్ డా. దినేష్ అనిరెడ్డి అన్నారు. శనివారం నారాయణరావుపేట మండలం ఇబ్రహీంపూర్ గ్రామంలో సేంద్రియ ఉత్పత్తులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిడిఎఫ్ (తెలంగాణ డెవలప్‌మెంట్ ఫోరమ్ ) ఆద్వర్యంలో 25 గ్రామాలు దత్తత తీసుకున్నామని, అందులో ఇబ్రహీంపూర్ గ్రామం ఉందన్నారు. సేంద్రియంగా ఇంటి వద్ద కూరగాయలను పండించుకుంటే వాటిని ఆహారంగా తీసుకుంటే ఎలాంటి రోగాలు లేకుండా ఆరోగ్యకరమైన జీవితాన్ని పొందవచ్చ న్నారు. టిడిఎఫ్ ఇండియా ఛైర్మన్ నరేందర్‌రెడ్డి, సెక్రటరీ మట్ట రాజేశ్వర్‌రెడ్డి, ఉత్తమ రైతు అవార్డు గ్రహీత మల్లికార్జునరెడ్డి, గ్రామ సర్పంచ్ దేవయ్య, వ్యవసాయ అధికారి రమణి, ఏఈఓ నాగార్జున, రైతుబంధు కో ఆర్డినేటర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ కృషి

- ఎంపిపి అధ్యక్షులు ఒగ్గు బాలకృష్ణ

సిద్దిపేట రూరల్, జూన్ 10, మనం న్యూస్ః ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ పని చేస్తూ రాష్ట్రానికి సుపరిపాలన అందిస్తున్నారని నారాయణరావుపేట మండల ఎంపిపి అధ్యక్షులు ఒగ్గు బాలకృష్ణ అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండల పరిషత్ కార్యాలయంలో సుపరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత పరిపాలనా సౌలభ్యం కోసం మండలాల విభజనలో నారాయణరావు పేట మండలం నూతనంగా ఏర్పడిందని, మండలం ఏర్పడిన తర్వాత ప్రజలకు సంక్షేమ పథకాలు అందడంతోపాటు అభివృద్ధి సాధ్యమైందన్నారు. మంత్రి హరీష్‌రావు ఆధ్వర్యంలో అధికారుల సమన్వయంతో మండలంలో అభివృద్ధి ముందుకు సాగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఉపాధ్యక్షులు కోనయ్యగారి సంతోష్, ఎంపిటిసి సభ్యులు హరీష్, ఎంపిడిఓ తదితరులు పాల్గొన్నారు.

## మజ్జిగ పంపిణీ



తిరుమలగిరి, జూన్ 10(మనం న్యూస్)ః బడుగు బలహీన వర్గాల నాయకుడు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ జన్మదిన వేడుకలను బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే చౌరస్తాలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా బర్త్‌డే కేక్‌కట్ చేసి స్వీట్లు పంచారు. అనంతరం మజ్జిగ పంపిణి చేశారు. ఈసందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు తన్నీరు రాంప్రభు మాట్లాడుతూ విద్యార్థులకు రావాల్సిన కాస్మోటిక్ చార్జీలు, ఫీజు రియంబెర్స్‌మెంట్ యువకులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాల గురించి కుల, చేతివృత్తులకు ఆర్థికంగా చేయూతనివ్వలంటూ రాష్ట్ర వ్యాప్తంగా క్షేత్రస్థాయిలో బీసీల చైతన్య యాత్రలు,సభలు సమావే శాలు ఏర్పాటు చేస్తూ ప్రజలలో చైతన్యాన్ని నింపుతూ అధికారమే లక్ష్యంగా తన జీవితాన్ని త్యాగం చేస్తూ బడుగు బలహీన వర్గాల కోసం అనునిత్యం ప్రజల కోసం పరితపిస్తున్న నాయకుడు జాజుల శ్రీనన్న అన్నారు. ఈకార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నాయ కులు అనంతుల శ్రీనివాస్‌గౌడ్, ఎల్సోజు చంటిచారి, కొత్తగట్టు మల్లయ్య, పత్తేపురం యాదగిరి, అంబాటి మహేష్, కాసాని శ్యామ్, ఉపేందర్, బ్రహ్మం, లింగయ్య, యాదగిరి, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సేవకే అధికారులు

- ప్రత్యేక రాష్ట్రంలో ఎన్నో విప్లవాత్మక మార్పులు
- సీఎం కేసీఆర్ సారథ్యంలో సుపరిపాలన
- మంత్రి హరీష్‌రావు దిశానిర్దేశంతో జిల్లా అభివృద్ధి
- సిద్దిపేట జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్







సిద్దిపేట, జూన్ 10, (మనం న్యూస్) ప్రతినిధి: ప్రజల సంక్షేమ మే లక్ష్యంగా అధికారులు పని చేసినపుడే సుపరిపాలన సాధ్యమ వుతుందని జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ అన్నారు. శనివారం తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సుపరిపాలన దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కలెక్టర్ హాజరై మాట్లాడుతూ సుపరిపాలన అందరూ కలిసినపుడే సాధ్యమ వుతుందన్నారు. 2014లో ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ సారథ్యంలో ఎన్నో విప్లవాత్మకమైన మార్పులు, పథకాలు తీసుకురావడం ద్వారా సుపరిపాలన సాధ్యమైందన్నారు. పరిపాలనా వికేంద్రీకరణ జరిగి ప్రజలందరికీ సంక్షేమ ఫలాలు అందుతున్నాయ న్నారు. సుపరిపాలనలో మనమందరం భాగస్వాములవడం మన అదృష్టమన్నారు. మంత్రి హరీష్‌రావు ప్రతి క్షణం జిల్లా అభివృద్ధికి ఆలోచిస్తూ దిశా నిర్దేశం చేస్తూ మార్గదర్శకంగా నిలుస్తున్నారన్నారు. ఆయన బాటలో పయనిస్తూ జిల్లా అభివృద్ధిలో మరింత చురుగ్గా వ్యవహరించాలన్నారు. ప్రజలతో మమేకమై ప్రజల సమస్యలను పరిష్కరించాలన్నారు. సిపి శ్వేత మాట్లాడుతూ పోలీస్ వ్యవస్థ తీరు మారిన తర్వాతే రాష్ట్రంలో ప్రజలు స్వేచ్ఛగా బతుకుతున్నారన్నారు. పోలీస్ శాఖ లా అండ్ ఆర్డర్‌తోపాటు ప్రజా సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపట్టిందన్నారు. ఫ్రెండ్లీ పోలీస్ వ్యవస్థను తీసుకువచ్చి ప్రజలకు మరింత చేరువవడంతో నేరాల సంఖ్య తగ్గిందన్నారు. షీ టీమ్‌తో మహిళలకు స్వేచ్ఛ పెరిగిందన్నారు. జిల్లా అదనపు కలెక్టర్ ముజమిల్ ఖాన్, శ్రీనివాస్‌రెడ్డి, డిఎఫ్ఓ శ్రీనివాస్ మిగతా శాఖల అధికారులు సుపరిపాలన వ్యవస్థ గురించి వివరించారు.

# క్రీడల్లో గెలుపు ఓటములు సహజం

- ప్రజాహిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నీ
- ఫౌండేషన్ వ్యవస్థాపకులు మామిడి మోహన్‌రెడ్డి



మిరుదొడ్డి, జూన్ 10, మనం న్యూస్: క్రీడల్లో ఓటమి గెలుపులు సహజమని ప్రజాహిత ఫౌండేషన్ వ్యవస్థాపకులు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మామిడి మోహన్‌రెడ్డి అన్నారు. శనివారం మిరుదొడ్డి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో దుబ్బాక నియోజకవర్గ స్థాయి వాలీబాల టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఆ సందర్భంగా మాట్లాడుతూ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొందన్నారు. క్రీడాకారులు పోటీల్లో క్రీడాస్ఫూర్తిని చాటుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు,





లబ్ధిపొందుతున్న వారి జాబితాను ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారుల్లో ఉన్న నైపుణ్యాలను వెలికితీసేందుకు క్రీడా పోటీలు నిర్వహించి వారిని ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలలో క్రీడా ప్రాంగాణాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రజాహిత ఫౌండేషన్ ఆద్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. నియోజకవర్గం నుండి సుమారు 42 టీమ్‌లు పోటీల్లో పాల్గొనడం హర్షించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తోట అంజిరెడ్డి, తెరాస నాయకులు తోట కమలాకర్‌రెడ్డి, నంట బాపురెడ్డి, మల్లయ్య, గొట్టం రాధాకృష్ణ, స్వామి, యాదగిరి, చార్వాక కుమార్, ధర్మారం బాబు, చంద్రం, మంజీర యూత్ క్లబ్ అధ్యక్షులు తోట వెంకట్‌రెడ్డితోపాటు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్-1 పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు

- ఏర్పాట్లు పరిశీలించిన అడిషనల్ డిసిపి అడ్మిన్ మహేందర్



సిద్దిపేట, జూన్ 10, మనం న్యూస్ ప్రతినిధి: గ్రూప్ – 1 పరీక్ష కేంద్రా వద్ద బందోబస్తును అడిషనల్ డిసిపి అడ్మిన్ మహేందర్ శనివారం పరిశీలించారు. నేడు జరిగే గ్రూప్ – 1 పరీక్షకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు సిపి ఆదేశాల మేరకు ప్రతి సెంటర్ వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని, ప్రజలు ఎక్కడా గుమిగూడవద్దని, ప్రజలు ఎక్కడా అసాంఘిక కార్యకలాపాలు జరపవద్దని తెలిపారు.

## సీపీఎం సీనియర్ నాయకులు కామ్రేడ్ శివయ్య మృతికి నివాళి



జాజిరెడ్డిగూడెం, జూన్ 10(మనం న్యూస్)ః జాజిరెడ్డిగూడెం మం డల సీపీఎం సీనియర్ నాయకులు కామ్రేడ్ శిగ శివయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. వారి పార్థివ దేహానికి సీపీఎం సూర్యాపేట జిల్లాకార్య దర్శి మల్లు నాగార్జునరెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో సీపీఎం సీనియర్ నాయకులు బొమ్మిడి లక్ష్మినారా యణ, సీపీఎం పార్టీ మండల కార్యదర్శి వజ్జ శ్రీనివాస్, వజ్జె వినయ్, శిగ వెంకన్న, అబ్బులు, సైదయ్య, వీరయ్య, శేఖర్, విజయ్, శ్రీను, రవి, శ్రీకాంత్, రవికుమార్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ సప్లిమెంటర్ పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు

సిద్దిపేట, జూన్ 10, మనం న్యూస్ ప్రతినిధిః ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉన్నట్లు సిపి శ్వేత ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 12వ తేదీ నుండి 20వ తేదీ వరకు జరిగే ఇంటర్మీడియట్ అడ్వాన్స్ పరీక్షల్లో భాగంగా జిల్లాలోని 28 కంద్రాలలో 144 సెక్షన్ ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు ఉంటుందని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద జిరాక్స్ సెంటర్‌లు మూసి వేయాలని, ప్రజలు గుమిగూడవద్దని, పరీక్షలకు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

## కేసీఆర్ సారథ్యంలో గొల్లకుర్మలకు ప్రత్యేక గుర్తింపు

- పెంపకందారుల సహకార యూనియన్ అధ్యక్షులు పోచబోయిన శ్రీహరి యాదవ్



సిద్దిపేట, జూన్ 10, మనం న్యూస్ ప్రతినిధిః ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ సారథ్యంలో గొల్ల కుర్మలకు ప్రత్యేక స్థానాన్ని కేటాయించి వారి అభివృద్ధికి పాటుపడ్డారని ఉమ్మడి మెదక్ జిల్లా గొర్రెల పెంపకందారుల సహకార యూనియన్ అధ్యక్షులు పోచబోయిన శ్రీహరి యాదవ్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడు తూ ప్రత్యేక రాష్ట్రంలో గొల్లకుర్మల అభివృద్ధికి పాటుపడుతూ వారు ఆర్థికంగా ఎదగడానికి ప్రత్యేక గొర్రెల అభివృద్ధి పథకాన్ని ప్రవేశపెట్టి ఎలాంటి పైరవీలు లేని అత్యంత పారదర్శకంగా పథకాన్ని అమలు చేస్తున్నారన్నారు. ఈ పథకం ద్వారా 7.60 లక్షల మంది లబ్ధిదారు లుండగా 3.90 లక్షల మందికి పథకాన్ని అందించి రెండో విడతను ప్రారంభించి వేగంగా పథకాన్ని అమలు చేయడం జరుగుతుందన్నారు. రాజకీయంగా స్థానిక సంస్థల్లో, నామినేటెడ్ పోస్టులో అవకాశాన్ని కల్పిస్తూ అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తున్నారన్నారు. గొల్లకుర్మల పోరాట పటిమను, త్యాగాన్ని గుర్తించి సీఎం కేసీఆర్ దొడ్డి కొమురయ్య జయంతి, వర్ధంతులను అధికారికంగా నిర్వహించడం గొల్లకుర్మల త్యాగానికి నిదర్శనమన్నారు. జిల్లాలో 412 ప్రాథమిక గొర్రెల కాపర్ల సహకార సంఘాలు ఉన్నాయన్నారు. గొర్రెల కోసం దళారుల చేతుల్లోకి వెళ్లి మోసపోవద్దని, అధికారులను సంప్రదించి గొర్రెలు పొందాలని సూచించారు.

## పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఈనెల 12న 5కె, 10 కె రన్

- పోలీస్ కమీషనర్ శ్వేత



సిద్దిపేట రూరల్, జూన్ 10, మనం న్యూస్: తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఈనెల 12న పోలీస్ శాఖ ఆధ్వర్యంలో 10కె, 5కె పోటీలు నిర్వహిస్తున్నట్లు సిపి శ్వేత ఒక ప్రకటనలో తెలిపారు. సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుండి ఈ పరుగుపందెం నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి హరీష్‌రావు హాజరవుతున్నట్లు తెలిపారు. ప్రతి విభాగంలో మొదటి మూడు స్థానాలలో నిలిచిన విజేతలకు వేరువేరుగా వారి విభాగాల్లో నగదు బహుమతి, మెడల్స్ ఇవ్వబడుతాయని తెలిపారు.ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుండి కాంచిట్ చౌరస్తా, నర్సాపూర్ చౌరస్తా, అంబేద్కర్ చౌరస్తా మీదుగా కొత్త బస్టాండ్ నుండి తిరిగి అదే రూట్‌లో డిగ్రీ కళాశాల వద్ద ముగుస్తుందని ఆమె తెలిపారు. రిజిస్ట్రేషన్ చేసుకున్న యువతీ యువకులు ఉదయం 5 గంటలకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో టీ షర్ట్‌లు పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## తెలంగాణ ఉద్యమకారుల సన్మాన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



జాజిరెడ్డిగూడెం, జూన్10(మనం న్యూస్): ఈనెల 18న ఉస్మానియా యునివర్సిటీ ఓయూలో జరిగే తెలంగాణ ఉద్యమకారుల సన్మాన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విద్యార్థి ఉద్యమ నాయకుడు, మాజీ ఎస్సీ కార్పొరేషన్ ఛైర్మన్ పిడమర్తి రవి అన్నారు. శనివారం అర్వపల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు ఎవరి కోసం చేస్తున్నారన్నారు. తెలంగాణలో తెలంగాణ విద్యార్థి అమరువీరులకు నివాళులర్పించక పోవడం సిగ్గుచేటన్నారు. తెలంగాణ ఉద్యమం కోసం జీవితాలుత్యాగం చేసిన ఉద్యమకారులు చుక్క రామయ్య, ఆర గోపాల్, గద్దర్, విమలక్క, ప్రొఫెసర్ నాగేశ్వర్, అందెశ్రీ, జయరాజ్, శ్రీకాంతాచారి తల్లి శంకరమ్మ వరవరావు వేణుగోపాల్‌రెడ్డితో పాటు తెలంగాణ రాష్ట్ర కోసం మరి ఎందరో ఆత్మబలి దానాలు చేసిన ఉద్యమకారులను మర్చిపోయిన ప్రభుత్వానికి తగిన బుద్ధి చేప్తామన్నారు. ఈకార్యక్రమంలో మీసాల మహేష్, ఆకారపు మణికుమార్, పేరాల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలగిరిలో దశాబ్ది ఉత్సవాల ర్యాలీ

తిరుమలగిరి, జూన్10 (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా సుపరిపాలన దినోత్సవం సందర్భంగా మున్సిపల్ ఛైర్‌పర్సన్ పోతరాజు రాజనిరాజశేఖర్ ఆధ్వర్యంలో శనివారం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ రఘునందన్‌రెడ్డి, కమిషనర్ శ్రీను, వార్డు కౌన్సలర్లు శ్రీలత, సరల, జ్యోతి, సరిత, ప్రియలత, కోఆప్షన్ నెంబర్ షకీల్, మండల నాయకులు నరోత్తంరెడ్డి, కుదురుపాక రాములు, మన్నె లక్ష్మణ్, సందీప్‌నేత, మున్సిపల్ మేనేజర్ బుచ్చిబాబు, జూనియర్ అసిస్టెంట్ ఖదీర్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సుపరిపాలన దినోత్సవ వేడుకలు

జాజిరెడ్డిగూడెం, జూన్ 10(మనం న్యూస్)ః తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం సుపరిపాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా నూతన గ్రామ పంచాయతీలలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో ఉపేందర్‌రావు, సర్పంచ్‌లు సునిత, పీరమ్మ, కార్యదర్శులు మాగి నాగయ్య, అన్ని గ్రామాల కార్యదర్శులు పాల్గొన్నారు.

## దశాబ్ది ఉత్సవాలలో

# ప్రజల సమస్యలకు పరిష్కార మార్గాలు

- పల్లెనిద్రలు సంతృప్తి నిస్తున్నాయి
- గ్రామీణ వాతావరణము అంటే నాకు చాలా ఇష్టం
- ఘన్‌పూర్ 100 శాతం మున్సిపాలిటీ చేస్తా
- స్టేషన్ ఘనపురం ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య







స్టేషన్ఘన్పూర్, జూన్ 10, మనం న్యూస్ : రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన దశాబ్ది ఉత్సవాలలో భాగంగా స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గంలోని గ్రామాలలోని సమస్యలు తెలుసుకోవడానికి ఒక మంచి అవకాశం నాకు దక్కిందని పల్లెనిద్రలు చేస్తుంటే అక్కడి వాతావరణం చూస్తా ఉంటే నాకు చక్కటి అనుభూతిమిస్తున్నదని ఈసారి తప్పకుండా స్టేషన్ ఘన్పూర్ను 100 శాతం మున్సిపాలిటీగా మారుస్తానని స్టేషన్ఘన్పూర్ శాసనసభ్యులు మాజీ ఉపముఖ్యమంత్రి డాక్టర్ తాటికొండ రాజయ్య అన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన పాత్రికేయులు, శాసనసభ్యుల ముఖాముఖి కార్యక్రమంలో ఆయన అనేక విషయాలు చర్చించారు చాలా రోజుల తర్వాత పాత్రికేయులతో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేయడం అనేక విషయాలు మీతో చర్చించడం సంతోషంగా ఉన్నట్టు ఆయన చిరునవ్వుతో విలేకరులకు సమాధానం చెప్పారు

స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గంలో ఏకైక స్థానికుడను నేనేనని నియోజకవర్గమంటే నాకు ప్రాణం అని ఇక్కడి ప్రాంత ప్రజలతో మమేకమై ప్రభుత్వం నుండి వచ్చే పథకాలను ప్రజలకు అందించాలని అనేక లక్ష్యంతో ముందుకు వెళుతున్నానని ఈరోజు దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ప్రతి గ్రామానికి పట్టణ కేంద్రానికి వాడకు వెళ్లి అనేక సమస్యలు తెలుసుకుంటున్నానని దీనివల్ల ప్రజలకు మరింత నేను చేరువయ్యానని ఆయన అన్నారు. 119 నియోజకవర్గాలలో ఎక్కడ చేయలేని విధంగా నేను పల్లెనిద్రలు చేస్తున్నానని పల్లెల్లో రాత్రి రెండు గంటల వరకు ప్రజలతో మమేకమై అక్కడి సమస్యలు తెలుసు కుంటున్నానని ఉదయాన్నే లేచి కాలినడకన గ్రామాలలో వార్డులలో తిరుగుతూ వారి సమస్యలను అడిగి తెలుసుకుంటున్నానని అక్కడే ఉండడం వలన వారితో కలిసిమెలిసి నాకు ఒక మంచి అవకాశం దొరికిందని ఆయన అన్నారు

ఎంతమంది ఏమి అన్నను ఈసారి తప్పకుండా స్టేషన్ ఘన్పూర్ మున్సిపాలిటీగా చేస్తానని చాగల్ స్టేషన్ఘన్పూర్, శివునిపెల్లి పట్టణ ప్రజలకు మంచి శుభవార్త తీసుకువస్తానని గతంలోనే ఈ విషయాన్ని తెలియజేశానని ఇప్పుడు తప్పకుండా చేస్తానని వారన్నారు. జఫర్గడ్ మండలం తిమ్మంపేట గ్రామంలో జెడ్పిటిసి బేబీ శ్రీనివాస్ దంపతులు మరియు అక్కడ ప్రజాప్రతినిధులు కలిసి అంబేద్కర్ విగ్రహాన్ని చక్కగా నిర్మించాలని ఆ నిర్మాణ కార్యక్రమంలో వాలు అనేక ఇబ్బందులు పడ్డారని దానికి నన్ను ఆహ్వానించి ప్రారంభించడం నాకు సంతోషంగా ఉందని ఆయన అన్నారు.గణేష్ జన్మదిన వేడుకల్ని జరిపించిన డాక్టర్ తాటికొండ రాజయ్యస్టేషన్ఘన్పూర్ మండల పార్టీ అధ్యక్షుడు మాచర్ల గణేష్ జన్మదిన వేడుకల్ని స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శాలువాతో ఘనంగా సన్మానం చేశారు అతి చిన్న వయసులో మండల పార్టీ అధ్యక్ష పదవి ఇచ్చే పార్టీ... ప్రజల మన్ననలు పొందుతున్నాడని పార్టీ కార్యక్రమాలలో పాల్గొంటున్నాడని ప్రజాప్రతినిధులకు రాజకీయ నాయకులకు పద్య వారధిగా ఉంటూ కార్యక్రమాల్ని విజయవంతం చేస్తున్నందుకు ఆయనకు ప్రత్యేకతలు అభినందనలు తెలియజేశారు ఇలాంటి పుట్టిన రోజు వేడుకల్ని ఇంకా జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. సమావేశంలో మార్కెట్ చైర్మన్ గుజ్జరి రాజు, మండల పార్టీ అధ్యక్షుడు మాచర్ల గణేష్, సర్పంచ్ తాటికొండ సురేష్ కుమార్, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు బాలరాజు, ఎంపీటీసీలు ఘనము నరసింహులు, దయాకర్, రాజు, మల్లేశం, లకావత్ చిరంజీవి, శివునిపెల్లి ఎంపిటిసి రాజు, ఏసు బాబు లతోపాటు పలువురు బాయిలర్ నాయకులు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## గో రక్షకులకు ఎమ్మెల్యే, ఎంపీ స్థానాలను కేటాయించాలి

- గోవులను అక్రమంగా గోవధశాలకు తరలించి అంతమందించే వారిపై చర్యలు తీసుకోవాలి
- తెలంగాణ గోశాల ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు మహేష్ అగర్వాల్



రాయపర్తి, జూన్ 10, మనం న్యూస్ : బాలాజీ గోశాల ఆధ్వర్యంలో వెంకటేశ్వర పల్లి మండలం రాయపర్తి లో శనివారం లేగ దూడలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 10 మంది రైతులకు లేగ దూడలు పంపిణీ చేయడం జరిగింది. కార్యక్రమంలో తెలంగాణ గోశాల ఫెడరేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మహేష్ అగర్వాల్ చేతల మీదుగా పంపిణీ జరిగింది. తెలంగాణ గోశాల ఫెడరేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మహేష్ అగర్వాల్ మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్ర పార్టీలు వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతి పార్టీ నుంచి కనీసం 5 ఎమ్మెల్యే 5 ఎంపీ సీట్ల టికెట్లను గో రక్షకులకు కేటాయించాలీ. తెలంగాణ ప్రభుత్వం గవర్నర్ కోట నుండి గో రక్షకులను ఎం.ఎల్.సి. గా నియమించలి అని రాష్ట్రంలో పశుగ్రసం నీటి కొరత తీవ్రంగా ఉన్నందున గోశాల ఉచితంగా పశుగ్రాసం నీరు అందించుటకు ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గోశాల ప్రతినిధులు. రవీందర్. రాజన్న గ్రామసర్పచ్ ఎల్లమ్మ రైతులు తదితరులు పాల్గొన్నారుతెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గాడి పెళ్లి రాజేశ్వరరావు తెలంగాణ గోశాల రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మహేష్ అగర్వాల్ తెలంగాణలో వరంగల్,మరియు మహబూబాబాద్ జిల్లా అనేక చోట్ల ఈరోజు రైతులకు లేగ దూడలు పంపిణీ చేయడం. ఈ కార్యక్రమంలో ఆఫీస్ సూపర్డెంట్ దుర్గం రోజా తెలంగాణ గోశాల రాష్ట్ర అధ్యక్షులు గాడిపెల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ కొద్ది రోజుల్లో బక్రీదు ఉంది గనుక పశు సంపదను అక్రమంగా కబేళ్లకు. తరలించి పశు సంపదను అంతమొంది స్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తూ గ్రామ సర్పంచ్ కానీ గ్రామ ప్రజా ప్రతినిధులు స్థానిక రైతులు ఎవరైనా పశువులను కబేలాలకు తరలించినట్లు గోశాల ఫెడరేషన్ కు తెలియజేసినట్లయితే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోబడతాయి. తరలిస్తున్నటువంటి సమాచారం తెలియజేసిన గ్రామస్తులైన ఎవరికైనా సరే తగిన ప్రోత్సాహం ఇవ్వడం జరుగుతుంది పిలుపునిచ్చారు.

## మేదరి కులస్థులు సబ్సిడీ రుణాలకు ఆన్‌లైన్‌లో అప్లై చేసుకోవాలి

- జిల్లా అధ్యక్షులు గైని రమేష్



మల్హార్, జూన్ 10, మనం న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన లక్ష రూపాయల సబ్సిడీ రుణాలను మండలంలోని మేదరి కులస్తులందరూ ఆన్‌లైన్ లో అప్లై చేసుకుని సద్వినియోగం చేసుకోవాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా మేదరి సంఘం అధ్యక్షులు గైని రమేష్ అన్నారు. తాడిచర్ల గ్రామంలో మేదరి సంఘం మండల అధ్యక్షుడు రేపాల రమేష్ అధ్యక్షతన సమావేశాన్ని ఏర్పాటు చేసుకున్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షులు గైనీ రమేష్, జిల్లా ప్రచార కార్యదర్శి రేపాల శంకరయ్య లు హాజరయ్యారు. ఈ సందర్భంగా గైని రమేష్ మాట్లాడుతూ జిల్లాల్లోని అర్హులైన మేదరి కులస్థులు ప్రభుత్వం అందిస్తున్న పూర్తి లక్ష రూపాయల పథకాన్ని సద్వినియోగం చేసుకునే విధంగా జిల్లాల్లోని అన్ని మండలాల కమిటీలు, మండలాల్లో ఉన్న ప్రతి ఒక్క జిల్లా బాధ్యులు అవగాహన కల్పించాలని సూచించారు. ఇందుకు సంబంధించిన, ప్రభుత్వం విధించిన విధి, విధానాలను వివరించారు. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి రేపాల రాజశేఖర్, పాడి రాజేందర్, రేపాల అంజయ్య, రేపాల రవి, రేపాల సమ్మయ్య, రేపాల నర్సయ్య, రేపాల లక్ష్మణ్, రేపాల శ్రీనివాస్, రేపాల అశోక్, రేపాల సరోజ, రేపాల సరోజన, రేపాల శంకరమ్మ, రేపాల దేవి, రేపాల రాధమ్మ, రేపాల కొమురమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన సింగపురం ఇమ్మానియేల్ రాజ్



జనగామ, జూన్ 10, మనం న్యూస్ : జనగాం జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బనుక శివరాజ్ యాదవ్ బావమరిది వివాహానిక హాజరై నూతన వధూవరులైన పవన్ కుమార్ నవనీత ను టిపిసిసి ప్రధాన కార్యదర్శి స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఇంచార్జ్ సింగపురం ఇందిర కుమారుడు సింగపురం ఇమ్మానియేల్ రాజ్ ఆశీర్వదించారు. వారితోపాటు జనగాం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు లింగాల జగదీశ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జనగాం జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు లింగాజి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కీసర దిలీప్ రెడ్డి, యువజన కాంగ్రెస్ స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గ కార్యనిర్వాహక అధ్యక్షులు బసవగాని అనిల్ గౌడ్, యువజన కాంగ్రెస్ లింగాల ఘన్పూర్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సంపత్, రాజు వివాహానికి హాజరయ్యారు

## డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించిన మంత్రి ఎర్రబెల్లి



రాయపర్తి, జూన్ 10, మనం న్యూస్ : మండల కేంద్రంలో నిర్మిస్తున్న జర్నలిస్టుల ఇండ్ల నిర్మాణాలను రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీ ణాభివద్ధి శాఖ మంత్రి వర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు శనివారం పరిశీలించారు. నీటి వసతి కోసం బోరు వేస్తుండగా పనులను పరిశీలించి ఇండ్లను త్వరితగతిన పూర్తి చేయాలని సదరు కాంట్రాక్టర్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు మండలం గ్రామస్థాయి, మండల స్థాయి, జిల్లాస్థాయి నాయకులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటికి ప్రతి గుంటకు నీరు

- అందించిన ఘనత కేసీఆర్‌దే
- ఘనంగా సుపరిపాలన దినోత్సవం






జనగామ, జూన్ 10, మనం ప్రతినిధి : తెలంగాణ ప్రాంతంలో కరువు విలయ తాండవం చేస్తున్న సమయంలో ప్రాంత ప్రజల ఆర్థిక అభివద్ధి కోసం ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంఅవతరించేందుకు అహర్నిశలు కష్టపడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి కరువును పారద్రోలి ప్రతి ఇంటికి ప్రతి గుంటకు నిరంజన్ గనత తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కుతుందని ఎమ్మెల్సీ కడియం శ్రీహరి కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం తెలంగాణ సుపరిపాలన దినోత్సవం జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య అధ్యక్షతన సూర్యాపేట రోడ్డులోని భ్రమరాంబ గార్డెన్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి, జనగామ, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యేలు ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, డాక్టర్ తాటికొండ రాజయ్య, డిసిపి, సీతారాం, మున్సిపల్ చైర్ పర్సన్ పోకల జమున, స్టేషన్ఘన్పూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజు, జనగామ మార్కెట్ కమిటీ చైర్మన్ బల్దే సిద్ధి లింగం, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, ఎంపీపీలు, వార్డు కౌన్సిలర్లు, జనగామ జిల్లా పుర ప్రముఖులు హాజరయ్యారు .ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కడియం శ్రీహరి మాట్లాడుతూ తెలంగాణ రాక ముందుకు జనగామ జిల్లా కరువు జిల్లాగా విలయతాండవం చేసేదని త్రాగునీరుకు సాగు నీరుకు అనేక ఇబ్బందులు పడాల్సి వచ్చిందని తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి పరిపాలనలో ప్రతి ఇంటికి త్రాగునీరు ప్రతి గుంటకు సాగునీరు అందించడం జరుగుతుందని, రాష్ట్రంలో అనేక ప్రాజెక్టులు నిర్మించడం ద్వారా భూగర్భ జలాలు పెరిగి వ్యవసాయం లాభాల దిశగా పయనించిందని అత్యధికంగా వరి ధాన్యం పండించే రాష్ట్రాలలో తెలంగాణ రాష్ట్రం మొదటి స్థానంలో ఉందని అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలు దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్రం అమలు చేస్తుందని గుర్తుకు చేశారు. తెలంగాణ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల అమలులో ఉద్యోగులందరూ భాగస్వాములు కావాలని ప్రతి పౌరునికి సంక్షేమ ఫలాలు అందే విధంగా పనిచేయాలని సమస్య ఎక్కడ ఉందో గుర్తించి ఎవరి స్థాయిలో వారు సమస్యను పరిష్కరించాలని సూచించారు, తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సుపరిపాలన దినోత్సవం రోజు జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య జిల్లా యంత్రాంగము వారి ద్వారా పనిచేసిన శాఖల ప్రగతి నివేదికలు అందరికీ ఉపయోగపడే విధంగా ఉన్నాయని కలెక్టర్ కు యంత్రంగానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

అంతకుముందు తెలంగాణ సాంస్కతిక సారథుల, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు, పేరిణి సంతోష్ బందం చే నిర్వహించిన సాంస్కతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి, ప్రతి శాఖ నుండి వారి ప్రగతి నివేదికలు సమర్పించి ఫ్లెక్సీలు ప్రదర్శించారు, సుపరిపాలన దినోత్సవ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ప్రపుల్ దేశాయ్, రోహిత్ సింగ్, వ్యవసాయ శాఖ అధికారి వినోద్ కుమార్, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ రామిరెడ్డి, ముఖ్య ప్రణాళిక అధికారి ఇస్మాయిల్, జిల్లాలోని అన్ని శాఖల అధికారులు ఉద్యోగులు పాల్గొన్నారు.

జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం తర్వాత పరిపాలన సౌలభ్యం సులభతరం అయిందని త్వరితగతిన్న ప్రజలకు సేవలందించేందుకు ప్రభుత్వం అనేక సౌకర్యాలు కల్పించిందని జిల్లాలో నూతన కలెక్టరేట్ల భవనాల నిర్మాణం, ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టి అమలుపరుస్తుందన్నారు భూ సమస్యల పరిష్కారం, వ్యవసాయం, సాగు, త్రాగు నీరు వైద్య ఆరోగ్య, ప్రతి శాఖలో అనేక సంస్కరణలు చేపట్టి ప్రజలకు సులభంగా సేవలందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఈ సుపరిపాలన మరింత వేగంగా ప్రజలకు సేవలు అందించాలని కోరుకుంటూ ఉద్యోగులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు,ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య, మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ ఆలోచన విధానము ద్వారా తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవా లు నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి రాజ్యాంగం ప్రకారం ముఖ్యమంత్రి దఢ సంకల్పంతో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని రాష్ట్రస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు సుపరిపాలన అందించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టిందని అన్నారు,జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆలోచన విధానం ద్వారా ప్రభుత్వ శాఖలు ప్రజలకు సుపరిపాలన అందిస్తున్నారని అందులో భాగంగానే కేంద్రం నుండి అనేక జాతీయ స్థాయి అవార్డులు తెలంగాణ రాష్ట్రం జనగామ జిల్లాకు వచ్చాయని అందులో ఉద్యోగులు కీలక పాత్ర వహించారని గుర్తుకు చేశారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన నాగపురి





బచ్చన్నపేట, జూన్ 10, మనం న్యూస్ : శనివారం బచ్చన్నపేట మండలంలోని ఇటీవల మరణించిన మతుల కుటుంబాలను పరామర్శించారు బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బసిరెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ బాలగోని పర్శరాములు ఇటీవలే మరణించిన విషయం తెలిసిందే తీవ్ర అనారోగ్యంతో ఆసుపత్రిలో అడ్మిట్ నుండి ప్రతి విషయం ప్రత్యేక చొరవ చూశానని అయినా ప్రాణం దక్కలేదన్నారు. శుక్రవారం గ్రామానికి వెళ్లి సర్పంచ్ చిత్రపటానికి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చారు. భవిష్యత్తులో తప్పక కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పంజాల రాజు, బాలాగోని కిష్టయ్య, కుక్కసావుల రాంచంద్రం, బాలిరెడ్డి, పంజాల అంజయ్య, బాలాగోని అంజయ్య, ఉదయ్, అజయ్, రాజు, సాయి తదితరులు పాల్గొన్నారు. అనంతరం సాల్వాపూర్ గ్రామ నిరుపేద ముదిరాజ్ కుటుంబానికి చెందిన తన్నేరు ప్రవీణ్ ఇటీవలే బ్రెయిన్ స్ట్రోక్ తో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబ దీన స్థితిని చూసి చలించి పోయి 5వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఎంపీటీసీ గూడెపు తిరుపతి, గ్రామ మాజీ సర్పంచ్ సింగరయ్య, కొన్నె పిఏసిఎస్ డైరెక్టర్ వేముల లక్ష్మణ్ గౌడ్, తన్నేరు వెంకటేష్, బిక్షపతి, కీసర నర్సింహులు, నాగరాజు, బాలయ్య, కీసర పెద్దులు, అశోక్ మేరబోయిన, ఉదయ్, మల్లయ్య, సాయి, అజయ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# పరిపాలన వికేంద్రీకరణతో ప్రజల చెంతకు పాలన

- జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా





మల్హార్, జూన్ 10, మనం న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పరిపాలన వికేంద్రీకరణ కారణంగా ప్రజల చెంతకు ప్రభుత్వ పాలన అందుతుందని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం రేగొండ మండల కేంద్రంలో జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలలో నిర్వహించిన తెలంగాణ సుపరిపాలన దినోత్సవం వేడుకలో జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా స్థానిక ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి తో కలిసి పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా మాట్లాడుతూ ప్రజల గడప వద్దకు ప్రభుత్వ పాలన, పథకాలు అర్హులకు అందితే సుపరిపాలన అవుతుందని కలెక్టర్ అన్నారు. గతంలో జిల్లాలోని మారుమూల ప్రాంతం నుంచి జిల్లా కేంద్రానికి చేరుకోవడానికి 6 గంటలకు పైగా సమయం పట్టేదని, ప్రస్తుతం పరిపాలన వికేంద్రీకరణలో భాగంగా నూతన జిల్లాల ఏర్పాటు వల్ల గంట లోపు జిల్లా పరిధిలో ఎక్కడినుంచైనా జిల్లా కేంద్రానికి చేరుకోవచ్చని అన్నారు. భూపాలపల్లి నూతన జిల్లాను ఏర్పాటు చేయడంతో పాటు మన జిల్లాలో 1 రెవెన్యూ డివిజన్, 2 మండలాలను, 1 మున్సిపాలిటీ, 74 గ్రామపంచాయతీలను కొత్తగా ఏర్పాటు చేసుకున్నామని, నీటిపారుదల శాఖ, ఆర్ అండ్ బి శాఖ మొదలగు శాఖలలో సైతం పునర్వ్యవస్థీకరణ జరిగిందని కలెక్టర్ తెలిపారు. గతంలో 5 గ్రామాలకు ఒక కార్యదర్శి ఉంటే ప్రస్తుతం మన రాష్ట్రంలో ప్రతి గ్రామ పంచాయతీకి ఒక సెక్రెటరీని నియమించామని, జిల్లాలో 241 పంచాయతీ కార్యదర్శులు ఉన్నారని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ పరిపాలన సంస్కరణల వల్ల ప్రజలకు మెరుగైన సేవలు అందుతున్నాయని అన్నారు. సంక్షేమ హస్టల్ లో బయోమెట్రిక్ విధానం, సాంకేతిక వాడటం వల్ల ప్రతి విద్యార్థి వివరాలు కలెక్టర్ దగ్గర అందుబాటులో ఉంటాయని అన్నారు. గ్రామపంచాయతీల మున్సిపాలిటీల పనితీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షించడానికి ఐఏఎస్ స్థాయి అధికారి అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ను నీటిపారుదల శాఖ సీఈ హైదరాబాద్ స్థాయిలో ఉంటే ప్రస్తుతం మన జిల్లాలో ఏర్పాటు చేశారని అన్నారు. స్థానిక సంస్థల పాలనలో ప్రజల భాగస్వామ్యం చేసేందుకు వార్డ్ లెవెల్ కమిటీలను ఏర్పాటు చేసిందని అన్నారు. పట్టణాలు గ్రామాలలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంస్కరణల కారణంగా మంచి మార్పులు వచ్చాయని ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, జెడ్పిటిసిలు, ఎంపిపిలు, ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, తహసిల్దార్లు, ఎంపీడీఓ లు, ప్రభుత్వ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఊరురా గ్రామపంచాయతీ భవనాల నిర్మాణం

- గ్రామ అభివద్ధికి సోపానం గ్రామ పంచాయతీలకు అవార్డుల పంట పూజ బాపూజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యమే నేటి గ్రామపంచాయతీల అభివృద్ధి
- మంత్రి ఎర్రబెల్లి

రాయపర్తి, జూన్ 10, మనం న్యూస్ : రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకల్లో భాగంగా సుపరిపాలన దినోత్సవం పరిపాలన సంస్కరణలు ఫలితాలు సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు శనివారంపర్యటన లో భాగంగా ఉదయం 09–00 గంటలకు వరంగల్ జిల్లా, పాలకుర్తి నియోజకవర్గం రాయపర్తి మండలం మహబూబ్ నగర్ లో నూతన గ్రామ పంచాయితీ భవనాన్ని ప్రారంభించి, తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకల్లో పాల్గొన్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిపాలన సౌలభ్యం కోసం చిన్న గ్రామ పంచాయతీలు ఏర్పాటు చేసి పట్టణాలకు దీటుగా మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేసి గ్రామాలను అభివద్ధి చేయడం జరుగుతున్నదని ఆయన గుర్తు చేశారు. ప్రతి గ్రామానికి డంపింగ్ యార్డ్ లు స్మశాన వాటికన్ నిర్మాణం తడి పొడి చెత్త విడదీసి ఎరువులు తయారు చేయడం, పట్టణాలకు దీటుగా పారిశుధ్య కార్యక్రమాలను ఎప్పటికప్పుడు చేయడం ఇలాంటి ఎన్నో పథకాలు ప్రాణం చేసి అమలు చేయడం జరుగుతుందని అన్నారు



దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రానికి అవార్డుల పంట పండిందని ఈ సందర్భంగా గుర్తు అధికారులు ప్రజాప్రతినిధులు ప్రజలందరికీ కషితో గ్రామాలన్నీ సుందరంగా తీర్చిదిద్ద పడుతున్నాయి గ్రామ అభివద్ధికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా శుభాకాంక్షలు తెలుపుతున్నాను ఆనాటి బుజ్జ బాపూజీ కలల కన్నా గ్రామ స్వరాజ్యం నేడు గ్రామ గ్రామాన కనిపిస్తున్నదని అన్నారు ఉన్నప్పుడు గ్రామాలను చిన్నచూపు చూసి గ్రామాలు అభివద్ధి చెందకుండా ఎక్కడి వేసిన గొంగళి



అక్కడే ఉన్న చందంగా ఉండేదని ఆయన గుర్తు చేశారు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ గ్రామాభివద్ధి పై ప్రత్యేక దష్టి పెట్టారని నేడు పూజ్య బాపూజీ కలలు కన్నా గ్రామ స్వరాజ్యం పరిడ విల్లుతున్నదని ఆయన గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గాదె హేమలత రవీందర్ రెడ్డి, ఎంపిటిసి రజిత వీరస్వామి అధికారులు ప్రజాప్రతినిధులు సర్పంచ్లు ఎంపీటీసీలు గ్రామం మండల జిల్లా స్థాయి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజల జీవితాలతో ఆడుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం



ఎల్బీనగర్, జూన్ 10 (మనం న్యూస్) : పేద ప్రజల జీవితాలతో రాష్ట్ర ప్రభుత్వం ఆడుకుంటుందని హయత్ నగర్ కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు సామ రంగారెడ్డి ఆధ్వర్యంలో ఎల్బీనగర్ చౌరస్తా వద్ద జి ఓ.58,59 బాధితులకు మద్దతిస్తూ చేపట్టిన నిరసనగా కార్యక్రమంలో హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన 59 జి ఓ. అనుసరించి దరఖాస్తు చేసుకున్న పేద ప్రజలందరికీ క్రమభద్ధికరణకు అవకాశం కల్పించాలి అని అన్నారు.నోటిఫిడ్ స్లమ్ములో 60, 120 గజలలో ఇండ్లు నిర్మించుకొని నివాసం ఉంటూ 59 జి ఓ ద్వారా దరఖాస్తు చేసుకున్న వారికీ కేవలం 10 శాతమే మాత్రమే ఫీజు తీసుకోవాలి అని అన్నారు. 10 శాతం కూడా ఫీజును కూడా చేలించలేని వారు ఎవరైనా ఉంటే వారికీ జి ఓ.58 ద్వారా అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. జి ఓ.59 ద్వారా దరఖాస్తు చేసుకున్న వారికీ అధిక ఫిజును చేలించాలని ప్రభుత్వ నిబ్బంధనలను ఉలంగించి పంపిన నోటీసులను వెంటనే వెనక్కి తీసుకోవాలని వారు డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో హయత్ నగర్ డివిజన్ భాజపా నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం



పెద్దపల్లి, జూన్ 10 (మనం ప్రతినిధి) : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ దివ్యాంగులకు పెన్షన్ అధనంగా వెయ్యి రూపాయలు పెంచినందుకు శనివారం జిల్లా కేంద్రంలోని ఐబి అతిథి గృహ ఆవరణలో సురక్ష దివ్యాంగుల సంఘం ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్, స్థానిక ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి చిత్ర పటాలకు క్షీరాభిషేకం చేసి, స్వీట్లు పంపిణీ చేసి సంబురాలు జరుపుకున్నారు. సురక్ష దివ్యాంగుల సంఘం అధ్యక్షులు వినయ్ చంద్ జైన్ మాట్లాడుతూ పెన్షన్ అధనంగా మరో వెయ్యి పెంచిన సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో టీఆర్ఎస్ నాయ కులు పల్లె మధు,యాకుబ్, సంఘం వైస్ ప్రెసిడెంట్ రవికిరణ్, సభ్యు లు కదిరి రాజలింగం, తాడేపల్లి అంజయ్య, మహమ్మద్ రహమాన్, రాజమౌళి, దస్తగిరి, రాములు, అంజయ్య, హబీబ్‌ఖాన్‌లు పాల్గొన్నారు.



హయత్ నగర్‌లోని శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయ పునర్నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి
– (ఎల్బీనగర్, మనం న్యూస్)

## సీఎం కేసీఆర్, గండ్ర దంపతుల చిత్రపటానికి పాలాభిషేకం చేసిన దివ్యాంగుల కమిటీ సభ్యులు

శాయంపేట, జూన్ 10, మనం న్యూస్ : శాయంపేట మండల కేంద్రంలో అన్ని గ్రామాల దివ్యాంగులు కలిసి ముఖ్యమంత్రి కెసిఆర్ నిర్ణయాన్ని హర్షిస్తూ కెసిఆర్ మరియు భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర వెంకట రమణారెడ్డి, వరంగల్ రూరల్ జిల్లా జెడ్పీ చైర్ పర్సన్ భూపాలపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు గండ్ర జ్యోతి రెడ్డి చిత్రపటాలకు దివ్యాంగుల కమిటీ సభ్యులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో దివ్యాంగులకు ఇస్తున్న పెన్షన్‌ను రూ.1000 పెంచుతూ సీఎం కేసీఆర్ కీలక ప్రకటన చేశారు. ఇప్పటివరకు దివ్యాంగులకు రూ 3116 పెన్షన్ ఇస్తుండగా దానిని రూ 4116 పెంపుగా ప్రకటించారు. ఈ పెన్షన్ వచ్చే నెల నుంచే అమల్లోకి రావడం ఎంతో సంతోషమని అన్నారు. దేశాన్ని, రాష్ట్రాన్ని 60 ఏండ్ల పాలించిన ఏ ప్రభుత్వం ఏ ఒక్కరికీ మంచి చేయలేదని, ఇప్పుడు మళ్లీ వచ్చి కల్లబొల్లి కబుర్లు చెప్తున్నారని విమర్శించారు. ఎలాంటి వివక్ష లేకుండా అందరి సంక్షేమం కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం పనిచేస్తున్నదని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సబ్బండ వర్గాల సంక్షేమ ధ్యేయంగా అనేక సంక్షేమ పథకాలతో ముందుకు సాగుతుందని అన్నారు. కెసిఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం ఎంతో అభివద్ధిని సాధించిందని అన్నారు. భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా దివ్యాంగులకు పెన్షన్ ఇంత భారీ మొత్తంలో పెంచి ఇవ్వడం ఎంతో సంతోషమని అన్నారు. రాష్ట్రంలో ఉన్న దివ్యాంగులందరూ తెలంగాణ రాష్ట్ర



ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర మంత్రి వర్యులు యువ నేత కేటిఆర్‌కు భూపాలపల్లి నియోజకవర్గాన్ని అభివద్ధి పథంలో నడిపిస్తున్న గండ్ర దంపతులకు ప్రత్యేక కతజ్ఞతలు తెలియ జేశారు. ఇప్పుడు ఎప్పుడూ దివ్యాంగులందరూ కేసీఆర్ వెన్నంటే ఉంటా మని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వారి వెంట ఎంపీపీ మెతుకు తిరుపతి రెడ్డి వారు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గంగుల మనోహర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మారేపల్లి నందం, వైస్ ఎంపీపీ రాంశెట్టి లతా లక్ష్మారెడ్డి, మండలం నాయకులు మారేపల్లి మోహన్, దైనంపల్లి పాపయ్య, కరణ్ బాబు, మసికె సదయ్య, బత్తుల కార్తీక్ పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ సుపరిపాలన దినోత్సవం



బచ్చన్నపేట, జూన్ 10, మనం న్యూస్ : వంగ సుదర్శన్ రెడ్డి నూతన గ్రామపంచాయతీ ఆవరణలో తెలంగాణ రాష్ట్ర దతాబ్ది ఉత్సవాలలో భాగంగా శనివారం సర్పంచ్ కోనేటి స్వామి అధ్యక్షతన సుపరిపాలన దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ స్వామి మాట్లాడుతూ 2018 ఆగస్టు ఏడో తారీకు ఏర్పడిన నూతన గ్రామ పంచాయతీ 2023 నేటి వరకు అనేక ప్రభుత్వ సంక్షేమ పథకాలతో అభివద్ధి పథకాలతో గ్రామం అభివద్ధి చెంది జిల్లాలోని పేరుగాంచడం జరిగిందన్నారు సుమారు ఇప్పటివరకు 90 లక్షల రూపాయలతో వైకుంఠధామం రాక్ గార్డెన్ నర్సరీ సిసి రోడ్స్ అండర్ డ్రైనేజ్ విద్యుత్ పోల్స్ మరియు వివిధ అభివద్ధి పనులు చేయడం జరిగిందన్నారు నూతన గ్రామపంచాయతీ ఏర్పాటుచేసిన ముఖ్యమంత్రి కేసీఆర్ జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డికి ప్రత్యేక కతజ్ఞతలు తెలియజేశారు గ్రామాభివద్ధికి సహకరిస్తూ ప్రతి పనిలో పాలు పంచుకుంటున్న పాలకమండలి పంచాయతీ కార్యదర్శి మహిళా సంఘాలు యువజన సంఘం గ్రామస్తులు ప్రతి ఒక్కరికి పేరుపేరునా హదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ దిలీప్ పంచాయతీ కార్యదర్శి రూబీ నా సుల్తానా ఉప సర్పంచ్ చవాన్ నరేష్ వార్డు సభ్యులు కళ్యాణం అనసూయ లేదు కష్ణవేణి మోతే రాజు, మానుపాటి రజిత, రెడ్డెం రేణుక, బండి సంజీవరెడ్డి, అంగన్వాడీ టీచర్ హాజీరా బేగం యువజన సంఘం అధ్యక్షులు కళ్యాణం ధనుంజయ్ కుమార్, బొడ్డు యాదగిరి రెడ్డి, కాసర్ల రవి, వంగ సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అంబరాన్నంటేలా సాహిత్య దినోత్సవం

- కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ కీర్తి ప్రతిష్టలు
- తెలంగాణా యాసకు డిమాండ్
- స్వరాష్ట్రంలో సాహితీ వికాసం
- బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు

ఖమ్మం, జూన్ 10(మనం బ్యూరో) : దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 11వ తేదీన అంబరాన్ని అంటేలా నిర్వహించ నున్న తెలంగాణా సాహిత్య దినోత్సవం కార్యక్రమాల్లో కవులు, సాహితీ వేత్తలు, కళాకారులు,సాహిత్య అభిమానులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయ కులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు శనివారం ఒక ప్రకటనలో కోరారు . తెలంగాణ అస్తిత్వం – తెలంగాణా సాధించిన ప్రగతి ప్రతిబింబించేలా కవి సమ్మేళనాలు, కవితా పోటీలు, ఇతర సాహిత్య కార్యక్రమాలను రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా నిర్వహించడం జరుగుతుందని అన్నారు. జిల్లా నుంచి రాష్ట్ర స్థాయి వరకు సాహిత్య కార్యక్రమాలు జరుగుతాయని చెప్పారు. ఈ కార్యక్రమాల్లో తెలుగు సాహిత్యంలోని అన్ని ప్రక్రియలపై లోతైన సమలోచనలు ఉంటాయన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో స్వరాష్ట్రంలో సాహితీ వికాసం బాగా జరిగిందన్నారు. విస్తృత రచనలు, వివిధ అంశాలపై లోతైన అధ్యయనాలు, పరిశోధనలు జరుగుతున్నాయన్నారు. తెలుగు సాహిత్యం



ముఖ్యంగా తెలంగాణా యాస, భాష, సంస్కృతి లో పెను మార్పులు వచ్చాయన్నారు. తెలంగాణా కీర్తి ప్రతిష్టలు ప్రపంచం నలు దిశలా విస్తరించాయన్నారు.కేసీఆర్ వల్ల తెలంగాణ యాస, సాంస్కృతికి దేశ, విదేశాల్లో గొప్ప పేరు సంతరించు కుందన్నారు. కేసీఆర్ వల్ల నేడు అంతా నా తెలంగాణా అని సగర్వంగా చెప్పుకుంటు న్నామని అన్నారు.9 ఏళ్లలో సాహిత్య పరంగా తెలంగాణా ఎంతో అభివృద్ధిని సాధించిం దని పేర్కొన్నారు. సినిమాల్లో తెలంగాణా నేపథ్యం, యాస, భాష పెట్టకపోతే ఆడే పరిస్థితి లేదన్నారు.సీఎం కేసీఆర్ నాయకత్వంలో మరుగున పడిన ప్రాచీన కళలను, కళా కారులను, కళా సంపదను కాపాడడం జరుగుతుందని నామ నాగేశ్వరరావు తెలిపారు.

## హుజూర్‌నగర్ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా

హుజూర్‌నగర్, జూన్ 10, మనం న్యూస్ : హుజూర్‌నగర్ మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డుల్లో మౌలిక వసతులు కల్పించి పట్టణాన్ని సుందరీకరిస్తామని మున్సిపల్ చైర్మన్ గెల్లి అర్చన రవి అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం సుపరిపాలన దినోత్సవ వేడుకలు నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయం వెనుక బజార్‌లో మహిళలకు ముగ్గుల పోటీలు పెట్టారు. ఈ పోటీల్లో అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ ముగ్గులను వేశారు. విజతలైన వారికి బహుమతులను అందజేశారు.

## తెలంగాణ గౌడ కులస్తులకు సీఎం కేసీఆర్ భరోసా

- వీరమల్ల రామ్ నర్సింహ గౌడ్



ఎల్బీనగర్, జూన్ 10 (మనం న్యూస్) : తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఅర్, ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ గౌడ కుటుంబాలకు ఎంతో భరోసా కల్పిస్తునారని బిఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు, గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వీరమల్ల రామ్ నర్సింహ గౌడ్ అన్నారు.ఆర్కే పురం డివిజన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీ అర్, మంత్రి కేటీఆర్, మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఆదేశాల మేరకే ప్రమాదబారిన పడిన గీత కార్మికుల ఎక్స్ గ్రేసియో 12 కోట్ల 50 లక్షల రూపాయలను అధికారులు విడుదల చేయడం చాలా శుభసూచకమని అయన అన్నారు.గీత కార్మికులకు రైతు బీమా మాదిరిగా గీత కార్మికుల భీమా రాష్ట్రం లో అమలు చేయాలని తీసుకున్న నిర్ణయం ద్వారా లక్షలాది మంది గౌడ కుటుంబాలు తెలంగాణ ప్రభుత్వానికి ఋణ పడి ఉంటారని రామ్ నర్సింహ గౌడ్ తెలిపారు.

## ఘనంగా మైనార్టీ సీనియర్ నాయకుడి జన్మదిన వేడుకలు



ఎల్బీనగర్ జూన్ 10 (మనం న్యూస్) : రంగారెడ్డి జిల్లా బిఆర్ఎస్ సీనియర్ మైనార్టీ నాయకులు ఎస్కే మహమ్మద్ జన్మదిన వేడుకలు ఘనంగా కార్యకర్తల మధ్య నిర్వహిం చారు. ఈ సందర్భంగా విద్యాశాఖ మంత్రి సబిత ఇంద్రారెడ్డి నీ, యువ నాయకులు పటోళ్ల కార్తీక్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి సబితా ఇంద్రారెడ్డి మహమ్మద్‌ను శాలువా కప్పి సన్మానించారు. అనంతరం కార్తీక్ రెడ్డి గజమాలతో సన్మా నించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆర్కేపురం డివిజన్లో పార్టీ బలోపేతాని కృషి చేయాలని, ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన పథకాలను ఇం టింటికి చేరవేసే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రామాచారి, డివిజన్ యూత్ వింగ్ మాజీ అధ్యక్షుడు శ్యామ్ గుప్తా, సోమేశ్వరరావు, రఫీక్ బాబ, శంకర్ మహరాజ్, సంతోష్, బన్నీ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్‌తో పేదలకు లబ్ది : సుధీర్ రెడ్డి



ఎల్బీనగర్, జూన్ 10 (మనం న్యూస్) : ముఖ్యమంత్రి సహాయ నిధితో పేదలకు ఎంతో లబ్ధి చేకూరుతుందని ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి అన్నారు. హస్తినపురం డివిజన్ పరిధిలోని సుభాష్ చంద్రబోస్ కాలనీకు చెందిన సాంబమూర్తి కిడ్నీలకు సంబంధించిన సమస్యలతో బాధపడుతున్న నేపథ్యంలో అయితే వారి యొక్క ఆర్థికస్థితులు బాగలేక కుటుంబ సభ్యులు ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుదీర్ రెడ్డిని సంప్రదించారు. వెంటనే స్పందించిన సుదీర్ రెడ్డి ఆపరేషన్‌కు కావలసిన డబ్బులను ముఖ్యమంత్రి సహాయనిదికి దరఖాస్తు చేయడం జరిగింది. దానికి గాను వారికి 2,50,000 ఎల్.ఓ.సీ చెక్కు మంజూరు కావడం జరిగింది. ఈ సందర్భంగా సుదీర్ రెడ్డి మాట్లాడుతూపేదల ఆరోగ్య పరిరక్షణకు సీ.యం.సహాయనిధి దోహదపడుతుంది అని అన్నారు. ఈ పథకం పేదలకు ఓ వరం లాంటిది అని అన్నారు. పేద ప్రజలకు నాణ్యమైన అధునాతన వైద్య సేవలను పొందేందుకు సీ.ఎం.సహాయనిది అండగా ఉంటుంది అని అన్నారు. ఎల్.బి.నగర్ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి కోసం పని చేస్తాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో హయత్ నగర్ డివిజన్ బారాస పార్టీ అధ్యక్షులు చెన్నగొని శ్రీధర్ గౌడ్, పల్లకొండ శ్రీనివాస్, విజయ్ భాస్కర్ రెడ్డి, ఉప్పలయ్య, దశరథ్, రాజ్ కుమార్ పాల్గొన్నారు.

## బిసి సంక్షేమ సంఘం మండలాధ్యక్షులుగా అభిలాష్



శంకరపట్నం, జూన్ 10( మనం న్యూస్) : జాతీయ బిసి సంక్షేమ సంఘం శంకరపట్నం మండల అధ్యక్షులుగా కేశవపట్నం గ్రామానికి చెందిన బొంగోని అభిలాష్ గౌడ్‌ను నియమిస్తూ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా అభిలాష్‌గౌడ్ మాట్లాడుతూ తన నియమకానికి సహకరించిన బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కో–ఆర్డినేటర్ జక్కని సంజయ్ కుమార్, సంఘం జిల్లా, రాష్ట్ర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# నిధుల కొరత.. ఖర్చుల మోత...?

- దశాబ్ది ఉత్సవాలకు అరకొర నిధులు
- తలలు పట్టుకుంటున్న పలు శాఖల అధికారులు
- రాష్ట్ర ఆవిర్భవ వేడుకల పేరిట సర్కార్ హంగామ
- లబోదిబోమంటున్న కిందిస్థాయి ప్రజా ప్రతినిధులు
- దస్త్రాలో మగ్గుతున్న రూ. 3.70 కోట్లు






సూర్యాపేట జూన్ 10 మనం ప్రతినిధి : తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 9 సంవత్సరాలు గడిచి 10వ వసంతంలోకి అడుగు వేస్తున్న తరుణంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా దశాబ్ధి ఉత్సవాల సంబురాలను రాష్ట్ర వ్యాప్తంగా పండుగలా వేడుకలను నిర్వహించాలని సూచించిన విషయం తెలిసిందే..... దీనిలో భాగంగా గడిచిన 9 సంవత్సరాలలో తెలంగాణ వివిధ రంగాలలో సాధించిన పురోగతిని పలు అంశాలను ప్రజలకు తెలియజేసేలా 21 రోజులపాటు దశాబ్ధి వేడుకలను నిర్వహిస్తువస్తున్నారు. ఇక్కడివరకు భాగానే ఉన్న గ్రామ, మండల, పట్టణాలలో నిర్వహించే వేడుకలు.. అటు అధికారులకు ఇటు స్థానిక ప్రజాప్రతినిధులకు తలనొప్పిగా మారింద నటంలో సందేహం లేదు.. కారణం ఏమిటంటే అరకొర నిధులతో ఈ దశాబ్ధి ఉత్సవాలు జరపాలంటే ఖర్చుల మోత అంత ఇంత కాదని అధికారులు, ప్రజాప్రతినిధులు చెబుతున్నారు..... దశాబ్ధి ఉత్సవాలల వేడుకలకు నిర్వహించే ఖర్చు ఎక్కడినుండి తెవాలంటు కొందరు ప్రశ్నిస్తున్నారు... రాష్ట్ర సర్కార్ 21 రోజుల ఉత్సవాలకు సంబంధించి ఖర్చుల నిమిత్తం జిల్లాకు రూ.3.70కోట్లు నిధులు కేటాయించింది....... ఈ నిధులను విడుతల వారిగా ఖర్చులను అంచన వేసి విడుదల చేస్తున్నామని అధికారులు చెబుతుంటే..... అవేవి తమకు సరిపోవడం లేదని, అటు మున్సిపల్ పరిధిలో, గ్రామ, మండలాలలో, ప్రజా ప్రతినిధులు, అధికారులు అవేదనను వ్యక్తం చేస్తున్నారు..... ఖర్చు చారాణా కోడికి భారాణా మసాల అన్న చందంగా మారిందని వాపోతున్నారు.... ఇప్పటికే 9 రోజుల పాటు సాగుతున్న దశాబ్ధి వేడుకల్లో లక్షల రూపాయాలు ఖర్చు చేశామని, ముఖ్యంగా 5 మున్సిపాలిటీలలో నిర్వహించే వేడుకల ఖర్చులు తలకుమించిన భారంగా మారిందని పేరు చెప్పడానికి ఇష్టపడని అధికారులు తమ గోడు వెళ్లగక్కలేకపోతున్నారు..... జిల్లా కేంద్రంలో ఇటివల నిర్వహించిన చెరువుల పండుగ నిమిత్తం ఒక్కరోజు నిర్వహించిన ఉత్సవ వేడుకలకు రూ. 3లక్షల ఖర్చు వచ్చిందంటే...... ఇక ప్రతిరోజు నిర్వహించే వేడుకల పరిస్థితి ఏమిటో ఇట్టే అర్థం అవుతుంది..... దశాబ్ధి వేడుకలకు సంబంధించి సభ ఏర్పాట్లు, టెంటు, కుర్చీలు, లైటింగ్, త్రాగునీరు, ప్లేక్సీలు, డీజే బాక్స్‌లు, సభకు వచ్చిన వారికి భోజనాల ఖర్చుతో ఒక్క వేడుకకు సుమారు రూ. 2 లక్షలకు పైగా ఖర్చు వస్తుందని అధికారులు వెల్లడిస్తున్నారు...... జిల్లాలో ఇప్పటికే కొన్ని గ్రామాల సర్పంచ్‌లు వేడుకలకు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న నగదు సరిపోదని, ఇచ్చే నిధులు కూడా సకాలంలో రాదనే భయంతో అప్పులు చేసి వేడుకలు చేయలేమని అధికారులతో మొహం మీదనే చెబుతున్నారు.. మరికొంతమంది అధికార పార్టీకి చెందిన స్థానిక ప్రజా ప్రతినిధులు చేసేది ఏమిలేక ఉత్సవాలను నెట్టుకోస్తున్న పరిస్థితి...

**ఉత్సవ వేడుకలకు రాష్ట్ర ప్రభుత్వం జిల్లాకు రూ. 3.70 కోట్లు కేటాయింపు : సిపిఓ**

దశాబ్ధి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకుగాను రాష్ట్ర సర్కార్ ఇప్పటికే రూ. 3.70 కోట్లను జిల్లాకు కేటాయించినట్లు జిల్లా ప్రణాళిక అధికారి వేంకటేశ్వర్లు తెలిపారు... అయితే గ్రామ, పట్టణ ప్రాంతాలలో నిర్వహించే వేడుకలకు అయ్యే ఖర్చును ప్రభుత్వం రోజువారిగా కేటాయింపులు జరుపుందని స్పష్టం చేశారు. వేడుకల నిర్వాహణలో భాగంగా ఎప్పటికప్పుడు అయ్యే ఖర్చులను పరిశీలించి విడుతల వారిగా ఆయా శాఖలకు నిధులు విడుదల చేస్తున్నామని మనం ప్రతినిధితో పేర్కొన్నారు.

## లోక్ అదాలత్‌ల ద్వారా సత్వర న్యాయం

హుజూర్‌నగర్, జూన్ 10, మనం న్యూస్ : లోక్ ఆదాలత్‌లో రాజీ పడడం ద్వారా సత్వర న్యాయాన్ని పొందవచ్చునని సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యామ్‌కుమార్ తెలిపారు. శనివారం కోర్టులో జరిగిన జాతీయ మెగా లోక్ ఆదాలత్‌లో కక్షిదారులను ఉద్దేశించి సీనియర్ సివిల్‌జడ్జి జిట్టా శ్యామ్‌కుమార్, జూనియర్ సివిల్‌జడ్జి మారుతిప్రసాద్‌లు మాట్లాడుతూ... దశాబ్దాల కాలం పాటు కోర్టు చుట్టూ తిరిగిన లభించని ఉపశమనం లోక్ ఆదాలత్‌లో కేసులను రాజీ చేసుకోవడం మూలంగా కొన్ని నిమిషాల వ్యవధిలోనే 100 శాతం ఉపశమనం పొందవచ్చునన్నారు. లోక్ ఆదాలత్‌లో జారీ కాబడిన అవార్డు అంతిమమైనదని దానిపై అప్పిల్‌కు వెళ్ళే అవకాశం లేదన్నారు. దావా కోర్టులో దాఖలు చేసే సమయంలో కక్షిదారులు కోర్టుకు చెల్లించిన కోర్టు ఫీజును లోక్ ఆదాలత్‌లో రాజీ చేసుకోవడం ద్వారా తిరిగి పొందవచ్చునన్నారు. రాజీమార్గమే రాజమార్గమని లోక్‌ఆదాలత్ ద్వారా అనేక ప్రయోజనాలు పొందవచ్చునన్నారు. క్షణికావేశానికి లోనై నేరాలకు పాల్పడి కోర్టుల చుట్టూ తిరుగుతూ ఆర్థిక, మానసిక, సామాజిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కక్షిదారులు క్షణికావేశాన్ని ఆదుపులో ఉంచుకోవాలని, ప్రతి చిన్న విషయానికి కోర్టులను అశ్రయించడం ద్వారా కోర్టులపై పెండింగ్ కేసుల పెనుభారం మోపినట్లు ఉందన్నారు. చిన్నచిన్న విషయాలను గ్రామ స్థాయిలో పెద్దమనుషుల మధ్య వర్థిత్వం ద్వారా రాజీ చేసుకోవాలని సూచించారు. ఈ లోక్ ఆదాలత్‌లో క్రిమినల్ కేసులు 70, సివిల్ కేసులు 03 కక్షిదారులు రాజీపడగా కేసులను కొట్టి వేశారు. మద్యం తాగి వాహనాలు నడిపిన కేసులు 350ద్వారా, రూ.7 లక్షల రూపాయల జరిమానాల రూపంలో కక్షిదారులు కోర్టుకు చెల్లించారు. ఇతరతర పెట్టి కేసులు 309 రూ. 13లక్షలు జరిమానాల రూపంలో కక్షిదారులు కోర్టుకు చెల్లించారు. 4బ్యాంక్ కేసులలో రూ. 1,70,000లు కక్షిదారుడు బ్యాంక్ చెల్లించే విధంగా అంగీకరించారు. కాగా హుజూర్‌నగర్ స్టేట్ బ్యాంక్ వారు లోక్ ఆదాలత్‌కు వచ్చిన కక్షిదారులకు మధ్యాహ్న భోజన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో లోక్‌ఆదాలత్ సభ్యులు కాల్వ శ్రీనివాస్‌రావు, కుక్కడపు బాలకృష్ణ, కమతం నాగార్జున, షేక్. సైదాహుస్సేన్, సీఐ రామలింగారెడ్డి, సీనియర్, జూనియర్ న్యాయవాదులు, కోర్టు పరిధిలోని 7 పోలీసుస్టేషనల ఎస్ఐలు, న్యాయశాఖ, మండల న్యాయ సేవా సంస్థ సిబ్బంది పారా లీగల్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా కన్మంత రెడ్డి శశిధర్ రెడ్డి జన్మదిన వేడుకలు



కోదాడ, జూన్ 10 (మనం న్యూస్) : భారత రాష్ట్ర సమితి కోదాడ నియోజకవర్గం మాజీ ఇంచార్జ్ కన్వంత రెడ్డి శశిధర్ రెడ్డి జన్మదిన వేడుకలను మాజీ శాసనసభ్యులు వేనేపల్లి చందర్రావు నివాసంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం కన్మంత రెడ్డి శశిధర్ రెడ్డి కేకు కట్ చేసి నియోజకవర్గ ముఖ్య నాయకులకు కేకు తినిపించారు.అనంతరం నియోజకవర్గంలోని ముఖ్య నాయకులతో కలిసి ఎర్రవరం బాల ఉగ్ర లక్ష్మీ నరసింహ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ ప్రాంగణంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వామివారి ఆశీస్సులతో మంత్రి జగదీశ్వర్ రెడ్డి సహకారంతో ఆలయ అభివృద్ధికి నా సహకారం అందిస్తానని ఈ ప్రాంతాభివృద్ధికి నా భాగస్వామ్యం ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు. రాబోయే రోజులలో కోదాడ నియోజకవర్గంలో రాజకీయ మార్పులు అన్యోన్యంగా మారుతాయని ఆయన తెలిపారు. నియోజకవర్గంలో ప్రతి ఒక్కరూ నన్ను ఆదరించి నాకు ఇంతవరకు సానుభూతి చూపెడుతున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ జన్మదిన వేడుకల్లో కోదాడ మాజీ శాసనసభ్యులు వేనేపల్లి చందర్రావు,పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎర్నేని వెంకటరత్నం బాబు, డిసిసిబి మాజీ చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు, అనంతగిరి జెడ్పిటిసి కొనతం ఉమా శ్రీనివాస్ రెడ్డి, చిలుకూరు జడ్పిటిసి బోలిశెట్టి శిరీష నాగేంద్రబాబు, చిలుకూరు ఎంపీపీ బండ్ల ప్రశాంతి కోటయ్య, నడిగూడెం జడ్పిటిసి బాణాల కవిత నాగరాజు,మున్సిపల్ చైర్మన్ వనపర్తి శిరీష లక్ష్మీనారాయణ, కోదాడ మున్సిపల్ కౌన్సిలర్స్ గుండపనేని పద్మ నాగేశ్వరావు, సుశీల రాజు,పెండేం వెంకటేశ్వర్లు, బేతవోలు సర్పంచి వట్టికూటి చంద్రకళ నాగయ్య, కోదాడ మండలం మాజీ జడ్పిటిసి గరినె కోటేశ్వరరావు, చిలుకూరు మండలం మాజీ ఎంపీపీ టి రామయ్య, బిఆర్ఎస్ పార్టీ కోదాడ మండల మాజీ అధ్యక్షులు భాషబోయిన భాస్కర్ రావు,దండ వీరభద్రం, నడిగూడెం మండల వైస్ ఎంపీపీ బడేటి వెంకటేశ్వర్లు, నారాయణపురం, చిలుకూరు మాజీ జెడ్పిటిసి పుల్లూరు అచ్చయ్య, పిఎసిఎస్ మాజీ చైర్మన్ రామిరెడ్డి, సుదర్శన్ రెడ్డి, చిమిర్యాల గ్రామ మాజీ సర్పంచ్ శ్రీకాంత్, సుధాకర్ రెడ్డి, రావి రవి, మండవ సైదులు, ఎంపిటిసిలు వట్టికూటి ధన మూర్తి, సైదా బాబు, ఎంపిటిసి మద్ది పద్మ వెంకట రెడ్డి, ఒక్కవంతుల విజయ్ కుమార్, గొండ్రియాల మాజీ సర్పంచ్ వెంకటేశ్వరరావు, కర్మాయలగూడెంగూడెం సర్పంచ్ నూకల యుగంధర్ రెడ్డి, కాసాని వెంకన్న, పాండవుల కృష్ణ, షేక్ హసన్ అలీ తదితర పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## దశాబ్ది ఉత్సవాల పేరుతో ప్రజల సొమ్ము దుర్వినియోగం

- ప్రజాధనాన్ని దుబారా చేయడం ఓట్ల కోసం వేసే గాలమే
- ఉత్సవాల పేరుతో దుబారా ఖర్చును వెంటనే ఆపాలి
- ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పి జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ



కోదాడ, జూన్ 10, మనం న్యూస్ : ప్రజాధనం అత్యంత నిరుపేదల సంక్షేమానికి ఉపయోగించాలి తప్ప దశాబ్ది ఉత్సవాల పేరుతో జల్సాలకు,విందులు,వినోదాలకు ప్రభుత్వ సొమ్మును ఖర్చు చేయడం సరైనది కాదని ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్ పి జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ అన్నారు. శనివారం కోదాడ పట్టణంలోని స్థానిక ఎమ్మెస్ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఉత్సవాల పేరుతో చేస్తున్న ఖర్చును అనాథ పిల్లల సంక్షేమానికి వెచ్చించాలన్నారు. దుబారా ఖర్చులు ఆపేసి వికలాంగులు,వృద్ధులు,వితంతువులు,ఒంటరి మహిళలకు ఇచ్చే సామాజిక పెన్షన్లు అన్నింటిని 6 వేలకు పెంచాలన్నారు. ఎన్నికలకు ముందు ప్రజాధనాన్ని ఉత్సవాల పేరుతో దుబారా చేయడం ఓట్ల కోసం వేసే గాలమేనాని అన్నారు. రాష్ట్రంలో తల్లిదండ్రులు లేని అనాథ పిల్లలకు ప్రభుత్వమే తల్లిదండ్రులుగా ఉంటుందని ముఖ్యమంత్రి కేసీఆర్ చెప్పి తొమ్మిది ఏండ్లు అవుతుందన్నారు.నేడు అనాధాశ్రమాల్లో దాతలు సహకరించిన రోజు తింటూ లేని రోజు పస్తులు ఉంటూ అనాధలు దుర్భర జీవితాన్ని గడుపుతున్నారని తెలిపారు. రెండున్నర లక్షల కోట్ల బడ్జెట్లో కెసిఆర్, కేటీఆర్, మంత్రి మండలి అనాధలకు ఇచ్చిన హామీలు అడ్రస్ లేకుండా పోయాయని అన్నారు. హామీలు అమలు చేయనందుకు నిరసనగా జూన్ 23న అన్ని జిల్లా కేంద్రాల్లో దీక్షలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఎంఎస్పి కోదాడ నియోజకవర్గ ఇంచార్జ్ ఏపూరి రాజు మాదిగ,ఎంఎస్పి రాష్ట్ర నాయకులు యలమర్తి రాము,ఎంఈఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కత్తి వెంకటేశ్వర్లు మాదిగ,వీహెచ్ పి యస్ జాతీయ నాయకులు కర్ల విజయరావు, బొడ్డు కుటుంబరావు,పులి నాగేశ్వరరావు,కొలిక పంగు ఉపేందర్, పందింటి నవీన్, చేకూరి రమేష్,పాతకోట్ల ప్రకాష్,పులి వెంకటేశ్వర్లు, ఏపూరి పర్వతాలు,అన్నేపంగు బచ్చయ్య,మాదాసు బాబు, పచ్చిగొల్ల శ్రీకాంత్,కొత్తపల్లి అంజయ్య,లంజపల్లి శ్రీను,మీసాల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## జూన్ 14న వైద్య, ఆరోగ్య దినోత్సవం విజయవంతం చేయాలి

- డిప్యూటీ డిఎంహెచ్‌వో డా. నిరంజన్



హుజూర్‌నగర్, జూన్ 10, మనం న్యూస్ : తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా జూన్ 14న వైద్య, ఆరోగ్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని డిప్యూటీ డిఎంహెచ్‌వో డా. నిరంజన్ కోరారు. పట్టణంలోని ఏరియా ఆసుపత్రిలో శనివారం నిర్వహించిన సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.... వైద్య, ఆరోగ్య శాఖ ద్వారా అందిస్తున్న సేవలు, విశిష్ట సేవలందించిన వైద్యులకు, సిబ్బందికి పురస్కారం, పీహెచ్‌సీ కేంద్రంలో సాధించిన ప్రగతి తదితర అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలని సూచించారు. 14న జరిగే వైద్య, ఆరోగ్య దినోత్సవ వేడుకల్లో వైద్యసిబ్బంది ప్రజాప్రతినిధులు, ప్రజలు భాగస్వాములు అయితే చూడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రొగ్రాం అధికారి డా. సాహితి, ఏరియా ఆసుపత్రి సూపరెండెంట్ డా. కరణ్‌కుమార్, మండల వైద్యాధికారులు డా. సన, డా. సుధాకర్‌నాయక్, డా. నాగిణి, డా. వేణుగోపాల్, డా. నరేష్, డా. జగదీశ్వర్, వైద్య సిబ్బంది, ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఘనంగా సుపరిపాలన దినోత్సవ వేడుకలు



గరిడేపల్లి, జూన్ 10, మనం న్యూస్ : తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండల పరిధిలోని కట్టవారి గూడెంలో గ్రామంలో నూతనంగా ఏర్పాటు అయిన గ్రామ పంచాయితీ పరిధిలో సుపరిపాలన దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఉపసర్పంచ్ గందె ఉపేందర్‌రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామంలో జరిగిన అభివృద్ధి, ప్రగతి, సంక్షేమ పథకాలు తదితర అంశాలపై ప్రజలకు అవగాహణ కల్పించి ర్యాలీ నిర్వహించారు. పంచాయితీ కార్యదర్శి మన్సూర్‌అలీ, కో ఆప్షన్ సభ్యులు పఠాన్ ఖాదర్, రాయిరాళ్ళ జ్యోతి, బీఆర్ఎస్ నాయ కులు గందె వినోద, చంద్రశేఖర్, మీసాల సైదులు, వీరబాబు, లక్ష్మయ్య, ఆశకార్యకర్తలు మీసాల అరుణ,గ్రామస్తులు పాల్గొన్నారు.

## జనచైతన్య ట్రస్ట్ ఆధ్వర్యంలో రక్తదానం

హుజూర్‌నగర్,జూన్10,మనంన్యూస్: పట్టణంలోని విష్ణు ఆసుపత్రిలో మహిళ గర్భసంచి ఆపరేషన్‌కు ఓ పాజిటీవ్ రక్తం అత్యవసరం కాగా శనివారం జనచైతన్య ట్రస్ట్ నిర్వహకులు వంశీ, పారా సాయి, శివశంకర్‌లకు తెలుపగా తక్షణమే స్పందించి బ్లెడ్‌డోనర్ టీచర్ సులువ శ్రీనివాస్‌తో మాట్లాడి హస్పిటల్ వద్దకు వెళ్ళి ఓ పాజిటివ్ రక్తదానం చేయడం జరిగింది. జనచైతన్య ట్రస్ట్ తరుపున రక్తదానం చేయడం పట్ల ట్రస్ట్ సభ్యులు శ్రీనివాస్‌ను అభినందించారు. ఈ సందర్భంగా జనచైతన్య ట్రస్ట్ వ్యవస్థాపకులు పినపారాళ్ళ వంశీ మాట్లాడుతూ... రక్తదానం ప్రాణదానంతో సమానామని, ప్రతివ్యక్తి సంవత్సరానికి 3సార్లు రక్తదానం చేయవచ్చు అన్నారు. రక్తం అవసరం ఉన్న వారికి జనచైతన్య బ్లడ్ డోనేషన్ టీం అన్ని వేళల అందుబాటులో ఉంటుందని తెలిపారు. ప్రతిఒక్కరూ రక్తందానం చేయాలని కోరారు.

## ఘనంగా సుపరిపాలన దినోత్సవం



హాలియా, జూన్ 10(మనం న్యూస్) : తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల సందర్భంగా శనివారం పురపాలక సంఘం హాలియా ఆధ్వర్యంలో సుపరిపాలన దినోత్సవం జరుపుకోవడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన నాగార్జునసాగర్ శాసన సభ్యులు నోముల భగత్ కుమార్ మాట్లాడుతూ... పరిపాలన వికేంద్రీకరణలో భాగంగా కొత్త మున్సిపాలిటీలు ఏర్పాటు కావడం వలన ప్రజలకు పరిపాలన సౌలభ్యం జరిగినది . హాలియా మున్సిపాలిటీ ఏర్పడిన తర్వాత మున్సిపాలిటీ పరిధిలో సుమారు 50 కోట్ల రూపాయలతో మున్సిపాలిటీ అభివృద్ధి పనులు చేయడం జరుగుతుంది. అని గౌరవ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్ గారు ప్రసంగించినారు. ప్రసంగించిన తర్వాత గౌరవ చైర్ పర్సన్, వైస్ చైర్మన్, గౌరవ సభ్యులకు, కో ఆప్షన్ సభ్యులకు, సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో మాజి ఆప్కాబ్ చైర్మన్ ఎడవెల్లి విజయేందర్ రెడ్డి గారు,పుర ప్రముకులు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజాప్రతినిధుల ర్యాలీ



చింతలపాలెం, జూన్ 10 (మనం న్యూస్): తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా సుపరిపాలన దినోత్సవ సందర్భంగా మండల ప్రజా పరిషత్ కార్యాలయం చింతలపాలెం నందు అధికారులు , ప్రజా ప్రతనిధులు ర్యాలీ నిర్వహించి తదనంతరం కార్యాలయం నందు సమావేశము ఏర్పాటు చేసుకొని సమావేశములో సుపరిపాలన దినోత్సవ విశేషాలను చర్చించుకొవటం జరిగింది. ఇట్టి కార్యక్రమములో అద్యక్షులు కె.వెంకట రెడ్డి, ఉపాద్యక్షులు శ్రీ. పి. శ్రీనివాస రావు, ఎంపీడీవో జె. శ్రీనివాస రెడ్డి, తహాశీల్దార్ శ్రీ. వాజిద్ అలీ, ళ్కశ్రీ. యన్. శ్రీనివాస రావు, ఎంపిటీసీలులు, సర్పంచ్‌లు , పంచాయతీ కార్యదర్శులు, ఆశా కార్యకర్తలు, ఆూకలు, అంగన్ వాడి టీచర్లు, సెర్ఫ్ అధికారులు పాల్గొన్నారు.

## తలసాని శ్రీనివాస్ యాదవ్ దిష్టిబొమ్మ దహనం



నకిరేకల్, జూన్ 10,(మనం న్యూస్): నకిరేకల్ మండలంలోని గొర్రెల పంపిణీలో బాగంగా నల్లగొండకి విచ్చేసిన తలసాని శ్రీనివాస్ యాదవ్ ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మీద అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు నిరసనగా నకిరేకల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండా జలంధర్ రెడ్డి ఆధ్వర్యం లో తలసాని శ్రీనివాస్ యాదవ్ దిష్టి బొమ్మ దహనం చేసి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో మాజీ వార్డ్ మెంబర్ గునగంటి రాజు,ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కొత్తపల్లి సైదులు,యూత్ కాంగ్రెస్ నాయకులు ముద్ధం విజయ్,జ్యోతి బసు, సమ్మెట నాగరాజు, సతీష్, రవి, లోకేష్, చందు, ప్రమోద్, సైదులు, శివ, నాగరాజు, బాబురావు, ఆనంద్, సురేష్,మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి కేటిఆర్‌ను కలిసిన ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



నకిరేకల్, జూన్ 10,(మనం న్యూస్):తెలంగాణ రాష్ట్ర పురపాలక శాఖామాత్యులు కల్వకుంట్ల తారక రామారావుని హైదరాబాద్ లో నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా చిట్యాల, నకిరేకల్ మున్సిపాలిటీలోనీ పలు పెండింగ్ పనులను పూర్తి చేసేందుకు నిధులు మంజూరు చెయ్యాలని కోరారు.

## ఘనంగా రావుల జన్మదిన వేడుకలు



కరీంనగర్, జూన్ 10 (మనం న్యూస్): తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర్‌రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం తెలుగుదేశం పార్టీ కరీంనగర్ పార్లమెంట్ కార్యాలయంలో టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిశీలకులు వంచ శ్రీనివాస్ రెడ్డి, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు పర్లపల్లి రవీందర్‌లు కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం పర్లపల్లి రవీందర్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ పూర్వవైభవానికి, ప్రజా సమస్యల పరిష్కా రానికి రావుల చంద్రశేఖర్‌రెడ్డి చేస్తున్న కృషి భావితరాలకు ఆదర్శమని పేర్కొన్నారు. వంచ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ సమస్యలపై పరిపూర్ణ అవగాహన కలిగి ఉండటమే కాకుండా ప్రతి అంశంపై అనర్గళంగా మాట్లాడగలిగే మంచి వక్త రావుల అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత మాజీ అధికార ప్రతినిధి నందాల శివచంద్రప్రసాద్, కార్యనిర్వాహక మాజీ కార్యదర్శి రొడ్డ శ్రీధర్, బిసి సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సాయిల్ల రాజమల్లయ్య, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు మనోహర్ పటేల్, రాజేశ్, చిరంజీవి, హరి తదితరులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డెవ్‌లో పట్టుబడితే కఠిన చర్యలు

- సిఐ అనిల్ కుమార్



సిరిసిల్ల టౌన్, జూన్ 10 (మనం న్యూస్): డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోనున్నట్లు సిరిసిల్ల టౌన్ సిఐ అనిల్ కుమార్ హెచ్చరించారు. గత రెండు నెలల్లో నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులో పట్టుబడిన 120 మందిని లోక్ అదాలత్‌లో భాగంగా శనివారం కోర్టులో హాజరు పర్చగా, న్యాయస్థానం వారికి జరిమానా విధించింది. అనంతరం సిరిసిల్ల టౌన్ పోలీస్ స్టేషన్‌లో ట్రాఫిక్ ఎస్ఐ రాజుతో కలిసి వారికి కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల అనేక ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయన్నారు. ఎక్కువ శాతం రోడ్డు ప్రమాదాలు మద్యం సేవించిన వాహనాలు నడిపిన వారి వల్లనే చోటుచేసుకుంటున్నాయని తెలిపారు. ట్రాఫిక్ నియమ నిబంధనలు ఉల్లంఘించిన వారి పట్ల ఉపేక్షించేది లేదని, చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. అనంతరం ఇంకెప్పుడు మద్యం సేవించి వాహనాలు నడపమని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ కానిస్టేబుల్ స్వామి, సిబ్బంది పాల్గొన్నారు.

## హోంగార్డుకు ఆత్మీయ వీడ్కోలు



సిరిసిల్ల, జూన్ 10 (మనం న్యూస్): రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీస్ శాఖలో హోంగార్డుగా గత 33 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తూ శనివారం పదవి విరమణ పొందుతున్న ఎన్.సత్యనారాయణను ఎస్పీ అఖిల్ మహాజన్ పూలమాలవేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు ఉద్యోగ నిర్వహణలో అంకిత భావంతో పనిచేసి అందరి మన్ననలను పొందారన్నారు. సుధీర్ఘకాలంగా విధులు నిర్వహించి పదవీ విరమణ చేసిన సేవను మరువమని, ఎలాంటి సమస్య వచ్చిన తనను సంప్రదించవచ్చన్నారు. ఈ సందర్భంగా వెల్ఫేర్ ఫండ్ నుండి ఆర్థిక సహాయంగా 10వేల రూపాయల విలువ చేసే చెక్కును అందించారు.ఈ కార్యక్రమంలో హోంగార్డు ఆర్ఐ యాదగిరి, హెడ్ కానిస్టేబుల్ రవీందర్, దేవరాజు పాల్గొన్నారు.

## ఘనంగా కవ్వంపల్లి జన్మదిన వేడుకలు



ఇల్లంతకుంట, జూన్ 10 (మనం న్యూస్): జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ జన్మదిన వేడుకలను స్థానిక బస్టాండ్ ఆవరణలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు అంతగిరి వినయ్ కుమార్, మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు పసుల వెంకటి, అంతగిరి బాలపోచయ్య, సీనియర్ నాయకులు ఒగ్గు రమేష్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు రాజేశం, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఎర్రోజు సంతోష్, ప్రధాన కార్యదర్శి కుంటల శేఖర్, ఎస్సీ సెల్ జిల్లా నాయకులు బడుగు లింగం, గైని శ్రీనివాస్, దూస రాజు, వడ్డే శ్రీనివాస్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, అశోక్, హరీష్, సంపత్ రెడ్డి, మండల మహిళ అధ్యక్షురాలు సత్యరెడ్డి, తిరుపతి రెడ్డి, శివరెడ్డి, రాజేశ్వరి, దాసు, శ్రీనివాస్, వివిధ గ్రామ శాఖల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## సుపరిపాలన సౌరభాలు

# ప్రతి గడపకు చేరుతున్నాయి

- వేములవాడ శాసన సభ్యులు రమేష్ బాబు



సిరిసిల్ల టౌన్, జూన్ 10 (మనం న్యూస్): స్వయంపాలనలో సుపరిపాలనా సౌరభాలను సమాజంలోని ప్రతి గడపకూ చేరేలా కెసిఆర్ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని వేములవాడ శాసన సభ్యులు చెన్నమనేని రమేష్ బాబు అన్నారు. శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్‌లో తెలంగాణ సుపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ ఆయన మాట్లాడుతూ స్వరాష్ట్ర సాధన సమయంలోనే కెసిఆర్ తెలంగాణలో ప్రధానంగా మూడు స్తంభాలపై రాష్ట్ర పాలన ఉండాలని భావించారని గుర్తు చేశారు. అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలన ఈ మూడింటి వల్లే రాష్ట్రం ఆశించిన లక్ష్యాలను సాధించవచ్చని భావించారని తెలిపారు. అభివృద్ధికి చిన్న రాష్ట్రాల ఏర్పాటు పరిష్కారమని దశాబ్దాలుగా పోరాటం చేసిన కాకతీయ యూనివర్సిటీ ఆచార్యులు ప్రొఫెసర్ జయశంకర్, కొత్త రాష్ట్రాల ఏర్పాటుకు రాజ్యాంగంలోనే మార్గం సుగమం చేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాటలో నడిచి దశాబ్దాల స్వరాష్ట్ర ఆకాంక్షను నెరవేర్చుకున్నామని ఆయన తెలిపారు. రాజకీయ అవకాశాన్ని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు అందిపుచ్చుకొని కొత్త రాష్ట్రం తెలంగాణలో కొత్త చట్టాలతో పాటు, అన్ని కొత్తగా చేసుకుంటూ రాష్ట్రంకు కొత్త రూపు తెచ్చారని రమేష్‌బాబు కొనియాడారు. కొత్త రాష్ట్రం వస్తే ఏమొస్తుంది అన్నదానికి తెలంగాణ విజయగాథ నిలువెత్తు నిదర్శనంగా నిలబడిందన్నారు. స్వయం పాలనలో పారదర్శకత, బాధ్యతాయుత వైఖరి, సమత, కార్యసాధకత సామర్థ్యం, జవాబుదారీతనాలకు పెద్ద పీట వేసిన కెసిఆర్, సుపరిపాలన చేపట్టి ప్రభుత్వ పథకాలు ప్రతి గడపకు చేరేలా కృషి చేశారన్నారు. భవిష్యత్తులో ఎదురయ్యే సవాళ్లకు కూడా పరిష్కార మార్గాలను సుపరిపాలనలో చోటు దక్కిందన్నారు. సుపరిపాలన అంటే అధికారులకు మాత్రమే పరిమితమైన అంశమని కొందరు భావిస్తున్నారని పరిపాలన సంస్కరణలో రాజకీయవేతల పాత్ర ఎనలేనిదని ఆయన అన్నారు. ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు కలిస్తేనే ఫలితాలు వస్తాయని చెప్పారు. అధికారులు ఎప్పుడూ నష్టపోయిన బాధితుల వైపు ఉండాలన్నారు. కొత్త జిల్లాల ఏర్పాటు సమయంలో తమ అభిప్రాయాలను నిస్సంకోచంగా రాజకీయాలను పక్కన పెట్టి ఓపెన్ గా తెలియజేయాలని కెసిఆర్ శాసనసభ్యులకు స్పష్టం చేశారన్నారు. ఫలితంగానే ప్రజల ఆకాంక్షైన రాజన్న సిరిసిల్ల ఏర్పాటు విషయం ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లే, ఆదిశగా సక్సెస్ అయ్యామన్నారు. జిల్లా ప్రజా పరిషత్ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణా రాఘవ రెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు, అధికారులు కలిసికట్టుగా పని చేస్తేనే జిల్లా సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ప్రజలకు సుపరిపాలనను అందిస్తూ జిల్లాను అన్ని రంగాల్లో ముందంజలో నిలపాలని కోరారు. రాష్ట్ర పవర్ లూం,టెక్స్ టైల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మెన్ గూడూరి ప్రవీణ్ మాట్లాడుతూ అధికారులు ఉద్యోగుల సహకారం వల్లే తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ సేవలు, సులభంగా వేగంగా పొందగలుగుతున్నారన్నారు. సాధించిన ప్రగతితో స్ఫూర్తి పొందుతూ, ఉత్తేజితమై జిల్లా సమగ్ర అభివృద్ధికి అధికారులు, ఉద్యోగులు పునరకింతం కావాలని పిలుపునిచ్చారు. కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడుతూ భూమి చుట్టూ అల్లుకున్న సమస్యల కు శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం ధరణిని తెచ్చిందన్నారు.

ధరణితో భూలావాదేవీలు సులభంగా వేగంగా పరిష్కరించడంతో పాటు పారదర్శక , ట్యాంపరింగ్ కు అవకాశం లేని రికార్డుల నిర్వహణ ఉంటుందన్నారు. వివిధ కేటగిరీల కింద 37వేల భూ సమస్యలను జిల్లాలో ఆన్లైన్ విధానంలో పరిష్కరించామన్నారు. 9 మండలాలను 13 మండలాలుగా పునర్వ్యవస్థీకరణ చేసుకోవడంతోపాటు కొత్తగా వేములవాడను కూడా రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయడం వల్ల ప్రజలకు అనేక విధాలుగా మేలు జరిగిందన్నారు. కొత్తగా ఏర్పాటు చేసిన 56 గ్రామ పంచాయతీ ల వల్ల ప్రజాప్రతినిధుల సంఖ్య పెరగడంతో పూట ఆ మేరకు సేవలు పెరిగాయన్నారు. ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడు తూ దేశంలోనే ఫ్రెండ్లీ పోలీసింగ్ గా తెలంగాణ పోలీసులకు మంచి పేరు ఉందన్నారు. అలాగే పాస్‌పోర్ట్ వెరిఫికేషన్ లో తెలంగాణ ముందు ందన్నారు. ప్రభుత్వ సహకారం, పోలీసుల కృషివల్లే తెలంగాణలో శాంతి భద్రతలు బాగున్నాయన్నారు. సిరిసిల్ల మున్సిపల్ చైర్ పర్సన్ జిందంకళా చక్రపాణి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం స్వయంపాలనలో సుపరిపాలనకు పెద్దపీట వేసిందన్నారు. కొత్త జిల్లాలు మండలాలు గ్రామాల ఏర్పాటుతో ప్రజలకు పాలన చెరువ అయ్యిందన్నారు. వేములవాడ మున్సిపల్ చైర్పర్సన్ రామతీర్థం మాధవి మాట్లాడుతూ సుపరిపాలనలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన చట్టాలలో ప్రజాప్రతినిధులుగా భాగస్వామ్యం అవడం అదృష్టమన్నారు.

### ఆకట్టుకున్న సుపరిపాలన లఘు చిత్రం :

తెలంగాణ సుపరిపాలన దినోత్సవం పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా పౌరసంబంధాల అధికారి మామిండ్ల దశరథం, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి పిబి శ్రీనివాస చారిలు రూపొందించిన లఘు చిత్రం వీక్షకులను అమితంగా ఆకట్టుకుంది. స్వరాష్ట్రం సిద్ధించాక వివిధ రంగాల్లో ప్రభుత్వం చేపట్టిన సంస్కరణలు, కొత్త జిల్లాలు, మండలాలు, రెవెన్యూ డివిజన్లో ఏర్పాటు గురించి లఘు చిత్రంలో సవివరంగా తెలిపారు. కెమెరా,సాంకేతిక సహకారం దయానంద్ అందించగా, వీడియో ఎడిటింగ్ ఆనంద్ గుండెల్లి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదన కలెక్టర్లు బి సత్యప్రసాద్, ఎన్ ఖీమ్యా నాయక్ , జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు ఆత్మ శంకరయ్య, ఆర్డీఓ శ్రీనివాసరావు, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి పీబీ శ్రీనివాస చారి, రైతు బంధు సమితి అధ్యక్షులు ఆకునూరి శంకరయ్య, అన్ని ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు ఉద్యోగులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌కు ఓట్లతో బుద్ధి చెబుతాం

- సర్వాయిపాపన్న మోకు దెబ్బ గౌడ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు వీరస్వామి గౌడ్



జమ్మికుంట, జూన్ 10 (మనం న్యూస్): గీత వృత్తి దారుల సంక్షేమం పట్ల వివక్ష చూపిస్తోన్న సిఎం కెసిఆర్‌తో పాటు బిఆర్ఎస్ పార్టీకి రానున్న ఎన్నికల్లో తమ ఓట్లతో తగిన రీతిలో బుద్ధి చెబుతామని సర్వాయిపాపన్న మోకు దెబ్బ గౌడ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు జక్కె వీరస్వామి గౌడ్ అన్నారు. బిసి కుల వృత్తుల వారికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందిస్తామని చెప్పిన కెసిఆర్, మొత్తం 119 బిసి కులాల్లో కేవలం 14 కులాలను మాత్రమే చేర్చడం ఏంటని మండిపడ్డారు. శనివారం కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలంలోని తనుగుల ఎల్లమ్మతల్లి దేవాలయం ఆవరణలో గీత కార్మికులతో కలిసి ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతు తెలంగాణ రాష్ట ప్రభుత్వం గీత కార్మికులను ఆశపెట్టి మోసం చేస్తోందని విమర్శించారు.తొమ్మిది ఏళ్ళ కేసీఆర్ పాలనలో ఏ ఒక్క పథకం అమలుకు నోచుకోలేదని ఎక్స్‌గ్రేషియా విషయానికి వస్తే పదివేలు, చనిపోయిన వారి కుటుంబాలకు ఐదు లక్షలు అని ప్రకటించిన ప్రభుత్వం చావులు కోరుకుంటుందన్నారు. చెట్టుపై నుండి పడ్డ గీతా కార్మికులకు హాస్పిటల్ ఖర్చులకు పదిహేను వేల రూపాయలు, చనిపోతే ఇరువది ఐదు వేల రూపాయలు తాడి కార్పొరేషన్ ద్వారా ఇచ్చి చేతులు దులుపు కుంటుందన్నారు. వృత్తి పన్ను మాఫీ చేసామన్న ప్రభుత్వం 1860 రూపాయలు కట్టి చెట్టు కొట్టే జి.ఓ తెచ్చి గీతా కార్మికులకు గుండె కోత మిగిల్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. గీత కార్మికులకు తెలంగాణ వచ్చిన తరువాత గ్రూప్ లోన్లు ఇస్తామని బాహాటంగా ప్రచారం చేసుకొని మోసం చేసారని, గత ఐదు ఏళ్లుగా ద్విచక్రవాహనాలు ఇస్తామని ఇప్పటి వరకు అతీగతి లేదన్నారు. బ్రాందీ షాపులు, బెల్ట్ షాపులతో గీతా కార్మికుల పొట్ట మీద కొడుతున్న ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తోందని ఆయన విమర్శించారు. గౌడ సామాజిక వర్గాల వారికి బ్రాందీ షాపుల్లో 15 శాతం రిజర్వేషన్ వల్ల సామాన్య గీత కార్మికునికి ఒరిగేదేమి లేదన్నారు. బినామీ పేర్లతో డబ్బున్న దొరలే బ్రాందీషాపులు నడుపుతున్నారని, చెట్టుపై నుంచి పడ్డ గీతా కార్మికులకు సదరం టెంపరరీ సర్టిఫికెట్ లే తప్ప, చేతులు కాళ్ళు, నడుము విరిగి మంచాన పడ్డ వారికి పర్మినెంట్ సర్టిఫికెట్లు రాక నానా అవస్థలు పడుతున్నారన్నారు. ఇప్పుడు ఐదు లక్షల ఇన్సూరెన్స్ విషయంలో విధి విధానాలు ప్రకటించకుండా గీత కార్మికులను అయోమయానికి గురిచేస్తున్నారని వీరస్వామి గౌడ్ వ్యాఖ్యానించారు. నీరా ప్రాజెక్ట్ నెక్లెస్ రోడ్‌లో బాహాటంగా ఏర్పాటు చేసి ప్రచారం చేసుకోవటం తప్ప గ్రామీణ గీతకార్మికుని పరిస్థితి చాలా దారుణంగా ఉందన్నారు. హైదరాబాద్ లో గౌడభవనం ఊసే లేదని, కల్లు మండువల్లో రేకులషెడ్లు నిర్మించి ఇవ్వాలని ఎన్నిసార్లు చెప్పిన ప్రభుత్వం పెడ చెవిన పెడుతుందన్నారు. రాష్ట ప్రభుత్వం గీత కార్మికుల విషయంలో పునరాలోచించి 10 లక్షల రూపాయల గౌడ బంధు ప్రకటించక పోతే రాబోయే రోజుల్లో కేసీఆర్ కు తగిన విధంగా తమ ఓట్లతో బుద్ధి చెబుతామన్నారు. రాష్ట్రంలోని 119 నియోజకవర్గాలకు గాను 70 నియోజక వర్గాల్లో గౌడ సామాజిక వర్గం శాసించే స్థాయిలో ఉందన్న విషయం గుర్తుంచుకుని కెసిఆర్ ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని వీరస్వామిగౌడ్ సూచించారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా నాయకులు తాళ్లపెల్లి శంకరయ్య గౌడ్, గ్రామ గౌడ సంఘము అధ్యక్షులు గట్టు రామచందర్ గౌడ్, నాయకులు జక్కే రాజయ్యగౌడ్, జక్కే అశోక్ గౌడ్, పంజాల వీరయ్యగౌడ్, గీతా కార్మికులు పోశాల శ్రీనివాస్ గౌడ్, జక్కే శ్రీనివాస్ గౌడ్, జక్కే చంద్రమొగిలిగౌడ్, జక్కే షేరాలు గౌడ్, జక్కే సమ్మయ్య గౌడ్, గోపగోని సదయ్యగౌడ్, జక్కే రవిగౌడ్, జక్కే శ్రీనివాస్ గౌడ్, జక్కే సుమన్ గౌడ్. జక్కే స్వామిగౌడ్, శ్రీపతి మొగిలిగౌడ్, పంజాల శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పిజి ఎంట్రన్స్ టెస్ట్-2023లో

- ఉత్తమ ర్యాంకులు సాధించిన వాగేశ్వరి కళాశాల విద్యార్థులు



తిమ్మాపూర్, జూన్ 10 (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల కేంద్రం లోని వాగేశ్వరి ఇంజనీ రింగ్, ఫార్మసీ కళాశాలల విద్యార్థిని, విద్యార్థులు జేఎన్టీయూ హైదరా బా ద్ నిర్వహించిన పిజి ఇంజనీరింగ్, ఫార్మసీ ఎంట్రన్స్ టెస్ట్-2023లో రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి ర్యాంకులు సాధించారు. ఇటీవల వెల్లడించిన ఫలితాలలో హారిక 22వ ర్యాంకు, ఎం.వెంకటసాయి, లక్ష్మితన్మయి 292, సిహెచ్.చికిత 502, సామ సుల్తానా 726, కె.శ్రీవిద్య 878, సిహెచ్.వైశాలి 899, కె.అక్షిత 902, బి.లత 913, ఆఫ్రిన్ బేగమ్ 987వ ర్యాంకులు సాధించారు. శనివారం అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ర్యాంకులు సాధించిన వాగేశ్వరి కళాశాలల విద్యార్థిని, విద్యార్థు లను అభినందించారు. అనంతరం కళాశాల ప్రధాన కార్యదర్శి డాక్టర్ గండ్ర శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో ఉత్త మ ప్రతిభ కనబరిచి, మంచి ర్యాంకులను సాధించిన విద్యా ర్థులను ఆదర్శంగా తీసుకోవాలని, రాబోయే పరీక్షల్లో మరింత మంది విద్యార్థులు ప్రతిభ కనబరిచి, ఉత్తమ ర్యాంకులు సాధిం చాలని ఆశాభావం వ్యక్తం చేశారు. సంయు క్త కార్యదర్శి డాక్టర్ డి. శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్లు సిహెచ్ ప్రకాష్ రెడ్డి, వినోద్, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.శ్రీనివాస్ రెడ్డి, వివిధ విభా గాధిపతులు, అధ్యా పకులు, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగం అంటే అధికారం కాదు..బాధ్యత...

- అధికారులు చివరి లబ్ధిదారుని వరకు సేవలందించాలి..
- నూతన జిల్లాలు...మండలాలు, గ్రామాల ఏర్పాటుతో ప్రజా సమస్యలకు సత్వర పరిష్కారం..
- పల్లె ప్రగతి కార్యక్రమంతో గ్రామాల స్వరూపం మారింది
- జిల్లా కలెక్టర్ సంగీత సత్యనారాయణ



పెద్దపల్లి, జూన్ 10 (మనం ప్రతినిధి) : ప్రభుత్వ ఉద్యోగులది అధికారం కాదని, బాధ్యత అని గుర్తించి సేవలందించాలని జిల్లా కలెక్టర్ సంగీత సత్యనారాయణ అన్నారు. రాష్ట్ర ఆవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగం గా శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన తెలంగాణ సుపరిపాలన దినోత్సవం వేడుకలలో జిల్లా కలెక్టర్ సంగీత సత్యనారాయణ, అదనపు కలెక్టర్‌లు వి.లక్ష్మినారాయణ, కుమార్‌దీపక్, డీసీపీ వైభవ్ గైక్వాడ్‌లతో కలిసి పాల్గొన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన అనంతరం పరిపాలనా సౌలభ్యం కోసం రూపొం దించిన నూతన జిల్లాలు, రెవెన్యూ డివిజన్లు, మండలాలు, గ్రామ పంచాయతీలు, వివిధ శాఖలలో తీసుకొచ్చిన సంస్కరణలను వివరిస్తూ రూపొందించిన వీడియోను తిలకించారు. తెలంగాణ సుపరిపాలన దినోత్సవం సందర్భంగా పంచాయతీరాజ్ శాఖ, నీటి పారుదలశాఖ, మిషన్ భగీరథ, ఆర్ అండ్‌బి,విద్యుత్‌శాఖ, వ్యవసాయశాఖ, వైద్యారో గ్యశాఖ అధికారులు తమ శాఖలలో వచ్చిన మార్పులు, ప్రజలకు అందిస్తున్న సేవలు నివేదికలను చదివి వినిపించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల గడప వద్దకు ప్రభుత్వ పాలన, పథకా లను అందించేందుకు ప్రభుత్వం పరిపాలన సులభతరం చేసిందని, నూతన జిల్లాలు రెవెన్యూ డివిజన్లు, మండలాలు, గ్రామ పంచాయ తీలు, మున్సిపాలిటీలను ఏర్పాటు చేసిందన్నారు. పెద్దపల్లి నూతన జిల్లాను ఏర్పాటు చేయడంతో పాటు మన జిల్లాలో3 మండలాలు, 3 మున్సిపాలిటీలను, 65 గ్రామ పంచాయతీలను నూతనంగా ఏర్పాటు చేసుకున్నామని, నీటి పారుదలశాఖ, ఆర్‌అండ్‌బిశాఖ మొదలగు శాఖల లో సైతం పునర్వ్యవస్థీకరణ జరిగిందని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం వివిధ రకాల అనుమతులను సింగిల్ విండో ద్వారా అందించే పాలసీ లను రూపొందించిందని, పరిశ్రమల స్థాపనకు, భవనాలు నిర్మాణానికి అనేక అనుమతులు అవసరమయ్యేవని, ప్రస్తుతం టి.ఎస్.బీ పాస్ ద్వారా భవన నిర్మాణాలకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుంటే నిర్ధిష్ట సమయంలో వివిధ శాఖల నుంచి రావాల్సిన అనుమతులు సమన్వ యం చేసుకుంటూ అందిస్తున్నామని తెలిపారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో ఉద్యోగుఉ కీలక పాత్ర పోషించారని, మన రాష్ట్రంలో ప్రజలకు మరింత విస్తృతంగా సేవలు అందించేందుకు చిత్తశుద్ధితో కృషి చేయాలని, సమాజంలో ప్రజలకు సేవచేసే అమూల్యమైన అవకా శం మనకు లభించిందని దానిని సద్వినియోగం చేసుకోవాలని అన్నా రు. ప్రభుత్వ ఉద్యోగులంటే అధికారం కాదని బాధ్యత అని ప్రతి ఒక్క రూ గుర్తుంచుకోవాలని, చివరి లబ్ధిదారుడు వరకు సేవలు అందే దిశగా అధికారులు, సిబ్బంది చిత్తశుద్ధితో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. అదనపు కలెక్టర్ వి.లక్ష్మినారాయణ మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రంలో పరిపాలన వికేంద్రీకరణలో భాగంగా పెద్దపల్లి జిల్లా ఏర్పాటు చేయడం జరిగిందని, వ్యవసాయ శాఖ నీటిపారుదల శాఖ మొదలగు చాలా విభాగాలలో మార్పులు వచ్చాయని అన్నారు. ప్రభుత్వ అధికా రులు సిబ్బంది పేద ప్రజల కేంద్రంగా పనిచేయాలని, మన సొంత పని ఉంటే అధికారులు ఎలా స్పందించాలని కోరుకుంటామో అదేవిధంగా మన దగ్గరకు వచ్చిన దరఖాస్తుదారులకు మెరుగైన సేవలు అందించాలని అదనపు కలెక్టర్ సూచించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రంలో స్థానిక సంస్థలను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం నూతనంగా మున్సిపల్ చట్టం పంచాయతీరాజ్ చట్టాలను ప్రవేశ పెట్టిందని అన్నారు. స్థానిక సంస్థల పాలనలో ప్రజలను భాగస్వామ్యం చేసేందుకు వార్డ్ లేవెల్ కమిటీలను ఏర్పాటు చేసిందని అన్నారు. పట్టణాలు, గ్రామాలలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంస్కరణల కారణం గా మంచి మార్పులు వచ్చాయని అన్నారు. ఈకార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారులు వెంకటమాధవరావు, కె.వీర బ్రహ్మాచారి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీధర్, జిల్లా పంచాయతీ అధికారి చంద్ర మౌళి, ఈఈ ఆర్ అండ్ బి నర్సింహాచారి, మిషన్ భగీరథ ఈఈ, జిల్లా నీటి పారుదల శాఖ అధికారి, విద్యుత్‌శాఖ అధికారి, జిల్లా వ్యవసాయ అధికారి ఆది రెడ్డి, జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి, జిల్లా అధికారులు, ఎంపీడీవోలు, తహశీల్దార్లు, ప్రభుత్వ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సేవతోనే గుర్తింపు : కలెక్టర్ శశాంక



మహబూబాబాద్, జూన్ 10 (మనం ప్రతినిధి) : ప్రతి ఉద్యోగి తాను అంకిత భావంతో పని చేస్తూ ప్రజలకు నమ్మకం కలిగేలా సేవలందిస్తూ తన ప్రగతికి బాటలు వేసుకోవాలని జిల్లా కలెక్టర్ శశాంక తెలిపారు. శనివారం ఐడిఓసిలో ని కాన్ఫరెన్స్ హాల్లో రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని తెలంగాణ సుపరి పాలన దినోత్సవం కార్యక్రమాన్ని రెవెన్యూ శాఖ స్థానిక సంస్థలు ఘనంగా నిర్వహించాయి. వివిధ ప్రభుత్వ శాఖలు చేపట్టిన అభివృద్ధి ని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా జడ్జి చంద్రశేఖర్ ప్రసాద్ పాల్గొని మాట్లాడారు. ప్రజలకు సంతృప్తికరమైన సేవలు అందినప్పుడే ఉద్యోగి ప్రతిభ తెలుస్తుందన్నారు ఉద్యోగులు కూడా తనలో ఉన్న ప్రతిభను విజ్ఞానాన్ని జోడించి ప్రజలకు సేవలు అందించాలన్నారు తద్వారా ప్రజలకు ప్రభుత్వంపై నమ్మకం పెంచిన వారమవుతామని తెలియజేశారు.జిల్లా కలెక్టర్ శశాంక మాట్లాడుతూ ఉద్యోగంలో చేరినప్పుడే ఒక లక్ష్యంతో పని చేయాలని నిర్దేశించుకుంటామని ఆ లక్ష్యాల మేరకు కృషి చేస్తూ సాధించిన అనుభవాన్ని జోడించి ప్రజలకు సుపరి పాలన అందచేయాలన్నారు. ఎదుటివారి ఎదుగుదల కోరుకున్నప్పుడే అందులో మన ప్రగతి కూడా ముడిపడి ఉంటుందన్నారు.అందుకే ప్రభుత్వం ప్రజలకు అందించే సేవలకు ఒక నిర్దిష్ట సమయాన్ని కేటాయించిందని గడువులోగా పనులు చేసే విధంగా అధికారులకు ఆదేశాలు జారీ చేసి జవాబుదారితనాన్ని పెంచిందన్నారు. తెలంగాణ రాష్ట్రం 29వ రాష్ట్రంగా ఏర్పడడమే కాకుండా దేశంలో అన్ని రంగాలలో నెంబర్ వన్ స్థానాన్ని పొందింది అన్నారు.ప్రభుత్వ ఉద్యోగుల వద్దకు ప్రజలు వచ్చినప్పుడు ఎంత ఒత్తిడి ఉన్న ఓపికగా సమాధానం చెప్పడం నేర్చుకోవాలన్నారు ప్రజలతో సంబంధాలు నెలకొల్పుకుంటూ ముందుకు పోవాలని అప్పుడే మనపై ప్రజలకు గౌరవం పెరుగుతుందన్నారు.అందుకే తెలంగాణను దాశరథి కీర్తిస్తూ చెప్పిన నా తెలంగాణ కోటి రతనాల వీణ అని కలెక్టర్ గుర్తు చేశారు. జడ్పీ చైర్మన్ ఆంగోత్ బిందు మాట్లాడుతూ 9 మండలాలుగా ఉన్న మహబూబాబాద్ 16 మండలాలతో జిల్లా ఏర్పడిందని సుపరి పాలన అందించేందుకు మరో రెండు మండలాలను ఏర్పాటు చేసుకున్న తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు మరింత దగ్గర అవ్వాలని కార్యాలయాలన్నింటిని సమీకృత అధికారులు భవన సముదాయం పేరుతో ఒకే చోట నిర్మించి ప్రజలకు సేవలు అందిస్తున్నట్లు తెలియ చెప్పారు.మహబూబాబాద్ శాసనసభ్యులు బానోత్ శంకర్ నాయక్ మాట్లాడుతూ... అధికారులు అనుకుంటే సాధించినది ఏమీలేదని జవాబు దారితనం పెంచుకుంటూ ఆదర్శంగా పనిచేస్తే విలువతో పాటు గుర్తింపు లభిస్తాయి అన్నారు. మహబూబాబాద్ జిల్లాక ఏర్పడిన తర్వాత ఉద్యోగాలలో ఆరు శాతం రిజర్వేషన్లను 10 శాతం పెంచుకున్నామన్నారు. నిజాం చెరువు అభివృద్ధితో తన కల సాకారం చేసుకుంటానన్నారు. ఉద్యోగులు ఏదైనా సాధించ గలను అనే నమ్మకాన్ని కసి పట్టుదల పెంపొందించుకోవాలన్నారు. వైద్య సౌకర్యాలలో వంద పడకలు ఏరియా ఆసుపత్రిని మెడికల్ కళాశాల మంజూరు చేసుకుని 320 పడకలు తో సాధారణ ఆసుపత్రిగా అభివృద్ధి పరుచుకున్నామన్నారు నర్సింగ్ కళాశాల నిర్మించుకున్నామని ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేసుకున్నామన్నారు. గూడూరు మండలం నెలవంక గ్రామానికి రోడ్డు నిర్మిస్తామ న్నారు ఏ పనైనా మనసుపెట్టి పనిచేయాలని, అందులో నేను సాధించ గలను అనే నమ్మకం కసిగా కనిపించాలని అన్నారు. జిల్లాలో చాప్ల తండా, మల్యాల ఇస్లావత్ తండా సర్పంచులు సాధించిన విజయాలను తెలియజేస్తూ... అందుకు తోడ్పడు అందించిన అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం పల్లెల్లో అభివృద్ధిని ప్రజలు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నట్లు తెలియజేశారు స్మశానవాటికల అభివృద్ధి పల్లె ప్రకృతి వనాలు పారిశుద్ధ్యం మెరుగు స్వచ్ఛమైన త్రాగునీరు అందిస్తూ 100% మరుగుదొడ్ల సౌకర్యం కల్పించడం అభివృద్ధికి తార్కాణంగా పేర్కొన్నారు. క్రీడా ప్రాంగణాలు మన ఊరు మనబడి పథకంతో పాఠశాలల అభివృద్ధి ప్రత్యక్షంగా కనిపిస్తున్నట్లు తెలియజేశారు మా తండాల్లో మా రాజ్యం అనే కలను తెలంగాణ సాకారం చేసిందన్నారు. ఇంకుడు గుంతలు నిర్మించుకున్నామని గిరిజన తండాలు గ్రామపంచాయతీలుగా ఏర్పడడంతో రోడ్లు నిర్మించుకున్నామని చెప్పారు పుట్టిన దగ్గరి నుండి మరణించే వరకు అన్ని ధ్రువీకరణ పత్రాలు గ్రామపంచాయతీ నుండి అందించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు ఆన్లైన్ ద్వారా ప్రగతిని వేగవంతంగా చేపడుతున్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ చెన్నయ్య అదనపు కలెక్టర్లు స్థానిక సంస్థలు అభిలాష అభినవ్ రెవెన్యూ డేవిడ్ జిల్లా అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



తొర్రూరు, జూన్ 10 (మనం న్యూస్): 30 ఏళ్ల సుదీర్ఘ విరామం అనంతరం ఒకే పాఠశాలలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులందరూ ఒక్క చోట కలుసుకున్నారు. పాఠశాల జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. బాల్యంలో విడిపోయిన మిత్రులందరు ఒక్క చోట కలవడంతో వారి ఆనందానికి హద్దే లేకుండా పోయింది. శనివారం మండలంలోని దంతాలపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1991-1992 టెన్త్ బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం వైభవంగా నిర్వహించారు. మూడు దశాబ్దాల క్రితం విద్యాబుద్ధులు నేర్పిన గురువులను శాలువాలు పూలదండలతో సత్కరించారు.గురువులకు పాదపూజ చేసి గౌరవించారు. ఆశీస్సులు పొంది అనుభూతి చెందారు. తమ విద్యార్థులు ఉన్నత స్థాయిల్లో స్థిరపడ్డారని తెలుసుకున్న ఉపాధ్యాయులు ఆనందించారు. ఉపాధ్యాయులతో అనుబంధం, స్నేహితులతో చేసిన అల్లరి, తరగతి గదిలో పొందిన జ్ఞానం, పాఠశాలలోని అనుభవాలను ఒక్కొక్కటి గుర్తు చేసుకున్నారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా ఆడి పాడి సందడి చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బుధారపు శ్రీనివాస్ ,ఇన్చార్జి విష్ణువర్ధన్ రెడ్డి పాధ్యాయులు శర్మ ఇట్టి సోమిరెడ్డి, విజయ్ కుమార్ అంతి రెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి పూర్వ విద్యార్థులు తదితరులు చంద్రప్రకాష్ గంధం సీరి వెంకన్న రాకేష్ జొన్నలగడ్డ వెంకన్న అంకం సురేష్ సతీష్ కిరణ్ కుమార్ సంతోష్ శ్రీరాములు కొత్తపల్లి శ్రీనివాస్ వెంకన్న ఊర్మిళ రజిత మంగమ్మ కనకమహాలక్ష్మి రామ్ నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గంగిడి మనోహర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు



చండూర్, జూన్ 10 (మనం న్యూస్) : భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ప్రజా సంగ్రామ యాత్ర ప్రముఖ్ డాక్టర్ గంగిడి మనోహర్ రెడ్డి గారి పుట్టినరోజు సందర్భంగా చండూరు మున్సిపల్ కేంద్రంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. కేక్ కట్ చేసిన అనంతరం పండ్లు పంపిణీ చేశారు. పలువురు బిజెపి నాయకులు మాట్లాడుతూ పార్టీ అభివృద్ధే లక్ష్యంగా కార్యకర్తల కోసం పనిచేసే నిబద్ధత కలిగిన నాయకుడు మనోహర్ రెడ్డి గారని, పార్టీ సూచన మేరకు తన అసెంబ్లీ స్థానాన్ని సైతం త్యాగం చేసిన నిస్వార్థ నాయకుడని కొనియాడారు. అలాంటి నాయకుని ఆధ్వర్యంలో సంగ్రామ యాత్ర విజయవంతంగా కొనసాగుతోందని భవిష్యత్తులో ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏనుగు వెంకట్ రెడ్డి గారి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ పార్టీ అధ్యక్షులు అన్నెపర్తి యాదగిరి, జిల్లా కార్యవర్గ సభ్యులు కాసాల జనార్ధన్ రెడ్డి, యువమోర్చ రాష్ట్ర నాయకులు పిన్నింటి నరేందర్ రెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శులు నకిరెకంటి లింగస్వామి, ముదిగొండ ఆంజనేయులు, తడకమళ్ళ శ్రీధర్, పందుల సత్యం గౌడ్, యువమోర్చ అధ్యక్షులు సోమ శంకర్, మాదగోని స్వామి, సోషల్ మీడియా కో కన్వీనర్ కారింగు సాయి, గంజి విజయ్, రాపోలు జగదీష్, వీరేశం, శంకర్, ఇరిగి చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి బీఎల్ వర్మకు సన్మానం



తొర్రూరు, జూన్ 10 (మనం న్యూస్) : కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడి 9 ఏళ్లు పూర్తయిన సందర్భంగా బీజేపీ చేపట్టిన మహాజన్ సంపర్క అభియాన్‌లో బాగంగా శనివారం పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో బీజేపీ సంయుక్త మోర్చాల సమ్మేళనం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కేంద్ర ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి శాఖ మంత్రి బీఎల్ వర్మ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సమావేశానికి తొర్రూరు నుండి బీజేపీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలి వెళ్ళడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్ ఆధ్వర్యంలో బీజేపీ శ్రేణులు కేంద్ర మంత్రి వర్యులు బీఎల్ వర్మని శాలువా కప్పి సన్మానించడం జరిగింది. అనంతరం కేంద్ర మంత్రి వర్యులు బీఎల్ వర్మ మాట్లాడుతూ రాష్ట్రంలో కేసీఆర్ ప్రజా కంఠక పాలనకు చరమగీతం పాడి బీజేపీ నేతృత్వంలో పేదల ప్రభుత్వం ఏర్పాటు కావడం ఖాయమని అన్నారు. బీజేపీ కార్యకర్తలు కంకణబద్ధులై కఠోర శ్రమ చేసి రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు నియోజకవర్గ ఇన్చార్జి పెదగాని సోమయ్య, పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్, ఎస్సీ మోర్చ మహా బాద్ పార్లమెంట్ ఇంచార్జి అలిసేరి రవిబాబు, జిల్లా, మండల బాధ్యులు జలగం వెంకన్న, పైండ్ల రాజేష్, రాయపురం రాజ కుమార్, జలగం రవి, ఎస్.శ్రీనాథ్, కుమ్మరికుంట్ల శివ, పప్పుశెట్టి సంతోష్, భాస్కరాచారి, ఉదయ్, సుధాకర్, సంపత్, రాజు, నరేష్, ఉపేం దర్, సురేష్, రామచంద్రు, సాయి, లింగన్న, సందీప్, అశోక్,మణి, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ బీఆర్ఎస్

- సేవలను ప్రజలకు చేరువ చేయడమే అధికార పార్టీ లక్ష్యం
- మళ్లీ అధికార పార్టీనే గెలిపించాలి
- శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి



మిర్యాలగూడ టౌన్, జూన్ 10 (మనం న్యూస్) : సీఎం కేసీఆర్ పాలనలో రాష్ట్ర ప్రభుత్వం నూతన జిల్లాల, మండలా లు, గ్రామ పంచాయతీల ఏర్పాటుతో అన్ని వర్గాల ప్రజలకు పరిపాలన సేవలను చేరువ చేసి గణనీయమైన అభివృద్ధి సాధించిందని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. శనివారం మిర్యాలగూడ నియోజక వర్గములోని అడవిదేవులపల్లి మండల కేంద్రంలో పరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావుతో కలిసి ఆయన మాట్లాడారు. పరిపాలన సౌలభ్యం ఉమ్మడి నల్గొండ జిల్లాలో మూడు జిల్లాలు, ఆరు మండలాలు, ఆరు మున్సిపాలిటీలను, 349 గ్రామా పంచా యతీలను ఏర్పా టు చేసినట్లు గుర్తు చేసింద్రు. అభివృద్ధి పనుల కొనసాగింపుకు మళ్లీ అధికార పార్టీకే పట్టం కట్టాలన్నారు. ప్రతిపక్ష లీడర్ల మాయ మాటలు విని మోసపోతే రాష్ట్రం కుక్కలు చింపిన విస్తరి అవుతుందన్నారు. పరిపాలన సంక్షేమ పథకాల అమలు, అభి వృద్ధి పనులతో తెలంగాణ రాష్ట్రం ముందు వరసలో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ ఎంపీపీ బాలా జి నాయక్, జెడ్పీటీసీ సేవ్యా నాయక్, కొత్త మరెడ్డి, ఎంపీపీ కూరాకుల మంగమ్మ, ఎంపీడీవో షరీఫ్ తదితరులు ఉన్నారు.

# ఏజెన్సీ ఏరియాలో గౌడులకు బీసీ రుణ సౌకర్యం కల్పించాలి



- జూన్ 12 జరిగే భారీ ప్రదర్శనను జయప్రదం చేయడి

గార్ల జూన్ 10(మనం న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన బీసీ రుణ సౌకర్యాలలో గౌడులను కూడా చేర్చి బీసీ రుణ సౌకర్యం కల్పించి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఇన్సూరెన్స్ పథకం పెన్షన్స్ సౌకర్యం, సంక్షేమ పథకాలను కల్పించాలని గార్ల మండల కల్లు గీత కార్మిక సంఘం అధ్యక్షులు మండ రవి గౌడ్, కోల కుమార్ గౌడులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం నాడు ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏజెన్సీ ఏరియాలో ఉన్న కల్లుగీత కార్మికులను విస్మరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఏజెన్సీ ఏరియాలో ఉన్న గౌడులకు అన్ని రకాల సంక్షేమ పథకా లు వర్తింపజేయాలని కోరుతూ జూన్ 12న గార్లలో కల్లుగీత కార్మికులు ఆధ్వర్యంలో నిర్వంచే భారీ ప్రదర్శనలో గార్ల మండల గౌడులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో గార్ల కల్లుగీత కార్మిక సంఘం నాయకులు తోడేటి శ్రీనివాస్ గౌడ్, కత్తి సత్యం గౌడ్, తాళ్లపల్లి కృష్ణ గౌడ్, తోడేటి విజయ రాముడు గౌడ్, తోడేటి రవి గౌడ్, తోడేటి నాగరాజు గౌడ్ పాల్గొన్నారు.

# మాస్ లీడర్ మడత..

- వచ్చే ఎన్నికల్లో కీలకం కానున్న నేత....
- సస్పెండ్ చేసిన స్తబ్దతగానే ఉన్న గౌడ్..
- ముప్పై ఏళ్ళ సుధీర్ఘ అనుభవం ఉన్న నాయకుడు...
- త్వరలో తెరపైకి కి రానున్న ప్రజా నేత...

గార్ల, జూన్ 10(మనం న్యూస్): ఆయనకు యువత అంటే ఇష్టం. యూత్ కోసం ఏదైనా చేస్తాడు. యువతను ఉత్సాహపరిచేందుకు అనేక కార్యక్రమాలు చేపట్టిన సందర్భాలు కోకొల్లలూ. ఆయన దసరా ఉత్సవాలకు పెట్టింది పేరు. మైసూర్ తరహా ఉత్సవాలు నిర్వహించిన ఘనత ఆయనకె దక్కింది. సుదీర్ఘకాలంగా రాజకీయాల్లో కీలక పాత్ర పోషించాడు. ఇల్లందు మున్సిపల్ వైస్ చైర్మన్‌గా, ఆయన సతీమణి మడత రమాకు చైర్మన్‌గా చేసిన అనుభవం ఉంది. ఎన్నికలు సమీపిస్తుండడంతో మడతపై పలువురు గురి పెట్టారు. ఈ నేపథ్యంపై మనం ప్రత్యేక కథనం..

మడత వెంకట్ గౌడ్.. ఈ పేరంటూ తెలియని వారు లేరు. ఇల్లెందు నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజాధరణ ఉన్న నాయకుడు. గతంలో కోరం కనకయ్య గెలవడంలో కీలక పాత్ర పోషించాడు. గత మూడేళ్లుగా ప్రత్యక్ష రాజకీయాలకు దూరంగా ఉన్నాడు. ఇప్పుడు తిరిగి రంగ ప్రవేశం చేసేందుకు సిద్ధం అవుతున్నాడు. ఎన్నికలు సమీపిస్తుండడంతో రాజకీయ వేడి మొదలైంది. మడత రంగంలోకి దిగితే రాజకీయ ముఖ చిత్రాలు మారే అవకాశాలు ఉన్నాయి.

### చరిత్ర ఘనం....




మడత వెంకట్‌గౌడ్, మడత రమ

మడత వెంకట్ గౌడ్ 20 ఏళ్ల పాటు కాంగ్రెసులో కీలక పాత్ర పోషించాడు. సీఎం కేసీఆర్ సూచన మేరకు నాటి ఎమ్మెల్యే కోరం కనకయ్య మడతలిద్దరూ గులాబీ గూటికి చేరారు. 42 మంది స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి గులాబి తీర్థం పుచ్చుకున్నాడు. తదనంతరం రాజకీయ పరిణామాలు మారాయి. టిఆర్ఎస్ నుండి ఆయనను బహిష్కరించారు. రాజకీయ వేడిలో భాగంగా ఇండిపెండెంట్‌లుగా బరిలోకి దిగాల్సి వచ్చింది. 19 మంది అభ్యర్థులతో కలిసి ఎన్నికలకు దిగాడు. ఓటమి చవిచూసినప్పటికీ అభ్యర్థులకు వచ్చిన ఓట్లు పరిశీలిస్తే కేవలం రెండు వేల ఓట్ల తేడా మాత్రమే. 24 వార్డులలో పోటీచేసిన టిఆర్ఎస్‌కు మడతకు తేడా 2000 ఓట్లు మాత్రమే. అప్పటినుండి ప్రత్యక్ష రాజకీయాలకు దూరంగా ఉన్నాడు.

### స్తబ్దతగా ఉన్న నేత....

మున్సిపల్ ఎన్నికల తర్వాత మొట్టమొదటిగా సస్పెండ్ అయింది మడత వెంకట్ గౌడే. టిఆర్ఎస్ లో తన అనుచరులకు బి ఫామ్ లు ఇవ్వకపోవడం తదితర పరిణామాల అనంతరం ఇండిపెండెంట్ లాగా బరిలోకి దించాడు. ఆ తరువాత మడతను పార్టీ సస్పెండ్ చేసింది. సస్పెండ్ చేసినప్పటికీ స్తబ్దతగానే ఉన్నాడు. ఇప్పటి వరకు ఎటువంటి రాజకీయ నిర్ణయం తీసుకోలేదు. ఎన్నికలు సమీపిస్తునడంతో మడత అడుగులు ఎటువైపు వేస్తారు అనేది నియోజకవర్గ వ్యాప్తంగా చర్చనీయంగా మారింది. మడత తీసుకునే నిర్ణయం పట్ల చాలా మంది ఎదురుచూస్తున్నారు. ఆయన వెంట నడిచేందుకు అన్ని పార్టీల నాయకులు, కార్యకర్తలు సన్నద్ధమవుతున్నారు.

### మాస్ లీడర్‌గా గుర్తింపు..

మడత మాస్ లీడర్‌గా గుర్తింపు తెచ్చుకున్నాడు. 30 సంవత్సరాలు రాజకీయ అనుభవంలో ఎన్నో ఎత్తుపల్లాలు చవిచూశాడు. తన వెంట



గత సిఎం వైఎస్‌తో మడత వెంకట్‌గౌడ్



ప్రస్తుత సిఎం కేసీఆర్‌తో మడత వెంకట్‌గౌడ్

తిరిగే వారికి తన వంతు న్యాయం చేశాడు. రాజకీయంగా, మానవీయంగా ఆర్థికంగా అన్ని విధాలుగా చేయూతనిచ్చాడు. ఇల్లెందు మండలం పట్టణంలో బలమైన నేతగా ముద్రపడ్డాడు. నియోజకవర్గంలో కీలక నాయకులతో సత్సంబంధాలు కొనసాగిస్తున్నాడు. ఆయన తీసుకుపోయే రాజకీయ నిర్ణయం పట్ల నాయకులు, కార్యకర్తలు ఎదురుచూస్తున్నారు. 2018లో జరిగిన ఎన్నికల్లో ఇల్లెందు మండలం, పట్టణం నుండి టిఆర్ఎస్‌కు 12,500 మెజార్టీని చూపించాడు. ఇంతటి రాజకీయ అనుభవం ఉన్న నేతను ఎలా చేజిక్కించుకోవాలని బరిలో దిగే ఆశవాహులు ఎదురుచూస్తున్నారు.

### ఇంతకూ మడత దారేటు....?

మడత ఎటువంటి స్టెప్ వేస్తాడు అనేది అందరూ ఆలోచిస్తున్నారు. కాంగ్రెస్ లో ఉన్నప్పుడు ఎమ్మెల్సీ భట్టి విక్రమార్క్, మాజీ జడ్పీ చైర్మన్ గోనెలా విజయలక్ష్మి గెలుపులో కీలక పాత్ర పోషించాడు. 2014లో కోరం కనకయ్య గెలుపుకు ప్రధాన కారకుడు. ఇంత బలమైన నాయకుడు టిఆర్ఎస్‌కి వెళ్తాడా, సొంత గూడైన కాంగ్రెస్ కి వెళ్తాడా అనేది వేచి చూడాలి. ఈ రెండు కాకుండా వికసిస్తున్న కమలం పార్టీ మాస్ ఫాలోయింగ్ లీడర్లను అన్వేషిస్తుంది. మడతను గుర్తించి బిజెపిలోకి ఆహ్వానిస్తారా అనేది మరో నెలలో స్పష్టమవుతుంది. ఆయన తీసుకునే నిర్ణయం పట్ల అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# వేయి కిలోమీటర్లు ముగిసిన భట్టి పాదయాత్ర

- జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో సంబరాలు
- సీఎల్పీ లీడర్ మల్లు భట్టి విక్రమార్కకు అభినందనలు
- 25న ఖమ్మంలో ముగియనున్న పాదయాత్ర
- ఖమ్మం డిసీసీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్



ఖమ్మం, జూన్ 10(మనం బ్యూరో) : మధిర శాసన సభ సభ్యులు, సీఎల్పీ లీడర్ మల్లు భట్టి విక్రమార్క ఆదిలాబాద్ జిల్లా బోధ్ నియోజక వర్గం పిప్పిరి మండలం నుండి మొదలుపెట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర విజయవంతంగా వేయి కిలోమీటర్లు చేరుకుందని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో శనివారం పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కటింగ్ చేసుకొని విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాహుల్ గాంధీ జోడోయాత్ర స్ఫూర్తితో సీఎల్పీ లీడర్ మల్లు భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ పాదయాత్ర మొదలుపెట్టారని అన్నారు. ఖమ్మం జిల్లా వ్యక్తిగా సిఎల్పీ హోదాలో రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర చేయడం జిల్లాకే గర్వకారణమని అన్నారు. జిల్లా కాంగ్రెస్ కమిటీ తరపున భట్టి విక్రమార్కకు ప్రత్యేక అభినందనలను తెలిపారు. ఈ నెల 25 న ఖమ్మంలోని భారీ బహిరంగ సభతో పీపుల్స్ మార్చ్ పాదయాత్ర ముగుస్తుందని ప్రతి కార్యకర్త సభను విజయవంతం చేయడానికి కృషి చేయాలని కోరారు. అఖిల భారత కాంగ్రెస్ కమిటీ నాయకులు, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నాయకులు అతిరథ మహారథుల ఈ సభలో పాల్గొనున్నారని తెలిపారు. రాష్ట్ర ఆదివాసీ సంఘం అధ్యక్షులు బెల్లయ్య నాయక్ మాట్లాడుతూ..మల్లు భట్టి విక్రమార్క కు అభినందనలు తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్త గ్రామ పంచాయతీ లను ఏర్పాటు చేశామని గొప్పలు చెప్పడానికే తప్ప పంచాయతీ ల అభివృద్ధికి నయా పైసా ఖర్చు చేయలేదని ఆరోపించారు. రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని పంచాయతీలను ఆదివాసి తండాలను సుందరంగా తీర్చిదిద్దుకుంటామని అన్నారు. నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ మాట్లాడుతూ... భట్టి విక్రమార్క కు అభినందనలు తెలియజేశారు. బూత్ స్థాయిలో ఉమ్మడి జిల్లా 7 నియోజక వర్గాల్లో నాయకత్వ లక్షణాలను పెంపొందించే విధంగా లీడర్ షిప్ డెవలప్మెంట్ మిషన్ పేరుతో కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగుతుందని అన్నారు. ఎల్డిఎంలో భాగంగా ఎల్డీఎం రాష్ట్ర ఆదివాసీ అధ్యక్షులు బెల్లయ్య నాయక్ కమిటీ లు వేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లా ఆదివాసీ గిరిజన సంఘం అధ్యక్షుడు రాందాస్ నాయక్ మాట్లాడుతూ.. రాహుల్ గాంధీ స్ఫూర్తితో భట్టి విక్రమార్క పాదయాత్ర తో ప్రజా సమస్యల పై పోరాటం చేస్తున్నారని ఆయన పాదయాత్ర 1000 కిలోమీటర్లు చేరుకున్న సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం జిల్లా ఆదివాసీ గిరిజన సంఘం కాంగ్రెస్ అధ్యక్షులు రాందాస్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన గిరిజన ముఖ్య నాయకుల సమావేశంలో రాష్ట్ర ఆదివాసీ గిరిజన సంఘం అధ్యక్షుడు బెల్లయ్యా నాయక్ పాల్గొని లీడర్ షిప్ డెవలప్మెంట్ మిషన్ పై నాయకులకు దిశానిర్దేశం చేశారు. బూత్ స్థాయిలో తండాలో కమిటీలను ముమ్మరం చేయాలని సూచించారు. పార్టీ అభివృద్ధికి ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో అన్ని విధాల కృషి చేయాలని నాయకులకు పిలుపునిచ్చారు,. అదేవిధంగా ఆదివాసీ సంఘం లో పని చేయుటకు ఆసక్తి ఉన్న ఆదివాసి నాయకులు వారి బయోడేటా లను జిల్లా ఆదివాసీ అధ్యక్షులు మాలోత్ రాందాస్ నాయక్ కు అందజేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరావు, వడ్డే నారాయణరావు, పుచ్చకాయల వీరభద్రం, రాష్ట్ర ఎస్టి సెల్ నాయకులు బానోత్ రాజు నాయక్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు యడ్లపల్లి సంతోష్,జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు మొక్కా శేఖర్ గౌడ్,జిల్లా మైనారిటీ అధ్యక్షులు సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, జిల్లా ఎన్ఎస్యుఐ అధ్యక్షులు వేగినాటి ఉదయ్, మాజీ కార్పొరేటర్, ఏ బ్లాక్ అధ్యక్షులు బాలగంగాధర్ తిలక్, నగర కాంగ్రెస్ కార్పొరేటర్లు దుద్దుకూరి వెంకటేశ్వర్లు, లకావత్ సైదులు నాయక్, జిల్లా కాంగ్రెస్ నాయకులు మద్ది వీరారెడ్డి, వైరా ఎల్డిఎం ఆర్డినేటర్ మద్దినేని రమేష్, మాజీ జెడ్పీటిసి పసుపులేటి దేవేంద్రం, నల్లమల సత్యంబాబు, పొదిల హరినాథ్,పాలేటి నరసింహారావు,మల్లెల అజయ్, జిల్లా ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు గజ్జెల్లి వెంకన్న, వైరా మండల పట్టణ అధ్యక్షులు శీలం వెంకటనర్సిరెడ్డి,ఎదునూరి సీతారాములు, జిల్లా సోషల్ మీడియా కో ఆర్డినేటర్ పమ్మి అశోక్, ఖమ్మం నియోజకవర్గ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ఏలూరి రవి కుమార్ , భోజడ్ల సత్యనారాయణ,నగర ఓబీసీ ,సేవాదళ్,మైనారిటి, ఎస్టి సెల్స్ అధ్యక్షులు బాణాల లక్ష్మణ్, ఎస్కె అబ్బాస్ భాయ్,శంకర్ నాయక్, ఎస్డి గౌస్, తవిడబోయిన రవి, రామూర్తి నాయక్,కాళంగి కనకరాజు, వినోద్ ,బిక్షపతి రాథోడ్,రాంబాబు,మంగీలాల్ నాయక్,బండి నాగేశ్వరావు,రియాజ్,ముజాహిద్దీన్,వాసిమ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## సుంకర సుధాకర్ కుటుంబాన్ని పరామర్శించిన తమ్మినేని



వైరా టౌన్, జూన్ 10(మనం న్యూస్): వైరా పట్టణ కార్యదర్శి సుంకర సుధాకర్ కుటుంబాన్ని సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం శనివారం పరామర్శించారు. వైరా మండలం కొష్టాల గ్రామానికి చెందిన సుంకర సుధాకర్ కు 43 రోజుల క్రితం రోడ్డు ప్రమాదం వలన కాలుకు ఆపరేషన్ చేసి రాడ్డు వేయడంతో ఇంట్లో చికిత్స పొందుతున్నాడు. ఇంతలోనే అతని పెద్ద కుమారుడు పార్టీ సానుభూతిపరులు సుంకర శ్రీహర్ష (29) గత బుధవారం అర్ధరాత్రి గుండెపోటు రావటంతో అకస్మాత్తుగా మరణించారు. శనివారం సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం స్వయంగా కారు సెల్ఫ్ డ్రైవింగ్ చేసుకుంటూ వైరా మండలం కొష్టాల గ్రామంలోని సుంకర సుధాకర్ ఇంటికి వచ్చి తీవ్ర మనోవేదనలో ఉన్న కుటుంబాన్ని ఓదార్చారు. సంఘటనలు జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులకు ఆత్మస్థైర్యాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎం) కొణిజర్ల మండల కార్యదర్శి చెరుకుమల్లి కుటుంబరావు, సుంకర ఉదయ్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ మెగా లోక్ అదాలత్‌లో 966 కేసులు పరిష్కారం




మధిర, జూన్ 10(మనం న్యూస్): జాతీయ మెగా లోక్ అదాలత్‌లో భాగంగా మధిర అదనపు జూనియర్ సివిల్ జడ్జ్ టి కార్తీక్ రెడ్డి అధ్యక్షతన జరిగిన లోకదాలత్ బెంచ్ లో 966 కేసులు పరిష్కారం అయ్యాయి. వివరాలు ఇలా ఉన్నాయి. ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో13 క్రిమినల్ కేసులు, 15ఎక్సైజ్ కేసులు , ఎస్టిసి కేసులు 379 పరిష్కారం కాగా, 1,02,500 జరిమానా విధించారు. అదేవిధంగా అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు పరిధిలో 505 కేసులు పరిష్కారం కాగా 45 క్రిమినల్ కేసులు, 9 ఎక్సైజ్ కేసులు , ఎస్టిసి కేసులు 505 పరిష్కారం కాగా మొత్తం 1,35,500రూపాయలు జరిమానా విధించడం అయింది .ఈ సందర్భంగా న్యాయమూర్తి టి కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ కక్షిదారులు వ్యక్తిగత అహానికి పోకుండా సమాజంలో శాంతిగా జీవించడానికి గాను కేసులు రాజీ పడాల్సిందిగా వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు బి. పుల్లారావు, న్యాయవాదులు వాసంశెట్టి కోటేశ్వరరావు ,ఎన్ జనార్దన్ రావు, కె పూర్ణచంద్రరావు, టి వెంకట్రావు, కె విజయ్ కుమార్, జె రమేష్, పి శ్రీను పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ నాగలక్ష్మి ,భద్రయ్య, పోతుల కృష్ణారావు, యూనియన్ బ్యాంక్ మేనేజర్లు ,సీఐ మురళి, కోర్టు సిబ్బంది బి వెంకన్న, బి హనీషా ,సుధాకర్ ,ఎస్.దివి, శరత్,భావన,సరయు,వెంకటేశ్వర్లు,అనంతశర్మ తదితరులు పాల్గొన్నారు.

## తలసేమియా వ్యాధి నివారణకు సహకారం అందించిన జిల్లా కలెక్టర్



భద్రాచలం ,జూన్ 9( మనం న్యూస్ ) : భద్రాద్రికొత్తగూడెం జిల్లాలో గిరిజనులలో తలసీమియా, సికిల్ సెల్ అనీమియా రక్త హీనత వ్యాధి ఎక్కువగా ఉన్నదని, ఈ వ్యాధి నివారణకు, చికిత్స కొరకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ భద్రాచలం వారు, 20 పడకల తలసీమియా, సికిల్ సెల్ అనీమియా వార్డును బ్లడ్ బ్యాంకు లోని భాగంగా నిర్మానించవలెనని ప్రతిపాదించారు. ఈ భవన నిర్మాణం కోసం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సానుకూలంగా స్పందించారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షురాలు, గవర్నర్ తమిళ సై సౌందర్‌రాజన్‌కు ప్రతిపాదనలు పంపారు. మార్చి 22 న 20 లక్షలు, 2 వ దఫాగా ప్రస్తుతం 26 లక్షలు పూర్తిగా 46 లక్షల రూపాయలను గిరిజన సంక్షేమం నిధులు విడుదల చేసినారు. ఈ భవన నిర్మాణమును వెంటనే పూర్తి చేసి ఆరోగ్య శ్రీ పథకం లో జతపరిచి సికెల్ సెల్ అనీమియా, తలసీమియా రక్త హీనత వ్యాధి గ్రస్తులకు ఉచితంగా మందులు ఏ ర్పాటు చేసి, స్థానికంగా వైద్య సౌకర్యాలు విస్తృత పరుస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటి భద్రాచలం కార్యవర్గం, జిల్లా కలెక్టర్ ని కలిసి వారికీ అభినందనలు, ధన్యవాదులు తెలిపినారు. ఈ కార్యక్రమంలో ఐ ఆర్ సి ఎస్ జిల్లా కోర్డినేటర్ డాక్టర్ ఎస్ ఎల్. కాంతారావు వై. సూర్య నారాయణ, జి. రాజారెడ్డి, వై. భానుప్రసాద్, వి. కామేశ్వర రావు, ఆరుద్ర సత్యనారాయణ, రవి, బాబు తదితరులు పాల్గొన్నారు.

## సీఎల్పీ నేత బట్టి విక్రమార్క పాదయాత్రకు ప్రజాదరణ



అన్నపురెడ్డిపల్లి, జూన్ 10(మనం న్యూస్): మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్య క్షుడు వనమా గాం ధీ ఆధ్వర్యంలో సీఎ ల్పీ నేత బట్టి విక్ర మార్క పీపుల్స్ మార్చ్ 1000 కిలో మీటర్లు పాదయా త్ర పూర్తి చేసుకున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు సమక్షంలో కేక్ కట్ చేసి ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అదిలాబాదు నుండి ఖమ్మం వరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిరంకుశ పాలన వ్యతిరేకంగా, కాంగ్రెస్ పాలన ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకోవాలని మండుటెండలు, వర్షాలు సైతం లెక్కచేయకుండా పాదయాత్రను మొదలుపెట్టి ఇప్పటికీ 1000 కిలోమీటర్లు పూర్తి చేసుకొని, పాదయాత్రకు ప్రజాదరణ పెరిగిపోతుందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్య క్రమంలో ఇనుపనూరి జమలయ్య, చల్ల పుల్లయ్య, కాళోజి నర సిం హ, రాజు, బుచ్చమ్మ, మహేష్, ధర్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

# అరుణ వర్ణమైన కొత్తగూడెం

- నేడు సిపిఐ ప్రజాగర్జన
- హాజరుకానున్న జాతీయ కార్యదర్శి డి. రాజా
- కదలిరానున్న ఎర్రదండు





భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 10(మనం ప్రతినిధి) :కొత్తగూడెం పట్టణం అరుణ వర్ణాన్ని పొలముకుంది. ఎటు చూసినా ఎర్రజెండాల రెపరెపలే కనిపిస్తున్నాయి. భారీ ఫ్లెక్సీలు తోరణాలు కటౌట్లతో పట్టణాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించారు. భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో ఆదివారం ప్రజా గర్జన పేరిట భారీ బహిరంగ సభ నిర్వహించనున్నారు. లక్ష మంది సమీకరణ లక్ష్యంగా సాగుతున్న సభకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. నెలరోజులపాటు విస్తృత ప్రచారం నిర్వహించారు కొత్తగూడెం ప్రధాన కూడలిలను జెండాలు తోరణాలతో తీర్చిదిద్దారు. ప్రకాశం స్టేడియంలో భారీ వేదిక ఏర్పాటు చేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా నలుమూలల నుండి వచ్చే వాహనాల పార్కింగ్కు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ప్రజా గర్జన సభకు ప్రత్యేక రైలు ద్వారా సిపిఐ కార్యకర్తలు తరలిరానున్నారు. సింగరేణి ప్రభావిత ప్రాంతాలైన కరీంనగర్ వరంగల్ ఆదిలాబాద్ జిల్లాల నుండి వేలాదిగా కార్మికులు తరలివచ్చేందుకు ప్రత్యక్ష ఏర్పాట్లు చేశారు . పోడు ప్రభావిత ప్రాంతాల నుండి పోడు రైతులు పెద్ద సంఖ్యలో బహిరంగ సభకు హాజరుకానున్నారు, సంఘటిత అసంఘటిత రంగాల కార్మికులతో ఇప్పటికే సిపిఐ నేతలు సభలు సమావేశాలు నిర్వహించి ప్రజా గర్జన సభ ఆవశ్యకతను వివరించారు, బహిరంగ సభకు సంబంధించిన ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి ప్రధానంగా జన సమీకరణ చేయాలని నిర్ణయించారు. ఇందుకు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గ్రామ గ్రామాన సభలు సమావేశాలు జరిపి కొత్తగూడెం సభకు ప్రజలు భారీగా తరలివచ్చే విధంగా వాహనాలు ఏర్పాటు చేశారు, ఒక కొత్తగూడెం నియోజకవర్గం నుండి 25వేల కు పైగా ప్రజలను కదిలించేందుకు వాహనాలను సిద్ధం చేశారు, భద్రాచలం, పినపాక, ఇల్లందు, అశ్వరావుపేట నియోజకవర్గాల నుండి ప్రజలు పెద్ద సంఖ్యలో తరలిరన్నట్లు ఆ పార్టీ నేతలు తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా నుండి దాదాపు వెయ్యి వాహనాలను బహిరంగ సభ కోసం ఏర్పాటు చేయగా మరో వందకు పైగా ప్రైవేటు వాహనాల ద్వారా కార్యకర్తలు తరలివచ్చేందుకు ఏర్పాటు చేశారు, పార్టీకి బలమైన పునాది ఉన్న నల్గొండ వరంగల్ జిల్లాల నుండి కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరానున్నారు, జన సమీకరణలో భాగంగా గడిచిన నెల రోజులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు ప్రత్యేక దృష్టి సారించారు. ప్రధానంగా కొత్తగూడెం నియోజకవర్గం తో పాటు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గ్రామ గ్రామాన పర్యటన చేసి ప్రజా గర్జన సభ ఆవశ్యకతను వివరించి సభ జయప్రదానికి తరలిరావాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోటు ప్రసాద్ ఎస్ కే సాబీర్ బాషా బి అయోధ్య రావులపల్లి రాంప్రసాద్ మహమ్మద్ మౌలానా దండి సురేష్ తో పాటు ఆయా జిల్లాల రాష్ట్ర సమితి సభ్యులు జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రచారంలో పాల్గొన్నారు. ప్రజాగర్జన ప్రచారంలో భాగంగా అన్ని మండలాల్లోనూ సమావేశాలు, నియోజకవర్గం స్థాయిలో సదస్సులు నిర్వహించారు.

### హాజరుకానున్న డి రాజా

–భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో చాలా కాలం తర్వాత కొత్తగూడెం భారీ బహిరంగ సభను నిర్వహించనున్నారు. ఈ సభ చరిత్రలో నిలిచిపోయే విధంగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సభకు జాతీయ కార్యదర్శి డి రాజా తో పాటు సిపిఐ జాతీయ నాయకులు కే నారాయణ., హాజీజ్ పాషా, చాడ వెంకటరెడ్డి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, సీనియర్ నాయకులు పువ్వాడ నాగేశ్వర రావు, మాజీ శాసనసభ్యులు పల్లా వెంకటరెడ్డి, వాసిరెడ్డి సీతారామయ్య, ప్రముఖ వాదయకారులు గోరేటి వెంకన్న, వందేమాతరం శ్రీనివాస్ రావు, మిమిక్రీ రమేష్ తో పాటు తదితరులు హాజరుకానున్నారు.

# ఇసుక, మట్టి, రాయి అక్రమ తోలకాలు

- మోతే అనధికార ర్యాంపు నుండి టిప్పర్లతో భారీగా ఇసుక తోలకాలు
- కనీసం నెంబర్ ప్లేట్లు కూడా లేని టిప్పర్ల వాడకం
- తాళ్ల గొమ్మూరు గుట్టను సైతం మింగేస్తున్న అక్రమార్కులు





బూర్గంపాడు, జూన్ 10 (మనం న్యూస్): బూర్గంపాడు మండల పరిధిలోని తాళ్ల గొమ్మూరు గుట్ట నుండి ట్రాక్టర్లతో రాయిని అక్రమంగా రవాణా, మోతె అనధికారికా ఇసుక ర్యాంపు నుంచి ,ప్రతిరోజు రాత్రి పదుల సంఖ్యలో నంబర్ ప్లేట్లు లేని టిప్పర్ల ద్వారా వందల ట్రిప్పులు ఇసుకను తరలిస్తున్నారు. సంబంధింత అధికారులు పట్టించుకొక పోవడంతో మండలంలో ఇసుక, మట్టి మాఫియా పెట్రేడిపోతోంది. ఇంతకు మండలంలో సంబంధిత అధికారి వ్యవస్థ ఉన్నట్టా..? లేనట్టా..?అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న మాఫియా తిమింగలాలపై చర్యలెన్నడని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఎప్పుడు, ఎన్నడూ లేని విధంగా బూర్గంపాడు మండలంలో మోతే, తాళ్లగొమ్మూరు ఇసుక,మట్టి, రాయిని అక్రమంగా రవాణా చేస్తున్నా సంబంధిత అధికారులు మౌనం వహించడం పట్ల ప్రజల్లో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అధికారులకు మాఫియా నుంచి అందాల్సిన తాయిలాలు అందడం వలనే చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా రెవిన్యూ ,మైనింగ్, పోలీస్ శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు. తహశీల్దార్ వివరణ :అక్రమంగా ఇసుకు,మట్టి తౌలకలపై తహశీల్దార్ వివరణ కోరగా సోమవారం కార్యాలయానికి వచ్చిన తర్వాత వివరణ ఇస్తానని తెలిపారు.

## శ్రీ మడేలేశ్వరస్వామి సమేత సీతలమ్మ వారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

- పాల్గొన్న టీపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు



తిరుమలాయపాలెం, జూన్ 10 (మనం న్యూస్) : తిరుమలాయపాలెం గ్రామంలో ఆదివానం నిగిప శ్రీ మడేలేశ్వరస్వామి సమేత సీతలమ్మ వారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం కార్యక్రమంలో టీపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పండితులు శాలువాతో సత్కరించారు.. ఈ కార్యక్రమం లో కుసుమంచి మండల కాంగ్రెస్ నాయకులు మంకెన వాసు ఎన్ యస్ యు ఐ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు జి.మోహన్ పాలేరు నియోజకవర్గ సేవాదళ్ కన్వీనర్ నాగరాజు యూత్ కాంగ్రెస్ నాయకులు నాగరాజు శ్రీను మరియు తదితరులు పాల్గొన్నారు.

## హరిజన సొసైటీ రద్దు

- వ్యక్తిగత పట్టాలను అందజేసిన జెడ్పీ ఛైర్మన్ లింగాల కమల్ రాజు



మధిర, జూన్ 10 (మనం న్యూస్) : దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మధిర రైతు వేదికలో మాటూర్ పేట, మాటూర్ గ్రామాలకు చెందిన ఎస్సీ రైతుల హరిజన సొసైటీ రద్దుచేసి రైతులకు వ్యక్తిగత పట్టాలను నేరుగా లబ్ధిదారులకు జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కమల్ రాజు మాట్లాడుతూ ఏళ్ల తరబడి సాగు చేస్తూ పట్టాలు లేకుండా ఇబ్బంది పడుతున్న దీర్ఘకాలిక సమస్యకు పరిష్కారం చూపుతూ రైతులందరికీ శాశ్వత పట్టాలను అందజేయడం గర్వించదగ్గ విషయమని అన్నారు. ఇంతటి గొప్ప ఆలోచనతో పేద రైతులకు శాశ్వత పరిష్కారం చూపిన ముఖ్యమంత్రికి అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న అధికారులు,ప్రజాప్రతినిధులు బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు హాజరైనారు.

## తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన జి.కృష్ణ



మధిర, జూన్ 10 (మనం న్యూస్): మధిర తాసిల్దార్ రాంబాబు బదిలీపై ఖమ్మం వెళ్ళగా వారి స్థానంలో జి.కృష్ణ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఇంచార్జ్ తాసిల్దార్ గా రాజేష్ బాధ్యతలు నిర్వర్తించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ కృష్ణకు తహశీల్దార్ కార్యాలయం ఉద్యోగులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు.

# ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా సుపరిపాలన అందిస్తున్నాం

- చారిత్రాత్మకంగా ధాన్యాన్ని కొనుగోలు చేశాం
- కెటిఆర్ చేతుల మీదుగా 21న కేబుల్ బ్రిడ్జి ప్రారంభం
- మంత్రి గంగుల కమలాకర్



కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 10 (మనం న్యూస్): ఓట్లు వేసి గెలిపించిన ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా రాష్ట్ర వ్యాప్తంగా సుపరిపాలన అందిస్తున్నామని రాష్ట్ర బిసి సంక్షేమం, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ స్పష్టం చేశారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు, ప్రాంతాలకు సమాన ప్రాధాన్యతనిస్తూ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలుచేస్తున్నామన్నారు. నగరంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ చరిత్రలో లేని విధంగా రాష్ట్రంలో ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు తెలిపారు. నేటితో రాష్ట్ర వ్యాప్తంగా రైతుల నుంచి చారిత్రాత్మకంగా 62 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసిందని చెప్పారు. గత ఏడాది జూన్ 10వ తేదీ నాటికి కేవలం 14 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం మాత్రమే కొనుగోలు చేసినట్లు, ఈ ఏడాది కొనుగోళ్లు దాదాపు ఆరు రెట్లు పెరిగినట్లు తెలిపారు. 9 లక్షల 50 వేల మంది రైతుల నుంచి 12వేల 459 కోట్ల రూపాయల విలువ చేసే ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు మంత్రి వివరించారు. రైతుల ఖాతాల్లో ఆరు వేల కోట్ల రూపాయలను రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు, మిగతా రైతుల ఖాతాల్లో ఈ నెల 15వ తేదీలోగా డబ్బులు జమచేయనున్నట్లు తెలిపారు. ఈ నెల 16వ తేదీ వరకు కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లను నిలిపివేయనున్నట్లు గంగుల ప్రకటించారు.

## 21న కేబుల్ బ్రిడ్జి ప్రారంభం..

మంత్రి కెటిఆర్ చేతుల మీదుగా ఈ నెల 21వ తేదీన కరీంనగర్ సమీపంలోని తీగల వంతెన, పబ్లిక్ అడ్రసింగ్ సిస్టం, ట్రాఫిక్ సిగ్నల్స్, ఫ్రీ వైఫైలను ప్రారంభించనున్నట్లు మంత్రి గంగుల కమలాకర్ తెలిపారు. హైదరాబాద్‌లోని దుర్గం చెరువు కంటే కరీంనగర్‌లో ప్రారంభించనున్న కేబుల్ బ్రిడ్జి అధునాతనంగా ఉండనుందన్నారు. ఇక్కడ ఏర్పాటు చేయనున్న 10/30 అడుగుల స్క్రీన్లు ప్రత్యేక ఆకర్షణగా నిలువనున్నాయని తెలిపారు. అదే రోజు సాయంత్రం ఏడు గంటలకు లైటింగ్ సిస్టమ్, క్రాకర్ షో, లేజర్ షోతో పాటు బహిరంగ సభ నిర్వహించనున్నట్లు మంత్రి వివరించారు.



## వైభవంగా శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి ఆలయ వార్షికోత్సవ వేడుకలు

తిమ్మాపూర్, జూన్ 10 (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం అలుగునూర్ శ్రీ వెంకటేశ్వర కాలనీలోని శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయ 12వ వార్షికోత్సవ వేడుకలు శనివారం అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలోని శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి, శ్రీ రామసాయి, శ్రీ శివాలయం, శ్రీ ఆదిత్యాది నవగ్రహ దేవతలకు ప్రత్యేక పూజ అభిషేక కార్యక్రమాలు నిర్వ హించారు. అనంతరం వేద పండితులు తిరునగిరి చక్రధర్ స్వామి ఆధ్వర్యంలో హోమ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, కరీంనగర్ బిజెపి పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు, బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు దుర్శెట్టి సంపత్, నాయకులు సొల్లు అజయ్ వర్మ, వాసు, తిమ్మాపూర్ మండల అధ్యక్షుడు సుగుర్తి జగదీశ్వర చారి తదితరులు వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొని స్వామివార్లను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా తీర్థప్రసాద వితరణ, అన్నదానకార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు చిందం నరసయ్య, ప్రతినిధులు సల్ల రాజయ్య, గడప శేఖర్, బొంతల కళ్యాణ్ చంద్ర, సిరిపురం శ్రీనివాస్, సల్ల మల్లేశం, బండి కుమార్, మొగిలి, వకులాభరణం శ్రీనివాస్, ఐతం వెంకన్న, నారాయణ, చిందం అంజి, స్వరాజ్, బుట్టి వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ తల్లిని దర్శించుకున్న ఎమ్మెల్యే సతీష్‌కుమార్



చిగురుమామిడి, జూన్ 10 (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం బొమ్మనపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయాన్ని స్థానిక శాసనసభ్యులు ఒడితెల సతీష్‌కుమార్ శనివారం సందర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కొత్త వినీత శ్రీనివాస్ రెడ్డి, జడ్పిటిసి సభ్యులు గీకురు రవీందర్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు మామిడి అంజయ్య, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు పెనుకుల తిరుపతి, జిల్లా రైతు బంధు సభ్యులు సాంబార్ కొమురయ్య, ఎంపిటిసి సభ్యులు మిట్టపల్లి మల్లేశం, మండల ప్రచార కార్యదర్శి బెజ్జంకి రాంబాబు, గ్రామ రైతు సమన్వయ సభ్యులు శ్రీనివాస రెడ్డి, పెద్దమ్మ దేవాలయ కమిటీ చైర్మన్ మామిడి శ్రీనివాస్, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు మామిడి సంపత్, గ్రామ శాఖ అధ్యక్షులు కత్తుల రమేష్, మాజీ మండల అధ్యక్షులు రామోజీ కృష్ణమాచారి, యువ నాయకులు గంప మదన్ మోహన్, నాయకులు సదానందం, దరిపెల్లి శ్రీనివాస్, దరిపెల్లి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నాయకుల జన్మదినం సందర్భంగా పేదలకు అన్నదానం



జమ్మికుంట, జూన్ 10 (మనం న్యూస్): బిఆర్ఎస్ సీనియర్ నాయకులు దేశిని కోటి, 9వ వార్డు కౌన్సిలర్ పొనగంటి రాము, ప్రముఖ వ్యాపారి రామడుగు రవీందర్ రావుల జన్మదినం సందర్భంగా శనివారం వారి మిత్రులు జమ్మికుంట పట్టణంలోని బొమ్మల గుడి శివాలయంలో పేదలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు, వైస్ చైర్పర్సన్ దేశిని స్వప్న కోటి, రామడుగు రవీందర్ రావు, 9వ వార్డు కౌన్సిలర్ పొనగంటి రాము, కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.




## రాజీమార్గమే రాజమార్గం

- సీనియర్ సివిల్ జడ్జి నాగేశ్వర్‌రావు

హుజురాబాద్ రూరల్, జూన్ 10 (మనం న్యూస్): కేసుల పరిష్కారం విషయంలో రాజీ మార్గమే రాజ మార్గమని హుజురాబాద్ కోర్టు సీనియర్ సివిల్ జడ్జి డివి.నాగేశ్వరరావు అన్నారు. హుజురాబాద్ కోర్టు సముదాయంలో శనివారం జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ లోక్ అదాలత్‌లో 578 కేసులకు పరిష్కారం లభించినట్లు తెలిపారు. ఇందులో 567 క్రిమినల్ కేసులు, 11 బ్యాంకు కేసులు పరిష్కారమవడంతో పాటు 3.87 లక్షల రూపాయలు రికవరి అయినట్లు వివరించారు. కక్షిదారులు ఆవేశంతో కాకుండా ఆలోచనతో ఉన్నప్పుడే కేసులు పరిష్కారమవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి పి.అలేఖ్య, రెండవదనపు జూనియర్ సివిల్ జడ్జి జి.స్వాతి, లోక్ అదాలత్ సభ్యులు వై. అరుణ్ కుమార్, అడిషనల్ పిపిలు గాయత్రి, కె.శ్రీనివాసరెడ్డి, బ్యాంకు, పోలీస్, బిఎస్ఎన్ఎల్ శాఖల అధికారులు, సిబ్బంది, కక్షిదారులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల ఫించన్ల పెంపు గొప్ప నిర్ణయం

- ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్



హుజురాబాద్ రూరల్, జూన్ 10 (మనం న్యూస్): దివ్యాంగుల ఫించన్ వెయ్యి రూపాయలకు పెంచుతూ ముఖ్యమంత్రి గొప్ప నిర్ణయం తీసుకున్నారని రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్ అన్నారు. హుజురాబాద్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ దేశంలోనే ఏ రాష్ట్రంలో లేని విధంగా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్న ముఖ్యమంత్రి కెసిఆర్, తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు జరుపుకుంటున్న తరుణంలో దివ్యాంగులకు పెన్షన్ ను మరో వెయ్యి రూపాయలు పెంచడం గొప్ప నిర్ణయమన్నారు. శారీరక వైకల్యంతో బాధపడుతున్న దివ్యాంగులకు కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక భరోసాను కల్పిస్తున్నదని చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు,పెన్షన్లు ఈ దేశంలోని ఏ రాష్ట్రంలో కూడా ఇంత అద్భుతంగా అమలు కావడం లేదన్నారు. దివ్యాంగులు అందరితో సమానంగా ఎదగాలిఅన్నదే కెసిఆర్ లక్ష్యమని పేర్కొన్నారు.

## బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వాసుపత్రిలో పండ్ల పంపిణీ



సిరిసిల్ల, జూన్ 10 (మనం న్యూస్) : బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ జన్మదినం సందర్భంగా శనివారం స్థానిక ప్రభుత్వాసుపత్రిలో బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర కో-ఆర్డినేటర్ కంచర్ల రవి గౌడ్ ఆధ్వర్యంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం డివిజన్ ఇంచార్జి ఇల్లందుల ప్రకాష్, మండల అధ్యక్షుడు మట్టి నరేష్, నాయకులు ప్రశాంత్‌లు పాల్గొన్నారు.

## స్వామినాథన్ సిఫార్సులను ప్రభుత్వాలు అమలు చేయాలి

- ధాన్యం కొనుగోలులో కేసీఆర్ విఫలం...
- ఏఐకెఎంఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు చలపతిరావు



పెద్దపల్లి, జూన్ 10 (మనం ప్రతినిధి) : రైతులకు మద్దతు ధర కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తున్నాయని అఖిల భారత రైతుకూలి సంఘం జాతీయ ఉపాధ్యక్షులు జేవి చలపతిరావు ఆరోపించారు. జిల్లా కేంద్రంలోని ప్రెస్ భవన్‌లో శనివారం నిర్వహించిన ఉమ్మడి కరీంనగర్ జిల్లాల 3వ కౌన్సిల్ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ నక్సల్స్ బరి ఉద్యమాల నుండి ప్రేరణ పొంది ఏఐకెఎంఎస్ ఆవిర్భవించిందని గుర్తుచేశారు. సంస్థ ఆధ్వర్యంలో రైతు కూలీల సమస్యలపై ప్రధానంగా పోరాటాలు సాగించడం జరుగుతోందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం 14పంటలకుగాను మద్దతు ధర 7శాతం పెంచిందన్న ఆయన రైతుపెట్టిన పెట్టుబడిని రెట్టింపు స్థాయిలో పొందాలంటే కనీసం 30శాతం వరకు పెంచాలని డిమాండ్ చేశారు. రైతుల సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన స్వామీనాథన్ సిఫారసులను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, దీని వలన రైతులకు లాభం జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు పండిన పంటను కొనుగోలు చేయడంలో తెలంగాణ ప్రభు త్వం ఘోరంగా విఫలం మయ్యిందని మండిపడ్డారు. రైతు బందును 5ఎకరాలోపు పరిమితం చేయాలని సూచించారు. అంతకుముందు ఏఐకెఎంఎస్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పలు తీర్మాణాలను ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈసమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు మేరుగు చంద్రయ్య, సిపిఐఎంఎల్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి కె.రాజన్న, నాయకులు మండల వెంకన్న, నరేష్, వెలుతురు సదానందం, కొల్లూరి మల్లేష్, వేల్పుల సాంబయ్య, కాదాసి లింగమూర్తి, రాజకొమురయ్య, అశోక్, శంకరన్న తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ సుపరిపాలన దినోత్సవం



ఇల్లందకుంట, జూన్ 10 (మనం న్యూస్) : తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో తెలంగాణ సుపరిపాలన దినోత్సవ కార్యక్రమం ఎంపిపి సరిగొమ్ముల పావని అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత పల్లె ప్రగతి సాధించడానికి పరిపాలన వికేంద్రీకరణ చేసిన వ్యక్తి కెసిఆర్ అన్నారు. ఆయన దూర దృష్టితో మండలాలు, గ్రామాల విభజన జరిగి చిన్న పల్లెలు సైతం గ్రామపంచాయతీలుగా ఏర్పడ్డాయన్నారు. పరిపాలన సౌభాగ్యం కొరకు జిల్లాల విభజన జరిగిందని కొత్త జిల్లాలు, కొత్త మండలాలు, కొత్త గ్రామపంచాయతీలు ఏర్పడి సుపరిపాలన దిశగా తెలంగాణ రాష్ట్రం ముందుకు సాగుతుందన్నారు. కెసిఆర్ ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు త్వరితగతిన చేరుతున్నాయన్నారు. సర్పంచ్ కంకణాల శ్రీలత మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అనేక సంక్షేమ పథకాల వలన తెలంగాణ రాష్ట్రం నూతన అధ్యాయం ప్రారంభమైందని, ప్రతి పల్లె కళకళలాడుతుందన్నారు. ప్రతి గ్రామంలో తాగునీటి వ్యవస్థ పల్లె ప్రకృతి వనాలు స్మశాన వాటికలు డంపింగ్ యార్డు క్రీడా ప్రాంగణాలు ప్రతి పల్లెలో నర్సరీలు ఏర్పాటు చేసి మొక్కలను పెంచడం జరుగుతుందన్నారు. అనంతరం మండల ప్రజా పరిషత్ కార్యాలయాన్ని మానవ వనరుల భవనంలో ఏర్పాటు చేసేందుకు ఎంపీపీ పావని, ఆర్డిఓ హరి సింగ్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు కలాల రాజిరెడ్డి, రఫీ ఖాన్, మొగిలి రాజు, నాగయ్య, ఎంపీటీసీ సభ్యులు సంజీవరెడ్డి, ఓదెలు, ప్రభుత్వ అధికారులు తహసిల్దార్ మాధవి, ఏవో రజిత, ఎంపిడివో వెంకటేశ్వర్లు, ఎంఇవో శ్రీనివాస్, పంచాయతీరాజ్ ఏఇ, మిషన్ భగీరథ ఏఈ, ఇతర ప్రభుత్వ అధికారులు, ఐసిడిఎస్, ఐకెపి సిబ్బంది పాల్గొన్నారు.

## కష్టజీవుల విముక్తి ఎర్ర జెండాతోనే సాధ్యం

- విద్వేషాలను పెంచుతున్న బిజెపి విధానాలు
- పేదలకు ఇండ్ల స్థలాలివ్వడంలో కెసిఆర్ సర్కార్ విఫలం
- సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు స్కైలాబ్ బాబు



ఇల్లంతకుంట, జూన్ 10 (మనం న్యూస్): కోటీశ్వరులకి రాయితీలి స్తూ పేదవాళ్లపై భారాలు మోపుతున్న బిజెపి విధానాలతో దేశంలో ప్రజ ల మధ్య భారీగా అంతరాలతో విద్వేషాలు పెరుగుతున్నాయని, అలాంటి విధానాలను ఓడించే ప్రత్యామ్నాయ విధానాలు, కష్టజీవుల విముక్తికి ఏకైక మార్గం ఎర్రజెండా మాత్రమేనని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు టి.స్కైలాబ్ బాబు అన్నారు. శనివారం ఇల్లంతకుంట మండలం పెద్ద లింగాపూర్ గ్రామంలో సిపిఎం రాజన్న సిరిసిల్ల జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా పార్టీ పతాకాన్ని సీనియర్ నాయకులు మిట్టపల్లి రాజమల్లు ఆవిష్కరించారు. అనంతరం స్కైలాబ్ బాబు మాట్లాడుతూ కేంద్ర బిజెపి సర్కార్ కార్పొ రేట్ శక్తులకి 11 లక్షల కోట్ల రూపాయలు పన్ను రాయితీ ఇచ్చిందని, ప్రపంచంలో ఆదానిని అతిపెద్ద రెండో కుబేరుడుగా నిలిపిందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి కూలీలుగా జీవిస్తున్న 40 కోట్ల మందికూ లీలకు కేవలం 60వేల కోట్ల రూపాయలు మాత్రమే బడ్జెట్ లో కేటాయించిందని చెప్పారు. ఏటా 2కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న వాగ్దానం నీటి మూటగా మార్చిందన్నారు. 44కార్మిక చట్టాలను రద్దు చేసి 4లేబర్ కోడ్ లు తీసుకొచ్చిందన్నారు. ఈ కోడ్ లు కోటీశ్వర్లకు మేలు చేస్తాయని చెప్పారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రశ్నించడాన్ని బిజెపి ప్రభుత్వం నేరంగా పరిగణిస్తుందని, ఇది దేశ సమైక్యతకు నష్టమన్నారు. ఒరిస్సా బలాసోర్ రైలు దుర్ఘటనకు మోడీ సర్కారు రైల్వే ప్రైవేటీకరణ విధానాలే కారణమని ఆయన ఆరోపించారు. రైల్వేలో 3.30 లక్షల ఖాళీ ఉద్యోగాలు, సిగ్నల్ వ్యవస్థను ఆధునీకరించకపోవడం, రైల్వేలను అమ్మడం వంటి దుష్ట విధానాలే కారణమన్నారు. రాష్ట్రంలో పేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వడంలో కెసిఆర్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని స్కైలాబ్ విమర్శించారు. ఇప్పటికే 26 జిల్లాల్లోని 61 కేంద్రాల్లో సీపీఎం నాయకత్వంలో పేదల గుడిసెలు వేసుకున్నారని, తక్షణమే వారికి 58, 59 జీవోలు ప్రకారం పట్టాలివ్వాలని డిమాండ్ చేశారు. రైతుల ధాన్యం కొనుగోలులో జాప్యంతో పాటు తూకంలో తేడా వస్తుందని చెప్పారు. ప్రతీ గింజ కొంటామన్నా సిఎం వాగ్దానం ప్రకారం కొనుగోలు చేయాలన్నారు. అనంతరం మూఢవిశ్వాసాలు శాస్త్రీయ అవగాహన అనే అంశంపై విజ్ఞాన దర్శిని రాష్ట్ర కన్వీనర్ టి రమేష్ క్లాస్ బోధించారు రెండో పూట మతం మతోన్మాదం అనే అంశంపై రాష్ట్ర సోషల్ మీడియా ఇన్చార్జ్ పిట్టల రవి క్లాస్ బోధించారు సీపీఎం జిల్లా కార్యదర్శి మూశం రమేష్ ఈ క్లాసులకు ప్రిన్సిపాల్ గా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గన్నేరం నర్సయ్య, ఎగమంటి ఎల్లారెడ్డి ,కోడం రమణ , గురిజాల శ్రీధర్, మల్లారపు ప్రశాంత్ , శ్రీరామ్, సదానందం, వివిధ ప్రజాసంఘాల నాయకులు మోర అజయ్, చిలుక బాబు, మంద అనిల్, సిరిమల్ల సత్యం, బిక్షపతి, రాములు, శ్రీనివాస్, వసంత తదితరులు పాల్గొన్నారు.

## అభ్యర్ధులను క్షుణ్ణంగా తనిఖీ చేసి పరీక్షా కేంద్రంలోకి పంపాలి

- డిసిపి ఎస్.శ్రీనివాస్

కరీంనగర్ క్రైం, జూన్ 10 (మనం న్యూస్): గ్రూప్ వన్ పరీక్షకు హాజరుకానున్న అభ్యర్థులను క్షుణ్ణంగా తనిఖీ చేసి పరీక్షా కేంద్రంలోకి పంపాలని డిసిపి ఎస్.శ్రీనివాస్ తెలిపారు. ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించకూడదని చెప్పారు. గ్రూప్ వన్ పరీక్షల బందోబస్తు విధులకు సిద్ధమైన పోలీసులకు శనివారం కరీంనగర్ పోలీస్ పరేడ్ గ్రౌండ్ ఆవరణలో శ్రీనివాస్ పలు సూచలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రూప్ 1 పరీక్ష నిర్వహణకు సంబంధించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేశామని తెలిపారు. పరీక్ష ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు జరుగుతుందని చెప్పారు. అభ్యర్థులను ఉదయం 10:15 గంటల లోపు పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించాలని తెలిపారు. కరీంనగర్ నగరంతో పాటు తిమ్మాపూర్, బొమ్మకల్ లలోని 20 ప్రాంతాల్లో 34 పరీక్షా కేంద్రాల్లో ఈ పరీక్ష నిర్వహించనున్నట్లు వివరించారు. పరీక్షా కేంద్రాలకు వంద మీటర్ల పరిధిలో 144 సెక్షన్ అమల్లో ఉంటుందని, నలుగురు కన్నా ఎక్కువ మంది గుమిగూడి ఉండకూడదని పేర్కొన్నారు. పరీక్ష జరుగుతున్న ప్రాంతాల్లో ఎలాంటి ధర్నాలు, రాస్తారోకోలు, సమావేశాలు నిర్వహించకూడదని తెలిపారు. ఏదైనా అవసరం ఉన్నట్లైతే సంబంధిత అధికారుల అనుమతి తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏసిపిలు తుల శ్రీనివాసరావు, కరుణాకర్ రావు, ఎస్బిఐ జి.వెంకటేశ్వర్లు, ఆర్ఐ సురేష్, సిఐలు తిరుమల్, పుల్లయ్య, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్ కార్యాలయంలో ఘనంగా సుపరిపాలన దినోత్సవం



ఇల్లందకుంట, జూన్ 10 (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండల తహశీల్దార్ కార్యాలయంలో శనివారం సుపరిపాలన దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మండల తహశీల్దార్ మాధవి మొదట తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాల వేసి కొబ్బరికాయ కొట్టి కేక్ కట్ చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత పరిపాలన సౌలభ్యం కోసం నూతన మండలాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దశాబ్ద కాలం గడుస్తున్న తరుణంలో ఇలాంటి ఉత్సవాలు జరుపుకోవడం చాలా సంతోషకరమైన విషయమన్నారు. ఈ సందర్భంగా గాన కోకిలగా పిలిచే సీనియర్ అసిస్టెంట్ రవీందర్రావు ఆలపించిన తెలంగాణ గేయాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో డిటి వరలక్ష్మి, ఆర్ ఐ రవి కార్యాలయ సిబ్బంది, గ్రామ రెవెన్యూ సహాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా ఎటుజడ్ సిల్వర్ జూబ్లీ వేడుకలు




సూర్యాపేట టౌన్, జూన్ 10, మనం న్యూస్ : పట్టణంలోని ఎంజి రోడ్డు నందు గల ఎటుటుజడ్ షాపింగ్ మాల్ సిల్వర్ జూబ్లీ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వస్త్ర వ్యాపారుల సంఘం జిల్లా అధ్యక్షుడు గండూరి శంకర్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గండూరి ప్రకాశ్‌లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ వేడుకలో కేక్ కట్‌చేసి మిఠాయిలు పంపిణి చేశారు. కార్యక్రమంలో షాపింగ్ మాల్ నిర్వాహకులు కొత్త రమాశివ, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు సవరాల సత్యనారాయణ, మొరిశెట్టి శ్రీనివాస్, తోట శ్యామ్, జ్యోతికరుణాకర్, వల్దాస్ జానీ, కౌన్సిలర్ అభినయ్, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీలో చేరిక



తిరుమలగిరి, జూన్ 10, మనం న్యూస్ః మండల పరిధిలోని మాలిపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు వంగాల దేవయ్యతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు శనివారం స్థానిక శాసన సభ్యులు గాదరి కిషోర్ కూమార్ సమక్షంలో హైదారాబాద్‌లోని ఆయన నివాసంలో పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## ఫిష్ ఫుడ్ ఫెస్టివల్ ముగింపు



సూర్యాపేట టౌన్, జూన్ 10, మనం న్యూస్ : దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మత్స్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన చేపల ఆహార మేళ చివరి రోజు శనివారం ముగింపు కార్యక్రమాన్ని పురస్కరించుకుని రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ వైస్ చైర్మన్ మారిపెద్ది శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు రకాల చేపల ఆహారాలు రుచి చూశారు. ఈ కార్యక్రమంలో డిఎఫ్ఓ రూపేందర్ సింగ్, సిబ్బంది సుమలత, సాయి, విజయ్, జనార్ధన్, శైలజ పాల్గొన్నారు.

# గ్రూప్ 1 పకడ్బందీగా నిర్వహించేలా చర్యలు చేపట్టాలి : కలెక్టర్





సూర్యాపేట జూన్ 10 మనం ప్రతినిధిః నేడు జరిగే గ్రూప్ 01 పరీక్షలు పకడ్బందీగా నిర్వహించేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఎస్ వెంకట్రావ్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ కార్యలయంలో టిఎస్‌పిఎస్సీ గ్రూప్ 01 పరీక్ష నిర్వహణ ఏర్పాట్ల పై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం 10:30 నుండి 01:00 వరకు నిర్వహించనున్న పరీక్ష ప్రశాంతమైన వాతవరణంలో సజావుగా జరిగేలా ఏర్పాట్లను చేయాలని సూచించారు. పరీక్ష కేంద్రాలలో వికలాంగుల కొరకు ప్రత్యేక సౌకార్యలను కల్పించి, పరీక్ష కేంద్రం నుండి పేపర్లను స్ట్రాంగ్‌రూంకు పరీక్ష మెటీరియల్‌ను తరలించడంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. పేట జిల్లాలో 32 కేంద్రాలలో అభ్యర్థులు 9173 మంది పరీక్ష రాయనున్నారని, వారికి ఏలాంటి ఇబ్బందులు కలగకుండా మౌళిక వసతులు కల్పించాలని, విద్యుత్, టాయిలెట్స్, త్రాగునీరు, అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు. ఎట్టిపరిస్థితుల్లోను 10:15 తర్వాత అభ్యర్థులను పరీక్ష హాలులోకి అనుమతి ఇవ్వవద్దని పేర్కొన్నారు. సెంటర్‌లోకి ఎలక్ట్రానిక్ వస్తువులను అనుమతించరాదని, మెడికల్ క్యాంపును పరీక్ష కేంద్రాల వద్ద నిర్వహించాలని, అభ్యర్థులు హాల్ టికెట్‌తో పాటు, ఏదైన ఒరిజినల్ గుర్తింపు కార్డును, పాన్‌కార్డు మినహ వెంట తీసుకురావాలని, పరీక్షకు ముందు ఒఎమ్మార్ హాల్ టికెట్ నెంబర్ బబ్లింగ్ గురించి అభ్యర్థులకు తెలియజేయాలని, టిఎస్‌పిఎస్సీ నియమనిబంధనల ప్రకారం పరీక్ష నిర్వహించాలని, ఎగ్జామ్ ముగిసేంత వరకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని, ప్రశ్న పత్రాలు ఎటువంటి పరిస్థితుల్లోను బయటకు రాకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అనంతరం ఈ నెలలో జరిగే పది, ఇంటర్ సప్లిమెంట్ పరీక్షలకు బందోబస్తు చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో అధనపు కలెక్టర్ హేమంత్ కేశవ్, ఎస్పీ రాజేంద్ర ప్రసాద్, ఆర్డీఓ రాజేంద్ర కూమార్, ఎఓ శ్రీదేవి, డీఎస్పీ నాగభూషణం, రవికూమార్, చీఫ్ సూపరిండెంట్‌లు తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగుల సమాజాన్ని నిలబెట్టింది మందకృష్ణ

- పైస రాజశేఖర్ మాదిగ



బచ్చన్నపేట, జూన్ 10, మనం న్యూస్ : శనివారం స్థానిక బచ్చన్నపేట మండల కేంద్రంలోని చౌరస్తాలో వికలాంగుల పెన్షన్ 3016 నుండి 4116 పెరిగినందున వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో మందకష్ణ మాదిగ పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎంఆర్పిఎస్ జనగామ జిల్లా కన్వీనర్ పైస రాజశేఖర్ మాదిగ పాల్గొని మాట్లాడుతూ ఈరోజు వికలాంగుల పెన్షన్ పెంపుకు కారణం మందకష్ణ మాదిగ చేసిన పోరాటమే అని అన్నారు. ఈ సమాజంలో చీత్కారాలకు గురై అవమానాల పాలై ఈ సమాజం నుంచి వెలు వేయబడి కన్న తల్లిదండ్రులకే భారంగా మారినప్పుడు ఈ వికలాంగుల సమాజానికి అండగా నిలబడ్డది మందకష్ణ మాదిగ అని అన్నారు. వికలాంగుల హక్కుల పోరాట సమితి 2007లో స్థాపించి వికలాంగులకు 1500 రూపాయల పెన్షన్ పెంచాలి అని ప్రతి విషయంలో వారికి కోటాను ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా ఉన్న వికలాంగులను ఏకం చేసి హైదరాబాదులో గొప్ప సభ పెట్టి వికలాంగుల పెన్షన్‌కి కారణమయ్యాడు. ఆరోజు పెరిగినటువంటి పెన్షన్ రూపాయలు ఈరోజు మందకష్ణ మాదిగ అద్భుతమైన పోరాటమే దానికి కారణమని అని అన్నారు. ఈ కార్య క్రమంలో విహెచ్పిఎస్ మండల గౌరవ అధ్యక్షులు కామిడి సిద్ధారెడ్డి ఎంఎస్పి మండల కో ఇన్చార్జ్ అల్వాల రాజు, ఎంఎస్పి మండల కన్వీనర్ పాకాల కుమార స్వామి, మండల నాయకులు కంటెం కనకయ్య, అల్వాల స్వామి, గంధమల్ల మల్లేష్ కర్రె శ్రీనివాస్ పత్తి సిద్ధిరాములు, దండుగుల ఐలయ్య, మడిశెట్టి యాదగిరి, లక్కర్సు భరత్, సిద్దిరాములు, బావండ్లపల్లి పరశురాములు, కర్రే లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం డబ్బులు చెల్లించాలని మోకాళ్లపై అన్నదాతల నిరసన



మెట్ పల్లి, జూన్ 10 (మనం న్యూస్) : కొనుగోలు కేంద్రాల వద్ద విక్రయించిన ధాన్యానికి డబ్బులు చెల్లించడంలో ప్రభుత్వం అనుసరిస్తోన్న జాప్యాన్ని నిరసిస్తూ జగిత్యాల జిల్లా మెట్ పల్లి మండలం వేంపేట గ్రామానికి చెందిన అన్నదాతలు వినూత్న రీతిలో నిరసన వ్యక్తం చేశారు. శనివారం గ్రామంలోని కట్ట మైసమ్మ దేవాలయం వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రైతులు మోకాళ్లపై నిలుచుని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అల్లూరి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసి నెల రోజులు గడుస్తున్నా ఇంతవరకు డబ్బులు చెల్లించకపోవడం చాలా దారుణమన్నారు. సకాలంలో డబ్బులు అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులు ఒకవైపు పురుగుమందు డబ్బాలు పట్టుకొని రోడ్డెక్కి నిరసన తెలుపుతున్నప్పటికీ ఒక్క ప్రజాప్రతినిధి కూడా స్పందించకపోవడం సిగ్గుచేటన్నారు. ఒకవైపు ఖరీఫ్ సీజన్ ప్రారంభమవుతున్న నేపథ్యంలో విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసేందుకు డబ్బులు లేక రైతులు వడ్డీ వ్యాపారుల బారిన పడాల్సిన దుస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకేసారి లక్ష రూపాయల రుణమాఫీ చేస్తామన్న హామీ ఏమైందని మహేందర్‌రెడ్డి ప్రశ్నించారు. ఇదే పరిస్థితి కొనసాగితే రానున్న ఎన్నికలలో కెసిఆర్ కు తగిన బుద్ధి రైతులు చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సురేందర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు వెలమల రాజారెడ్డి, రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు రమేష్ రెడ్డి, వెంటపర్తిశ్రీనివాస్ , మహేష్, ఏలేటి తిరుపతి,నరేందర్ రెడ్డి, నల్ల శేఖర్ రెడ్డి, శేఖర్ రెడ్డి, ఏలేటి అజయ్, శశిధర్, సునీల్, అరుణ్ ,రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# రైల్వేస్టేషన్ సమీపంలో భారీ అగ్నిప్రమాదం






- త్రుటిలో తప్పిన భారీ నష్టం..
- పెద్దపల్లి స్టేషన్ అగ్నిమాపక అధికారి దేవనంది శ్రీనివాస్

పెద్దపల్లి, జూన్ 10 (మనం ప్రతినిధి): మండలంలోని రాఘవాపూర్ రైల్వేస్టేషన్ సమీపంలోని పంటపోలాలలో కొయ్యకాల్లను కాల్చేందుకు గుర్తు తెలియని రైతులు నిప్పు పెట్టడంతో రైల్వేస్టేషన్ సమీపంలో భారీ మంటలు చెలరేగాయి. దీంతో రైల్వేస్టేషన్‌లోకి రైల్వే సిగ్నల్స్‌కు సంబంధించిన కేబుల్లకు అగ్ని ప్రమాదం సంబవించే క్రమంలో స్థానికుల సమాచారం మేరకు రైల్వే స్టేషన్ మాస్టర్ రవి పెద్దపల్లి అగ్నిమాపకదలానికి సమాచారం అందించారు. సమాచారం అందిన వెంటనే పెద్దపల్లి స్టేషన్ అగ్నిమాపక అధికారి దేవనంది శ్రీనివాస్ తక్షణమే స్పందించి సకాలంలో అగ్నిమాపక సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని మంటలను ఆర్పివేశారు. సకాలంలో మంటలను ఆర్పివేయకపోయినట్లయితే అదే ట్రాక్‌పై ఉన్న పెట్రోల్ బోగీలకు మంటలు వ్యాపించి భారీ నష్టం జరిగిఉండేదని అగ్నిమాపక అధికారి దేవనంది శ్రీనివాస్ తెలిపారు. ఈప్రమాదంలో సహకార చర్యలు చేపట్టిన అగ్నిమాపక సిబ్బంది ఎండీ సిరాజోద్దిన్, జీ.శ్రీనివాస్, నరేందర్, ప్రవీణ్‌కుమార్ ఉన్నారు.

## గ్రామదేవత బంగారు మైసమ్మ ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మంత్రి

సూర్యాపేట టౌన్ జూన్ 10 మనం న్యూస్ః జిల్లా కేంద్రంలోని ఇందిరమ్మ ఆసుపత్రి సమీపంలోని డబుల్ బెడ్‌రూమ్ నందు గ్రామదేవత బంగారు మైసమ్మ ఆలయ నిర్మాణానికి రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి శంకు స్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలలో గ్రామ దేవతలను పూజించుకోవడం పూర్వీకుల కాలం నుండే వస్తుందని, బంగారు మైసమ్మ ప్రజలందరిని సుఖసంతోషాలతో ఉండేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, గ్రంథాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు మొరిశెట్టి శ్రీనివాస్, ఉప్పల ఆనంద్, శైలేష్, వెంకట్, సతీష్, అరవింద్, తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలతో ఆత్మీయ సమ్మేళనం



అన్నపురెడ్డిపల్లి, జూన్ 10 (మనం న్యూస్): మండల పరిధిలోని మహబూబ్ నగర్, రాంనగర్, పాత బూర్గుడెం బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల ఆహ్వానం మేరకు బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు వేముల హరీష్ నాయకత్వంలో సుపరిపాలన దినోత్సవని కార్యకర్తలతో శనివారం జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దేశంలోనే తెలంగాణ రాష్ట్రంలోని సంక్షేమ పథకాలు ఎక్కడ అందటంలేదని, సంక్షేమ పథకాలు అందించడంలో సాటి లేని ముఖ్యమంత్రి కేసీఆర్ అని, మన నియోజకవర్గ అభివృద్ధి మన స్థానిక ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు, ఎంపీ నామా నాగేశ్వరరావు అభివృద్ధి ప్రదాతలుగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో నున్న గోపాల రావు, వద్ది వెంకటేష్, భరత్, తగిరస వెంకటేశ్వర్లు, షేక్ సాదిక్, సుభాని, కొండలు, బషీద్, జాకీర్ హుస్సేన్, సత్యనారాయణ, నాగులు మీరా, అక్బర్, నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.


## రాజభోగాలున్న పదవి వదిలి చేయి చాపి వస్తున్నా...

- తెలంగాణ హెల్త్ డైరెక్టర్ డాక్టర్ గడల శ్రీనివాసరావు
- ఈ జిల్లా ఎస్సీ ఎస్టి బిసి బహుజనులది కలిసి అడుగులేద్దాం
- డాక్టర్ జిఎస్సార్ ట్రస్ట్ మొబైల్ హెల్త్ కేర్ వాహనంతో పాటు అంబులెన్స్ సేవలు ప్రారంభించిన 'గడల'
- పేదవర్గాలకు విద్య వైద్యం అందించడంలో పోటీపడదాం

భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 10 (మనం ప్రతినిధి)ః తాను తెలంగాణ రాష్ట్రంలో అత్యంత ప్రాధాన్యత ఉన్న వైద్య విభాగంలో అత్యున్నత పదవిలో ఉన్నానని, రాజభోగాలున్న తన పదవిని వదులుకుని త్వరలో కొత్తగూడెం నియోజకవర్గ ప్రజల ముందుకు రాబోతున్నానని, తనను ఆదరించాలని తెలంగాణ హెల్త్ డైరెక్టర్ డాక్టర్ గడల శ్రీనివాసరావు ప్రజలను అభ్యర్థించారు. శనివారం కొత్తగూడెం జిల్లా కేంద్రంలో డాక్టర్ జిఎస్సార్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో 'మమోగ్రఫీ' (కేన్సర్ స్కీనింగ్ టెస్ట్) లాంటి సదుపాయాలు కలిగిన అత్యంత ఆధునికమైన వైద్య పరీక్షలు నిర్వహించే సామర్థ్యం కలిగిన ' మొబైల్ హెల్త్ కేర్ యూనిట్ వాహనంతో పాటు, 108 తరహా అంబులెన్సు వాహనాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో డాక్టర్ గడల శ్రీనివాసరావు మాట్లాడుతూ, అత్యంత ఆధునిక వైద్య సదుపాయాలు కలిగిన వాహనంలో డాక్టర్లు, నర్సింగ్ సిబ్బంది,లాబ్ టెక్నీషియన్ తోపాటు, 18 రకాల రక్త పరీక్షల చేసే సామర్థ్యం ఉందని ముఖ్యంగా అత్యధికంగా గిరిజనులు, ఆదివాసీలు, పేదలు, బడుగు బలహీన వర్గాలు నివసించే భద్రాద్రి కొత్తగూడెం లాంటి జిల్లాకు ఈ తరహా వాహన సేవలు ఎంతైనా అవసరం ఉందనే సదుద్దేశంతో, మొబైల్ హెల్త్ కేర్ వాహనంతో పాటు, 108 తరహా అంబులెన్సును ప్రజలకు అందించడం జరిగిందని డాక్టర్ గడల తెలిపారు. కొత్తగూడెం పట్టణంలో గత కొద్ది రోజులుగా మంచినీరు సక్రమంగా సరఫరా కాకపోవడంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని గ్రహించిన తాను, డాక్టర్ జి ఎస్ ఆర్ ట్రస్ట్ తరపున నాలుగు ట్యాంకర్లు ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రజలకు మంచినీటి అవసరం ఎప్పుడు కలిగినా , ఒక్క ఫోన్ కాల్ ద్వారా మంచినీటి సదుపాయం పొందుతున్నారని గడల తెలిపారు. అదేవిధంగా పోటీ పరీక్షల కోసం సిద్ధమవుతున్న విద్యార్థుల అవసరార్థం స్థానిక జిల్లా గ్రంథాలయంలో విద్యార్థులకు మధ్యాహ్న భోజన సౌకర్యం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.

## హాఫ్ సెంచరీ చేసిన తర్వాత శార్దూల్ ఏం చేశాడంటే?: గంగూలీ

డబ్ల్యూటీసీ ఫైనల్లో భారత జట్టు తడబడుతోంది. టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న టీమిండియాకు బంతితో సరైన ఆరంభం దక్కలేదు. ఆ తర్వాత బ్యాటర్లు కూడా దారుణంగా విఫలమయ్యారు. ముఖ్యంగా టీమిండియ టాపార్డర్లో ఒక్కరంటే ఒక్కరు కూడా 20 పరుగులు చేయలేక పోయారు. ఇలాంటి సమయంలో జట్టును రహానే, శార్దూల్ ఆదుకున్నారు.రహానే అయితే ఏకంగా 89 పరుగులు చేశాడు. అతనితోపాటు చక్కగా శార్దూల్ కూడా రాణించడంతో భారత జట్టు పుంజుకునేలాగే కనిపిస్తోంది. కేవలం 71 పరుగులకే నాలుగు వికెట్లు కోల్పోయిన టీమిండియా.. రహానే, శార్దూల్ పుణ్యమా అని కోలుకుంది. ఈ క్రమంలోనే టీమిండియా మాజీ లెజెండ్, బీసీసీఐ మాజీ అధ్యక్షుడు సౌరవ్ గంగూలీ చేసిన కామెంట్స్ వైరల్ అవుతున్నాయి.ఈ మ్యాచ్లో శార్దూల్ ఠాకూర్ కూడా చెక్కు చెదరకుండానే ఇరగదీశాడు. టాపార్డర్ బ్యాటర్లు కనీసం కుదురు కోవడానికి ఇబ్బంది పడిన చోటునే శార్దూల్ హాఫ్ సెంచరీతో ఆకట్టుకు న్నాడు. ఇదే విషయాన్ని గుర్తుచేసిన దాదా.. 'ఇంత మంచి ఇన్నింగ్స్ తర్వాత వాళ్లు డగౌట్ వైపు బ్యాటు చూపించారు. ఎందుకంటే కొంచెం కష్టపడి, లైట్గా అదృష్టం కలిసొస్తే మంచి స్కోర్లు చేయొచ్చు అని అక్కడున్న వాళలకు చెప్పడానికి' అని మెచ్చుకున్నాడు.



## టీమిండియా కొంపముంచిన అలెక్స్ క్యారీ.. రోహిత్ సేన ముందు కొండంత లక్ష్యం!

లండన్: భారత్తో జరుగుతున్న ప్రతిష్టాత్మక వరల్ టెస్ట్ ఛాంపియన్షిప్ ఫైనల్లో ఆస్ట్రేలియా పట్టుబిగించింది. భారత్ ముందు 444 పరుగుల భారీ లక్ష్యాన్ని నమోదు చేసింది.123/4 ఓవ్నట్ స్కోర్తో నాలుగో రోజు రెండో ఇన్నింగ్స్ కొనసాగించిన ఆస్ట్రేలియా 270/8 స్కోర్ వద్ద డిక్లేర్ ఇచ్చింది.167 పరుగులకే 6 వికెట్లు కోల్పోయిన ఆసీస్ను మిచెల్ స్టార్క్(57 బంతుల్లో 7 ఫోర్లతో 41), అలెక్స్ క్యారీ (105 బంతుల్లో 8 ఫోర్లతో 66 నాటౌట్) ఆదుకున్నారు. 97 పరుగుల భాగస్వామ్యంతో టీమిండియా విజయవకాశాలను దెబ్బతీసారు. భారత బౌలర్లలో రవీంద్ర జడేజా మూడు వికెట్లు తీయగా.. మహమ్మద్ షమీ, ఉమేశ్ యాదవ్ రెండేసి వికెట్లు తీసారు. మహమ్మద్ సిరాజ్కు ఓ వికెట్ దక్కింది.ఓ దశలో 200 పరుగుల్లోపే ఆలౌటయ్యేలా కనిపించిన ఆసీస్.. క్యారీ సూపర్ బ్యాటింగ్తో టీమిండియా ముందు భారీ లక్ష్యాన్ని నమోదు చేసింది. దాంతో మూమెంటమ్ మొత్తం ఆసీస్ వైపు మళ్లింది. అద్భుతం జరిగితే తప్పా టీమిండియా ఈ మ్యాచ్లో గెలవలేదు. కనీసం డ్రా చేసుకున్నా గొప్పే.ఈ మ్యాచ్లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా తమ తొలి ఇన్నింగ్స్లో 469 పరు గులకు ఆలౌటైన విషయం తెలిసిందే. ట్రావిస్ హెడ్(174 బంతుల్లో 25 ఫోర్లు, సిక్స్తో 163), స్టీవ్ స్మిత్(268 బంతుల్లో 19 ఫోర్లతో 121) సెంచరీలతో చెలరేగగా.. అలెక్స్ క్యారీ(69 బంతుల్లో 7 ఫోర్లు, సిక్స్తో 48), డేవిడ్ వార్నర్(60 బంతుల్లో 8 ఫోర్లతో 43) విలువైన పరుగులు చేశారు.అనంతరం టీమిండియా తొలి ఇన్నింగ్స్లో 296 పరుగులకు కుప్పకూలింది. అజింక్యా రహానే(129 బంతుల్లో 11 ఫోర్లు, సిక్స్తో 89), శార్దూల్ ఠాకూర్(109 బంతుల్లో 6 ఫోర్లతో 51) హాఫ్ సెంచరీలతో జట్టును ఆదుకోగా.. రవీంద్ర జడేజా(51 బంతుల్లో 7 ఫోర్లు, సిక్స్తో 48) విలువైన పరుగులు చేశాడు.ఆస్ట్రేలియా బౌలర్లలో ప్యాట్ కమిన్స్ మూడు వికెట్లు తీయగా.. మిచెల్ స్టార్క్, స్కాట్ బోలాండ్, కామెరూన్ గ్రీన్ రెండేసి వికెట్లు తీసాడు. నాథన్ లయన్ ఓ వికెట్ పడగొట్టాడు.

## అవ్వ కావాలి.. బువ్వ కావాలి అంటే కుదరదు! బీసీసీఐపై రవిశాస్త్రి ఫైర్!

లండన్ : భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ)పై టీమిండియా మాజీ హెడ్ కోచ్ రవిశాస్త్రి ఆగ్రహం వ్యక్తం చేశాడు. ఐపీఎల్ కావాలా?ఐసీసీ ట్రోఫీనా ? అనే విషయం తేల్చుకోవాల న్నాడు. ఆస్ట్రేలియాతో జరుగుతున్న ప్రతిష్టాత్మక వరల్ టెస్ట్ ఛాంపియన్షిప్ ఫైనల్లో టీమిండియా తడబడటం చూసి శాస్త్రి ఘాటు వ్యాఖ్యలు చేశాడు. ఈ మ్యాచ్లో టీమిండియా ఓటమి అంచున చేరడంపై ఆయన తీవ్రంగా స్పందించాడు. 'బీసీసీఐకి ఏది ముఖ్యమో తేల్చుకోవాలి. బోర్డు ప్రాధాన్యం ఐపీఎల్కా? లేక టీమిండియాకా? అనేదానిపై త్వరగా నిర్ణయం తీసుకోవాలి. అవ్వ కావాలి, బువ్వ కావాలి అంటే కుదరదు. ఐపీఎల్కే ప్రాధాన్యత ఇవ్వాలనుకుంటే వరల్ టెస్ట్ ఛాంపియన్షిప్, ఐసీసీ టైటిల్స్ గెలవడంపై ఆశలు వదులుకోవాలి. ఐసీసీ ట్రోఫీలే కావాలను కుంటే మాత్రం ఐపీఎల్లో సమూల మార్పులు చేయాలి. టీమిండియాకు ఆడే ఆటగాళ్లను ఐపీఎల్కు దూరంగా ఉంచాలి. బీసీసీఐ చెబితే ఫ్రాంచైజీలు వినవా? ఎందుకంటే రెండు నెలలు తీరిక లేకుండా క్రికెట్ ఆడి.. వారం రోజుల్లోనే ఐసీసీ టోర్నీలోని ఫైనల్ మ్యాచ్ ఆడటం అంత సులువైన పనికాదు.బీసీసీఐ ప్రపంచ క్రికెట్నే శాసిస్తోంది. ఐసీసీ ట్రోఫీలు ఆడే ఆటగాళ్లకు రెస్ట్ ఇవ్వలేదా? ఈ విషయంపై బీసీసీఐ వీలైనంత త్వరగా ఫ్రాంచైజీలతో మాట్లాడాలి. ఎందుకంటే ఇలా జరగడం ఇదే తొలిసారి కాదు. భారత్.. ఐసీసీ టోర్నీల్లో విఫలమైన ప్రతీ సారి ఐపీఎల్ప విమర్శలు వస్తూనే ఉన్నాయి. ఈ విషయంపై బీసీసీఐ కీలక నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉంది'అని రవి శాస్త్రి చెప్పుకొచ్చాడు. డబ్ల్యూ టీసీ 2021 ఫైనల్లోనూ టీమిండియా ఇదే పరిస్థితి ఎదుర్కొంది. ఐపీఎల్ ముగిసిన అనంతరం చాలా తక్కువ సమయంలోనే నాటి ఫైనల్ జరగ్గా.. ఇంగ్లండ్ పరిస్థితులకు అలవాటు పడలేక టీమిండియా మూల్యం చెల్లించుకుంది. ఆస్ట్రేలియాతో ఓవల్ మైదానం వేదికగా జరుగు తున్న తాజా మ్యాచ్లోనూ అదే పరిస్థితి ఎదుర్కొంటుంది.ఈ మ్యాచ్లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా తమ తొలి ఇన్నింగ్స్లో 469 పరుగులు చేసింది.



## రాజీకి రావాలని మాపై ఒత్తిడి ఉంది..

**రెజ్లర్ సాక్షి మాలిక్ సంచలన ఆరోపణలు..**

ఢిల్లీ: భారత రెజ్లింగ్ సమాఖ్య అధ్యక్షుడు, బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ లైంగిక ఆరోపణల కేసులో నిరసనలు కొనసాగిస్తున్న తమపై తీవ్రమైన ఒత్తిడి ఉందని రెజ్లర్ సాక్షి మాలిక్ చెప్పారు. రాజీకి రావాలని నిందితుని మనుషులు బెదిరిస్తున్నారని ఆరోపించారు. ఫిర్యాదును వెనుకకు తీసుకోవాలని ఒత్తిడి చేసినందునే మైనర్ రెజ్లర్ తండ్రి మాట మార్చారని అన్నారు. 'నిందితున్ని అరెస్టు చేసి దర్యాప్తు చేయించాలని మొదటి నుంచి మేం కోరుతున్నాం.. బయట ఉండడం వల్ల కేసును తప్పుదోవ పట్టిస్తున్నాడు' అని ఆమె ఆరోపించారు. బ్రిజ్ భూషణ్ పై చేసింది తప్పుడు ఫిర్యాదని బాధిత మైనర్ రెజ్లర్ తండ్రి మీడియాకు తెలిపడంతో అంతా అవాక్కయ్యారు. 2022లో అండర్-17 ఛాంపియన్షిప్ ట్రయల్స్ ఫైనల్స్లో తన కూతురు ఓడిపోయిందని తెలిపారు. ఆ పోటీలో తన కూతురు ఓటమికి కారణమైన రెఫరీని డబ్ల్యూఎఫ్ డిప్యూటేషన్ మీద పంపించిందని, దాని అధ్యక్షుడు బ్రిజ్ భూషణ్ కాబట్టే ఆయనపై కోపంతో లైంగిక వేధింపుల ఆరోపణలు చేసినట్లు చెప్పుకొచ్చారు. రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా చీఫ్ బ్రిజ్ భూషణ్ను ఎలాగైనా ఆ సీటు నుంచి దించే ఉద్దేశంతో నిరసనలు కొనసాగిస్తున్న రెజ్లర్లు.. కేంద్రం నుంచి లభించిన హామీతో ఓ మెట్టు దిగారు. కేంద్ర మంత్రి అనురాగ్ ఠాగూర్తో సమావేశమైన అనంతరం జూన్ 15వ తేదీ దాకా ఆందోళనలను చేపట్టబోమని ప్రకటించారు. అప్పటివరకు తమ నిరసన ప్రదర్శనలను వాయిదా వేస్తున్నట్లు చెప్పారు.

## భారత్ గెలవాలంటే చరిత్ర సృష్టించాల్సిందే.. ఇక్కడ ఛేజింగ్ అంత ఈజీ కాదు!

డబ్ల్యూటీసీ ఫైనల్లో ఆస్ట్రేలియా జట్టు దుమ్ము రేపింది. తొలి ఇన్నింగ్స్లో 469 పరుగులు చేసిన కంగారూలు.. రెండో ఇన్నింగ్స్లో 270 పరుగులకు ఇన్నింగ్స్ డిక్లేర్ చేశారు.ఇంకా ఒకటిన్నర రోజుల ఆట మిగిలే ఉన్నా కూడా ఈ మ్యాచ్లో భారత్ గెలవడం చాలా కష్టంగా కనిపిస్తోంది. ఎందుకంటే భారత్ ముందు ఇప్పుడున్న టార్గెట్ ఏకంగా 444 పరుగులు.ఓవల్ పిచ్ చరిత్రలో ఇప్పటి వరకు ఒక్క టీం కూడా 300 సమీపంలోని టార్గెట్ను కూడా ఛేజ్ చేయలేకపోయాయి. చిట్టచివరగా 1902లో వెస్టిండీస్తో జరిగిన మ్యాచ్లో 263 పరుగుల టార్గెట్ను ఇంగ్లండ్ ఛేజ్ చేసింది. అదే ఇక్కడ భారీ లక్ష్య ఛేదన. ఈ లెక్కన చూసుకుంటే ఆసీస్ ఉంచిన 444 పరుగుల టార్గెట్ను ఛేజ్ చేయడం భారత్కు చాలా కష్టంగా కనిపిస్తోంది.ఇక నాలుగో రోజు ఆట మొదలైన కాసేపటికే ప్రమాదకర మార్నస్ లబుషేన్ (41)ను ఉమేష్ యాదవ్ అవుట్ చేశాడు. అయితే కామెరూన్ గ్రీన్ (25), అలెక్స్ క్యారీ (66 నాటౌట్) కాసేపు ఇన్నింగ్స్ నడిపించారు. గ్రీన్ అవుటైన తర్వాత క్యారీ జోరు పెంచాడు.

## మామూలు మాస్ కాదు..!



నటసింహం నందమూరి బాలకృష్ణ ఆరు పదుల వయసు దాటిన బ్యాక్ టు బ్యాక్ యాక్షన్ సినిమాలు చేస్తూ చెలరేగిపోతున్నాడు. మాస్ కు కేరాఫ్ అడ్రస్ అయిన బాలయ్య ఏజ్ పెరుగున్నా కొద్ది మరింత మాస్ తో ప్రేక్షకులను అలరిస్తున్నాడు. ప్రస్తుతం బాలయ్య అనీల్ రావిపూడితో 'భగవంత్ కేసరి' సినిమా చేస్తున్నాడు. షూటింగ్ చివరి దశలో ఉన్న ఈ సినిమా దసరాను టార్గెన్ చేసుకుని వస్తుంది. ఇక నేడు విడుదలైన టీజర్ కు తిరుగలేని రెస్పాన్స్ వచ్చింది. నందమూరి అభిమానులైతే ఫుల్ జోష్ లో ఉన్నారు. కాగా ఫ్యాన్స్ జోష్ ను రెట్టింపు చేసేందుకు బాలయ్య కొత్త సినిమా అప్డేట్ ను కూడా మేకర్స్ ప్రకటించారు. భగవంత్ కేసరి తర్వాత బాలయ్య బాబి కొల్లి దర్శకత్వంలో ఓ సినిమా చేస్తున్నాడు. తాజాగా ఈ సినిమా ప్రీ పోస్టర్ రిలీజైంది. ప్రపంచానికి ఆయన తెలుసు.. కానీ ఎవరకీ ఆయన ప్రపం చం తెలియదు అంటూ ఓ కోట్ తో తెరిచి ఉన్న ఇనుప పెట్టె పోస్టర్ ను మేకర్స్ రిలీజ్ చేశారు. ఆ సూట్ కేసులో మందు బాటిల్, బీడి కట్టా, వేట కత్తి, గొడ్డలి, సుత్తే వంటి పలు ఆయుధాలు ఉన్నాయి. పోస్టర్ చూస్తుంటే ఈ సినిమాలో బాలయ్య ఊరమాస్ అవతారంలో కనిపించబోతున్నాడని తెలుస్తుంది. ఒక్క ప్రీ లుక్ పోస్టర్ తోనే సినిమాపై తిరుగులేని క్యూరియాసిటీ క్రియేట్ చేసింది చిత్రబృందం. సితార స్టూడియోస్, శ్రీకర స్టూడియోస్, ఫార్చ్యూన్ ఫోర్ సంస్థలు సంయుక్తంగా ఈ సినిమాను నిర్మిస్తున్నాయి. తాజాగా ఈ సినిమా పూజా కార్యక్రమాలు హైదరాబాద్ లోని ఓ స్టూడియోలో ఘనంగా జరిగాయి. బాలకృష్ణ, త్రివిక్రమ్, నాగవంశీ, బాబీ పలువురు సెలబ్రెటీలు ఈ కార్యక్రమంలో సందడి చేశారు.


మనం సినిమా
manamcinema

## రెచ్చగొడుతున్న శాన్వీ..

ఆది హీరోగా చేసిన లవ్లీ సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన హాట్ బ్యూటీ శాన్వీ శ్రీవాస్తవ. తన క్యూట్ లుక్స్ తో మంచి ఫాలోయింగ్ ను సంపాదించుకుంది ఈ బ్యూటీ. మంచి అందం, సూపర్ ఫిగర్ కావడం, లవ్లీ సినిమాలో మరింత బ్యూటీఫుల్ గా కనిపించి అందరిని ఆకట్టుకుంది. మొదటి సినిమాతోనే మంచి హిట్ అందుకుని మూవీ మేకర్స్ దృష్టిలో పడిపోయింది ఈ బ్యూటీ. 'లవ్లీ' సినిమా తర్వాత శాన్వీకి సినిమా ఆఫర్లు బాగానే వచ్చాయి.అయితే స్టోరీ సెలక్షన్ సరిగ్గా లేకపోవడంతో ఆ తర్వాత నటించిన సినిమాలేవీ కూడా శాన్వీకి పేరు, గుర్తింపు ను తీసుకురాలేకపోయాయని చెప్పాలి.. మొదటి సినిమాతోనే ఇండస్ట్రీలో బాగా పాపులరిటి వచ్చింది శాన్వీకి .. ఆ తర్వాత ఫ్లాపులు ఎదురవ్వడంతో అంతే త్వరగా ఫేడ్ అవుట్ అయిపోయిందని చెప్పవచ్చు. లవ్లీ' సినిమా తర్వాత శాన్వీ శ్రీవాస్తవ.. సుశాంత్ తో కలిసి 'అడ్డా' సినిమాలో కూడా నటించింది. నెకట్స్ 'రౌడీ' సినిమాలో మంచు విష్ణుకు జోడిగా అయితే కనిపించింది.మరోసారి హిట్ సాధించాలని ఈసారి ఆది సాయికుమార్ తో కలిసి 'ప్యార్ మే పడిపోయానే' అనే సినిమా కూడా చేసింది.




## యానిమల్ నుంచి బిగ్గెస్ట్ ట్రీట్ లోడింగ్




ప్రస్తుతం బాలీవుడ్ సినిమా నుంచి రాబోతున్న పలు అవైటెడ్ చిత్రాల్లో మన టాలీవుడ్ దర్శకుడు సందీప్ రెడ్డి వంగ అలాగే బాలీవుడ్ స్టార్ హీరో రణబీర్ కపూర్ల కాంబినేషన్లో తెరకెక్కిస్తున్న సాలిడ్ యాక్షన్ డ్రామా చిత్రం యానిమల్ కూడా ఒకటి. మరి ఈ క్రేజీ కాంబినేషన్ అనౌన్స్ చేసిన నాటి నుంచే మాసివ్ హైప్ నెలకొనగా ఇపుడు ఈ చిత్రం రిలీజ్ విషయంలో కొన్ని రూమర్స్ వస్తుండగా మేకర్స్ కూడా క్లారిటీ ఇచ్చారు. ఇక ఇదిలా ఉండగా ఈ భారీ చిత్రం నుంచి అయితే రేపు మేకర్స్ ఓ బిగ్ అప్డేట్ ని అనౌన్స్ చేయనున్నట్టుగా తెలుస్తుంది. దీనితో యానిమల్ నుంచి అయితే ఓ పెద్ద ట్రీట్నే ఆడియెన్స్కి రావచ్చని టాక్. అయితే ఇది సినిమా నుంచి టీజర్ కూడా కావచ్చని క్రేజీ బజ్ వినిపిస్తుంది. దీనితో అయితే మరోసారి బాలీవుడ్ మార్కెట్లో బిగ్ థింగ్ ఈ చిత్రం నిలుస్తుందని చాలా మంది అనుకుంటున్నారు.

## వరుణ్ తేజ్, లావణ్యల ఎంగేజ్మెంట్లో పవన్ సందడి

టాలీవుడ్ యువ నటుడు మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్, అలానే అందాల నటి లావణ్య త్రిపాఠిల ఎంగేజ్మెంట్ నిన్న హైదరాబాద్ మణికొండ లోని మెగాబ్రదర్ నాగబాబు ఇంట ఎంతో వైభవంగా జరిగింది. కాగా వరుణ్ తేజ్ తో పాటు లావణ్య ల ఇరు కుటుంబ సభ్యుల సమక్షంలో జరిగిన ఈ వేడుకలో పలువురు మెగా ఫ్యామిలీ కుటుంబసభ్యులు సందడి చేసారు. అతి త్వరలో వీరిద్దరి వివాహం గ్రాండ్ గా జరుగనుంది. విషయం ఏమిటంటే, వీరిద్దరి ఎంగేజ్మెంట్ లో పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ సందడి చేసారు. కాగా నిహారిక, మెగాబ్రదర్ నాగబాబు, ఆయన సతీమణి పద్మజ తో పాటు నూతన జంట తో కలిసి పవన్ కళ్యాణ్ దిగిన ఫోటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ట్రెండీ స్టైల్ కలెక్షన్ కాస్ట్యూమ్స్ లో పవన్ ని చూడవచ్చు. ఇక ప్రస్తుతం నాలుగు సినిమాలు చేస్తున్న పవన్ కళ్యాణ్ మరోవైపు త్వరలో తన జనసేన పార్టీ తరపున వారాహి బస్సు యాత్ర ప్రారంభించనున్నారు.

## పవన్ ఓజిలో అర్జున్ దాస్.!

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా ఇప్పుడు తన ఫ్యాన్ డైరెక్టర్ సుజీత్తో ఓ భారీ యాక్షన్ డ్రామా చేస్తున్న సంగతి అందరికీ తెలిసిందే. మరి ఈ పర్టిక్యులర్ ప్రాజెక్ట్ కోసం పవన్ అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తుండగా ఈ సినిమా షూటింగ్ ఇప్పుడు శరవేగంగా కంప్లీట్ అవుతుంది. మరి ఈ చిత్రంలో లేటెస్ట్గా సాలిడ్ ఎడిషన్ కోలీవుడ్ యంగ్ నటుడు అర్జున్ దాస్ కూడా ఉన్నాడని కొన్ని రూమర్స్ రాగా వీటిపై అయితే మేకర్స్ ఇప్పుడు అఫీషియల్గా సాలిడ్ అనౌన్సమెంట్ ని అయితే ఇచ్చేసారు. ఈ చిత్రంలో ఈ యంగ్ హీరో ఉన్నాడని కన్ఫర్మ్ చేశారు. అలాగే అర్జున్ టోన్తో మా ఓజి మరింత వైబ్రెంట్గా ఉండబోతుంది అని ఇంట్రెస్టింగ్ పోస్ట్ అయితే చేశారు. మొత్తానికి అయితే ఈ ఇంట్రెస్టింగ్ కాంబినేషన్ పై మరిన్ని అంచనాలు ఏర్పడ్డాయి. ఇక ఈ చిత్రానికి థమన్ సంగీతం అందిస్తుండగా డీవీవీ ఎంటర్టైన్మెంట్స్ వారు నిర్మాణం వహిస్తున్నారు.



Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises Plot No: 98/1, CIE Phase II, Gandhinagar, Quthabullapur Mandal, Medchal-Malkajgiri, Hyderabad-500 037.Telangana state and Published From H.No:6-3-864/4/B, SBN Arcade, 2nd Floor, Green lands, Opp: Green Park Hotel, Hyderabad - 500016 Telangana State, CHIEF EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.TELTEL/2016/72952. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.